THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Eighteenth day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday the 16th July, 1964

The House met at Half past Eight of the Clock.

[*Mr. Speaker in the Chair*]

ORAL ANSWERS TO QUESTIONS

Fire accident at Narsipatnam.

510—

* 981 (4729) Q.—*Sri M. Pitchayya* (*Payakaraopet*) :— Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that a fire accident took place during the month of March, 1964 at Narsipatnam, Vizag District;

(b) whether any persons have died in the accident;

(c) the number of houses destroyed and

(d) the value of the property destroyed in the said accident ?

The Minister for Revenue (*Sri N. Ramachandra Reddy*) :—(a) Yes, Sir. There were two accidents, one on 8-3-64 and the other on 24-3-1964.

(b) No, Sir.

(c) 4 houses were destroyed, one on 8-3-64, and 3 on 24-3-1964.

(d) The Collector has reported that the total estimated loss was Rs. 140/-.

శ్రీ ఎన్. పిచ్చయ్య :— అధ్యక్షా, అగ్నిబాధితులకు ఎంత సహాయము చేయడం జరిగింది.

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి :— Rs. 30/- per family సహాయము చేయడము జరిగింది.

Sales Tax Revenue.

511—

* 822 (3827) O.—*Sri A. Serveswara Rao* (*Eluru*) *and V. Visweswara Rao* (*Mylavaram*) :— Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether there is any fall in Sales Tax Revenue from the bullion merchants to the State consequent on the introduction of Gold control Rules; and

(b) if so, whether the Government of India agreed to compensate the loss so occurred by way of grants ?

Sri N. Ramachandra Reddy :—(a) Yes, Sir.

(b) The matter is under correspondence with the Government of India.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— అధ్యక్షా, ఈ compensation గురించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కు ఎప్పుడు వ్రాశారు. Latest గా వచ్చిన సమాధానము ఏమిటి ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :— మొత్తము నష్టము ఎంత అయినదీ తెలుపవలసినదని అడిగారు. వారు అడిగిన తరువాత 1—4—1963 నుంచి 31—12—1963 వరకు 3 లక్షల నష్టము వుంటుందని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వ్రాయడం జరిగింది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— అధ్యక్షా, మంత్రిగారు చెబుతూ కొంత తగ్గిపోయినదని అన్నారు. తగ్గిపోవడానికి కారణాలు పరిశీలించారా ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :— కారణాలు అందరికీ తెలిసినవే. Gold Control Order నుంచి తగ్గిపోయింది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— అధ్యక్షా, Gold Contro! Order అమలు జరగడములేదని ప్రభుత్వానికి తెలుసు. అన్నిచోట్ల విస్తారముగా బంగారము వ్యాపారము జరుగుతోంది. దానివల్ల ప్రభుత్వానికి కొన్ని కోట్లరూపాయలు నష్టం వస్తున్నపుడు ఎందుకు చర్య తీసుకోకూడదు ?

Sri N. Ramachandra Reddy :— It is a matter for the Government of India. The State Govt. has written to the Government of India.

Formation of New District.

512--

* 1017 (4877) Q —*Sarvasri G. C. Kondaiah (Nellore), S. Vemayay (B ıchireddypalem) and N. Venkataswamy (Paruchur), S. Jagannadham (Eluru), A. Sarveswara Rao* :— Will the hon· Minister for Revenue be pleased to state :

(a) whether there is any proposal before the Government to create a new district comprising of the areas from Guntur, Nellore and Kurnool Districts ;

(b) if so, the names of the taluks that are going to be added in the new district; and

(c) when the new district is likely to come into existence ?

Sri N. Ramachandra Reddy :—(a) The answer is in the negative.

(b) and (c) Do not arise.

శ్రీ యస్. వేమయ్య :— అధ్యక్షా, ఎందువల్ల negative ? చాలా కాలంనుంచి new districts ని form చేయాలని చెప్పడం జరుగుతోంది కదా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— దానిలో యిబ్బందులు చాలావున్నవి. ఖర్చుకూడ. చాలావుంది.

శ్రీ ఎన్. వెంకటస్వామి:— అధ్యక్షా, ఒకకొత్త జిల్లాను ఏర్పాటు చేస్తున్నాము అని ముఖ్యమంత్రిగారు లోగడ tour లో వున్నపుడు ఒక ప్రకటన చేశారు. గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాలలోని కొన్ని తాలూకాలతో ఏర్పాటు చేసేటప్పుడు జిల్లాకేంద్రము విషయములో పేచీవచ్చి ఈ proposal ని ఆపివేశారా? లేక లేని proposal ని వారు అక్కడ చెప్పారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— ఏమి చెప్పారో నాకు తెలియదు. కాని 4th plan లో డబ్బు వున్నపుడు general reorganisation తీసుకోవాలి. కాని కేవలము ఒక గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని కొన్ని తాలూకాలు కలిపి 3 వ జిల్లాగా ఏర్పాటు చేయడము కాదు. Comprehensive గా వ్యవధి, డబ్బు వున్నపుడు చేసుకోవచ్చు.

శ్రీ యస్. వేమయ్య :— అధ్యక్షా, comprehensive గా ఎన్ని జిల్లాలను చేయాలని ఆలోచనవుంది ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— కూర్చొని ఆలోచనచేసినపుడు ఎన్ని జిల్లాలు చేయాలి. హెచ్చించాలా తగ్గించాలా అనేది ఆలోచన చేయవచ్చు.

శ్రీ కె. రామచంద్రారెడ్డి (రామన్నపేట) :— అధ్యక్షా, నాగార్జున సాగర్ జిల్లాను చేయాలని గవర్నమెంట్ పరిశీలన చేయడము వాస్తవమా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— Suggestions వున్నవి. కొన్ని గౌరవ సభ్యులనుంచి వచ్చినవి. కొన్ని పబ్లిక్ నుంచి వచ్చినవి వున్నవి. Repre-entations వేరే వేరే వున్నవి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— అధ్యక్షా, ఇప్పుడు కొన్ని తాలూకాలు పెద్దవిగా వున్నవి. అందువల్ల ఈ జిల్లాలను ఏర్పాటుచేసేటపుడు వాటిని తిరిగి redi-vision చేసి nearest place ని కేంద్రముగా చేయడానికి పరిశీలన చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— అవి ఆలోచన చేసినపుడు ఇవన్నీ దృష్టిలో వుంటాయి.

శ్రీ పి. సుబ్బయ్య (యర్రగొండి పాలెం) :— అధ్యక్షా, కొత్తజిల్లా ఏర్పాటు కోటిరెడ్డిగారు రెవిన్యూ మినిస్టరుగా వున్నప్పటినుంచి ఆలోచన వుంది. కర్నూలుజిల్లా చాల విస్తారముగా వుంది. అదే విధముగా నెల్లూరుజిల్లా విస్తారముగా

వుంది అని administrative గా చాలా inconvenience ని face చేస్తున్నాము అని అందువల్ల ఆయా తాలూకాలను, ఆయా జిల్లాలనుంచి తీసి కొత్తజిల్లాలను ఏర్పాటు చేయాలని ఆలోచన చాలా సంవత్సరాలనుంచి వుంది. కొత్తజిల్లా ఏర్పాటు చేయడానికి మంత్రిగారు ఒక ప్రకటన చేశారు. ఇప్పటికైనా వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని త్వరలో కొత్తజిల్లాలను ఏర్పాటు చేయడానికి ఆలోచన చేస్తారా ?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :— అన్నింటికంటే డబ్బు ఇబ్బంది వుంది. డబ్బువుంటే అన్ని తొందరగా చేసుకోవచ్చు. డబ్బు ఎప్పుడైతే లభ్యమవుతుందో, దానిని అనుసరించి, అనుకూలాన్నిబట్టి, ఆలోచన చేసుకోవచ్చు. 20 జిల్లాలను 22 చేసుకొనడమా లేక 18 చేసుకోవచ్చునా అనేది.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) :— అధ్యక్షా, కర్నూలు జిల్లాలోని కొన్ని తాలూకాలు, అనంతపురం జిల్లాలోని కొన్ని తాలూకాలు తీసుకొని ఆదోని కేంద్రము చేసే proposal ఒకటివుంది. అదిఏమి అయినదో తెలుపుతారా ?

శ్రీ యస్. రామచంద్రా రెడ్డి :— అన్నీ అట్లాగే వున్నవి.

శ్రీ కె. లక్ష్మీనరసింహా రెడ్డి (తాంబళ్ళపల్లె):— అధ్యక్షా, డబ్బు యిబ్బంది వల్ల Blocks ని తక్కువ చేస్తాము అంటున్నారు. ఉన్న జిల్లాలను అలావుంచకో ఎక్కువ చేయడానికి అవసరము ఏమివుంది ?

శ్రీ యస్. రామచంద్రా రెడ్డి :— ఎక్కువ చేస్తాము అని నేను అయితే అనలేదు. అందుకే 20 జిల్లాలు 18 అవుతాయో, 22 అవుతాయో ఆలోచన చేసుకోవచ్చు అని మనవిచేశాను.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— ఆ suggestions అన్నీ వున్నవి. ఇదివరకు శ్రీకాకుళం ఏర్పాటు చేసుకొంటే ఇంతవరకు అన్ని సౌకర్యాలు అక్కడ కాలేదు.

కాస్. శ్రీ వై. పెద్దయ్య (దేవరకొండ) :— నాగార్జున జిల్లాను ఏర్పాటుచేసే ప్రపోజల్ స్థానిక వున్నాయని తెలుస్తున్నది. ఇది ఎంతవరకు నిజం ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— ఇదివరకే సమాధానం చెప్పాను.

శ్రీ యన్. వెంకటస్వామి :— నాల్గవ ప్లానులో రిఆర్గనైజ్ చేసే తలంపు వున్నట్లు చెబుతున్నారు. ఇప్పుడు బ్లాకు, తాలూకా హెడ్ క్వార్టర్స్, బి. డి. వో., తహసీలుదారు ఇవి పారెరల్ గవర్నమెంటుగా రెండు విధాల నడుస్తున్నాయి. ఈ దృష్ట్యా తాలూకా ఆఫీసులను రద్దుచేసి వాటిస్థానే బ్లాకులను సబ్‌స్టిట్యూట్ జేయాలనే ఆలోచన వున్నదా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— లాంగ్ రేంజ్ పాలసీలో వారు చెప్పింది ప్రభుత్వ ఆలోచనలో వుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):— మంత్రివర్గంలో మార్పు వచ్చిన తరువాత జిల్లాలు మారుస్తామని చెప్పారు. ఇప్పుడు మీరు డెఫినెట్‌గా తెలియదంటే ఏమి చెప్పాలి ? గుంటూరుజిల్లాను రెండుగా చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు పత్రికలలో వచ్చింది. కాబినెట్‌కు ఆ సంగతి తెలియదా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు నాకు తెలియదు. నాదగ్గరవున్న సమాచారం బట్టి చెప్పాను.

Pochampad Project.

(a) the names of the water resources works that have been taken up since April, 1962. requiring of more than one lakh in the area where Pochampad Project Water will be available and when they will be completed; and

(b) whether it is a fact that the said water resources will be wasteful, when the Pochampad Project water is let out ?

The Minister for Public Works (Sri A.C. Subba Reddy:-

(a) No water resources works costing more than Rupees one lakh have so far been taken up for execution since April 1962, in the Pochampad project area.

(b) Does not arise, in view of the answer to clause (a).

Kinnerasani Project.

514—

* 450 (5042) Q.—*Sri P. Gunnayya (Put by S. Vemayya)*:—Will the hon. Minister for Public Works be pleased o state :

(a) whether the work of Kinnerasani Project has been taken up ;

(b) if so, when it will be completed;

(c) the total amount of expenditure incurred for the said project : and

(d) the amount allotted for the year 1964-65 ?

Sri A. C. Subba Reddy :—(a) Yes, Sir.

(b) The first phase of the project is expected to completed by December, 1965.

(c) Rs. 1,01,22,402,79 upto the end of May, 1964.

(d) Rs. 73.50 lakhs.

శ్రీ యం. పిచ్చయ్య :— ఆయకట్టు ఎంతో చెబుతారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఫస్టున మల్టీ పర్పస్ ప్రాజెక్టుగా తయారైనది. ఇప్పుడు ఇర్రిగేషన్ దీనిక్రింద లేదు.

శ్రీ పి. బాపయ్య (తిరువూర్) :— కిన్నెరసాని ప్రాజెక్టు నిర్మాణానికి వాటర్ లేకపోవటంవల్ల ఆలస్యం అవుతున్నదని తెలుస్తున్నది. ఆ విషయంగురించి ఏమి చెబుతారు ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఆలస్యం కావటంలేదు. ఎకార్డింగ్ టు ప్లాన్ జరిగిపోతున్నది.

Lascars in Payakaraopeta Section

483—

* 230 (3909) Q.— *Sri M. Pitchaiah* :— Will the hon. Minister for Public Works be pleased to state :

(a) Whether it is a fact that the lascars working in Public Works Department in Payakaraopeta section Visakhapatnam district have been paid salary of Rs. 31 per month from 1954 to 1955 and Rs. 13 from 1956; and

(b) if so, the circumstances that led to it ?.

Sri A. C. Subba Reddy :— (a) No, Sir. The Estate lascars called Neerukantees were taken over by Public Works Department along with the Ex-Zamin sources of Irrigation and they were paid Rs. 13/- only as thees were previously paid by the Estate Zamindars. They are not whole time posts like Public Works Department lascars.

(b) Question does not arise in view of (a) above.

వారు మినిమమ్ వేజెస్ యాక్టు క్రిందకు వస్తే—లష్కర్సుకు ఇచ్చినట్లు జీతం ఇవ్వాలని గవర్నమెంటు ఉత్తర్వు వుంది.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— ఎక్స్ జమిందారి ఏరియాస్ పి. డబ్ల్యు డి. వారు హాండోవర్ చేసుకొన్న తరువాత ఆ వర్కర్సుగావున్న లష్కర్సుకు అప్పుడు ఇచ్చిన 13 రూపాయలనే ఇప్పుడు—కంటిన్యూ చేయటం ఎందుకు,— వారికి పార్టుటైమ్‌గా వుంచటం ఎందుకు ? అలా వుంచటంవల్ల వారు సరిగా పనిచేయ లేకుండా వున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— నీరుకట్టూస్ అనేవారు ఎస్టేట్స్‌లోనే కాదు, గవర్నమెంట్ విలేజస్‌లో కూడ వున్నారు. ప్రైవేటు సర్వెంట్సు వీరు. మడమ కట్టటానికి పనిచేస్తూవుంటారు. ఎస్టేట్స్‌లోవున్న వారిని తీసివేయడం ఎందుకు, పదమూడు రూపాయలు ఇస్తే పార్టుటైమ్‌గా సంవత్సరానికి నాలుగైదు నెలలు పనిచేస్తారని వుంచాము. వ్యవసాయం సమయంలో నీరు కడతారు తప్ప వేరేపని వుండదు. వీరు ప్రతిచోట వున్నారు. రైతులుకూడా వీరికి కొద్దో గొప్పోయిచ్చి నీరుకట్టించుకొంటూ వుంటారు. అదే నీరుకట్టు అంటారు. ఈ కేటగిరి వున్నంతవరకు వారు అలాగే వుంటారు. If they come under the Minimum Wages Act, they will be paid.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ) :—పార్టుటైమ్ వర్కర్స్ అంటే ఏ ఏ సీజన్స్‌లో పని చేయాలి, రోజుకు ఎన్నిగంటలు పనిచేయాలి, పార్టుటైమ్‌కు— డెఫినిషన్ ఏమిటి ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— వీరు వ్యవసాయానికి నీరు కట్టేకాలంలో కడతారు. అంతవరకే వారికి రైతులతో టచ్. నీరు కట్టినదానికి రైతులుకూడ కొంత ఇస్తూవుంటారు.

శ్రీ అప్పలనాయుడు :— అధ్యక్షా, జమిందారి ఏరియాలోవున్న మేస్త్రీలను డిపార్టుమెంటల్‌గా తీసుకొన్నారు. 20 సంవత్సరాలనుండి చేస్తున్నా వారిని టెంపొరరిగా ట్రీట్ చేస్తున్నారు. దానికి కారణం చెప్పగలరా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— మేస్త్రీలుగా తీసుకోలేదు. లష్కర్సుగా తీసుకోలేదు, They are as they are. They are not whole-time servants. వీరు హోల్ టైమ్ సర్వెంట్స్ కారు. They are more faithful to the ryots than to the Government.

శ్రీ సి. బాలిరెడ్డి (పులివెందల) :— నీరు కట్టువారికి 13 రూపాయలు ధాన్యంరూపంలో ఇస్తున్నారా లేక డబ్బురూపంలోనా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— గవర్నమెంటు డబ్బురూపంలో ఇస్తుంది.

శ్రీ పి. బాపయ్య :— కొన్ని గ్రామాలలో నీరు కట్టాన్ లేకపోవడం వల్ల రైతులు తమంతట తామే తూములు త్రవ్వుకొని, తమంతట తామే నీరు పారించుకొంటున్నారు. వారిలో వారికి తగాదాలు వస్తున్నాయి. కనుక యిటువంటి గ్రామాలలో కూడ కొత్త నీటి కట్టాన్‌ను గవర్నమెంటు ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— గ్రామస్థులే ఏర్పాటు చేసుకోవాలి. ఎవరికి ఎంత నీరుకావాలి, ఎన్ని గంటలు కావాలనేవన్నీ వారే చూసుకొంటారు.

శ్రీ ఎన్. వేమయ్య :— రైతులకే మోర్ ఫెయిత్‌ఫుల్ అంటున్నారు గవర్నమెంటుకే మోర్ ఫెయిత్ ఫుల్‌గా వుండేటట్లుగా మినిమమ్ వేజెస్ ఫిక్స్ చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఎప్పుడైనా నీటి కట్టాన్ రైతులకే ఫెయిత్ ఫుల్‌గా వుండాలికాని గవర్నమెంటుకు కాదు. ఈపోస్టు సూపర్‌ఫ్లూయస్ పోస్టు. రైతులు తమ టరన్ ప్రకారం వారే మడమ కట్టుకోవాలి. ఇవి సూపర్‌ఫ్లూయస్ ఎపాయింట్‌మెంట్స్ అని వారికి తెలుసు. పెన్షన్ బదులు ఇది ఇస్తున్నారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— ఈ మధ్య ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులు కడుతున్నది చెరువులు త్రవ్విస్తున్నది. కాని అక్కడ సూపర్‌విజన్ సరిగా వుండటంలేదు. నీరు సరిగా అందటం లేదు. మైన్‌టెనెన్స్ సక్రమంగా వుండటంలేదు. ఇవన్నీ సరిగా చూడటానికి ప్రాపర్ స్టెప్స్ తీసుకొంటారా ? అందుకు నీరు కట్టాన్‌ను కాని, లష్కర్స్‌నుకాని ఎపాయింట్ చేస్తారా ?

శ్రీ జి. సి. వెంకన్న :— నీరు కట్టూస్ తప్పుచేస్తే యాక్షన్ తీసుకొనేది ఎవరు ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— వారు తప్పుచేస్తే యాక్షన్ తీసుకొనేది రైతులే. వారు తప్పు చేస్తేరైతులకే ఇబ్బంది వస్తుంది. సాధారణంగా వారు తప్పు చేయరు. ఎవరికి ఎంత, ఎన్నిగంటలు కావాలో అప్రకారం కట్టుకొంటూ పోతారు. రైతుకూడా జాగ్రత్తగా వుంటాడు. ప్రతి రైతుకూడా పండినప్పుడు కొద్దో గొప్పో వారికి ఇవ్వటం ఆలవాటువుంది. వారు కేవలం 13 రూపాయలతోనే జీవిస్తున్నారనటం తప్పు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాకునగుల) :—మంత్రిగారు చెప్పడంలో ఈ లస్కర్ల అనవసరం super fluous appointments అనే మాస్తరుగా చెబుతున్నారు. జమీందారీ timeలో వారు ఉన్నారు. గవర్నమెంటు maintainచేసిన వర్క్సుకూడ లస్కర్సు ఉన్నారు. వాళ్ళు లేకపోయినట్లయితే డైవర్షన్ డామ్సు దగ్గర రెగ్యులేటర్సుదగ్గర రైతులు వాళ్ళది వాళ్ళే చేసుకుంటారు అంటే అది చాల ఇబ్బందులకు దారితీస్తుంది. కొంచం ఇది ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—అక్కడ డెల్టాలో ఎవరికి ఎన్ని పూటలని ఆ పూటలప్రకారం నీరు పెట్టుకుంటారండి. రైతులు పెట్టుకునేదే. సాధారణంగా ఈ లస్కర్సు అంటున్నారు. They are not luskers. నీరుకట్టీస్ అంటే నీరు కట్టేవారు అన్నమాట. అందువల్ల వీళ్ళు సెపరేట్ కేటగిరీ వాళ్ళు లస్కర్సు మాదిరి ఇక్కడనుండి అక్కడకు transfer చేస్తేకూడ పోరు సాధారణంగా.

శ్రీ కె. గోవిందరావు :— వీళ్ళు లస్కర్సుకారని superfluous appointments అని మంత్రిగారు చెబుతున్నారు. అది కాదు. River systems అవి వెనకబడ్డ జిల్లాలలో ఉన్నాయండి. ఎంత పాడుబడ్డవి అయినా అక్కడ లస్కర్సు వాళ్ళు ఉన్నారండి. పనిచేస్తున్నారు. ఆయితే మీరు ఇచ్చే 13 రూపాయలవల్ల సరిగా వాటిని అక్కడ చేయవలసినటువంటి కర్తవ్యాన్ని నిర్వహించ లేకపోతున్నారుకాబట్టి దయచేసి అక్కడలస్కర్సు అవసరంఉన్నారు కాబట్టి, రెగ్యు లేటర్సు చిన్న చిన్న స్లూయిసెస్ అవన్నీకూడ ఉన్నాయండి. అటువంటి సందర్భాలలో ఆ లస్కర్సును regularise చేసి వాళ్లకు30 రూపాయలైనా కనీసం ఇప్పించ డానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— లస్కర్సుఅంటే అతనికి 31 రూపాయలు ఇచ్చే తీరాలి. గవర్నమెంటు రూల్సు. ఇక్కడ నీరుకట్టీస్ కాబట్టి లేదు. అందు

వల్ల మీరు చెప్పేదికూడ ఒకచోటినుండి ఇంకోచోటికి transfer చేస్తే ఒకవేళ లస్కార్సు మొట్టమొదటినుంచి ఉన్నవాళ్ళు పోవలసినదేకాని నీరుకట్లాన్ సాధారణంగా 99.9 per cent recurring ఎక్కడకు transfer అయినాపోరు. Resign అయినాచేసి ఇంటిలో ఉంటారు.

శ్రీ ఎమ్. పిచ్చయ్య :— అధ్యక్ష మహాశయా, ఇప్పుడు ఈ లస్కార్సు అంటే మంత్రిగారు ఈ డెల్టా ఏరియాస్‌లో ఉన్నటువంటి లస్కార్సుగా అర్థం చేసుకుంటున్నారు. మా ప్రాంతములలో ఏమిటంటే లస్కార్సు లేనిదే, లస్కారు కనుక సరిగా అతను అటండెన్సు లేకపోయినట్లయితే కొన్ని గ్రామాలలో వ్యవసాయం అప్‌సెట్ అవుతుంది. ఏ గ్రామానికి ఎన్ని గంటలు, ఏ రైతుకు ఎన్ని జాగలు ఈ రకంగా అతనుదగ్గర ఉండి నడిపించాల్సిన అవసరం ఉంది. మరి ఇటువంటివాళ్ళకు ఏదీ పని లేదు, జమీందారీ ఏరియానుండి కన్‌టిన్యూ అవుతున్నారు కాబట్టి దయాధర్మాలమీద డబ్బు ఇస్తున్నాము అనేది కాకుండా వాళ్ళ అవసరం రైతాంగానికి ఉంది. మరి ఎస్టేటు కాలంలో 13 రూపాయలు ఇచ్చినా టేకెన్ ఓవర్ అయిన తరువాత అయినాసరే 33 రూపాయలు ఇవ్వడానికి ప్రభుత్వంఆలోచిస్తుందా అని అడుగుతున్నాను ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— లస్కార్సు డ్యూటీస్‌లో distribution మాట లేదు. మెయిన్‌తూము దగ్గర వాళ్ళు ఎలా చేస్తారు, చూసుకుంటూ ఉంటారు, అందులో ఎవరైనా బ్రీచెస్ గ్రీచెస్ చేసి ఇర్రెగ్యులర్ ఇరిగేషన్ ఉంటే చూసుకుంటాడు ఆవేదికాని, ఎవరికి ఎన్నిగంటలు – నాకు 3 గంటలు రావలసినది. నేను 4 గంటలు పెట్టుకుంటే లస్కార్సుకు సంబంధం లేదు. అడగడానికిలేదు రూల్సులో.

శ్రీ ఎమ్. పిచ్చయ్య :—ఆ information correct కాదండి.

Somasila Project.

~~484~~—

* 279 Q.—*Sri S. Vemayya* :—Will the hon. Minister for Public works be pleased to state :

(a) whether the Government are in receipt of the representations sent in January, 1964 by the ryots of Nellore district requesting the execution of Somasila Project in Nellore district;

(b) if so, the decision taken by the Government; and

(c) when it will be taken up ?

Sri A. C. Subba Reddy :—(a) No, Sir.

(b) Does not arise.

(c) The project proposals have been sent to the Central Water and Power Commission for technical clearance and it is awaited. The Project is proposed to be taken up in the Fourth 5 year plan.

శ్రీ ఎస్. వేమయ్య :—అధ్యక్షా, డాక్టర్ కె. ఎల్. రావుగారు నెల్లూరు వచ్చినప్పుడు మేము స్వయంగా ఇచ్చాము. కాగితాలు కనబడకపోయినప్పటికిని మంత్రిగారు చెప్పారు. కాని దానికి ప్రిలిమినరీగా ఎంత estimate చేశారు, ఎంత probable extent - cultivation క్రిందకు తీసుకోడానికి వీలవుతుంది. దానిని expedite చేయడానికి ఏ విధంగా ప్రభుత్వంవారు చర్య తీసుకొంటున్నారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఎస్టిమేటు ఉయినదంటే detailed estimate లేదండీ ఇక్కడ. But it was sent to the C. W. P. C. in May 1964, and the working group of the river valleys projects have recommended to the Government that Srisailam should be included in the Fourth Plan.

శ్రీ పి. వెంకటరెడ్డి (నందికొట్కూర్) :— అధ్యక్షా, మంత్రిగారు 4th planలో take up చేస్తామని చెప్పారు. అందుకోసం డబ్బు కేటాయించడం జరిగిందా ? కేటాయిస్తే ఎంత కేటాయించారో తెలవిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— 4th plan లో రు. 500 లక్షలు కేటాయించబడుతుంది. పరిశీలనలో ఉంది.

శ్రీ కె. రామయ్యచౌదరి (నందిపాడు) :— ఈ ప్రాజక్టుగురించి అంచనాలు planలో వేయించారా ? వేయిస్తే ఏమాత్రం ఖరీదు అవుతుంది. ఈ ప్రాజక్టువల్ల ఏ యే తాలూకాలలో ఎంతెంత భూమి పారుదలకు వచ్చేది వివరాలు ఏమైనా చెప్పగలరా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఇందాక వేమయ్యగారి ప్రశ్నకు చెప్పానండి. ఆ project detailed estimates ఇక్కడ లేవు. అవి C. W. P. C.లో ఉన్నాయి. అందువల్ల తప్పకుండా 4th planలో చేర్చాలని దాని working groupకూడ దీనిని recommend చేసి C. W. P. C.కి పంపించినది. అందులో 4th planలో రు. 500 లక్షల రూపాయలుకూడ దీనికి కేటాయించాలని ఇవన్నీకూడ జరుగుతున్నాయి.

శ్రీ ఎస్. సుబ్బారెడ్డి :—సోమశిల ప్రాజెక్టు కట్టేది ఖాయమని మంత్రి గారు statement యిచ్చారు. ఇప్పుడు సభలో తెలియపరుస్తూ ఉన్నారు. అయితే ఆ ప్రాజక్టువల్ల కొన్ని గ్రామాలు సిద్ధవటం తాలూకాలో పూర్తిగా, మంచి సారవంతమైన భూములు, మంచి పంట లిచ్చే భూములు, ఎక్కువ ధర అయ్యేటటువంటివి మునక అవుతూ ఉన్నాయి. ఒకవేళ కట్టేటప్పుడు అవి మునిగిపోతాయికదా, అటువంటప్పుడు శాశ్వతమైన పనులు ఇండ్లు కట్టడం, వనాలు పెంచడం మున్నగునని అంతా నష్టపరిహారం ఇవ్వాలనుకుంటే ప్రభుత్వానికికూడ నష్టదాయకంగా ఉంటుంది. వాళ్ళకుకూడా కొంత నష్టం అవుతుంది, ఆ విషయం ఏమన్నా ప్రజలకు ముందుగా తెలియపరిస్తే మంచిదా అని...

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఏ ప్రాజక్టు కట్టినా కొంతమంది సుఖపడేవాళ్ళు, కొంతమంది దుఃఖపడేవాళ్ళు లేకపోలేదు. అందువల్ల ఒక ప్రాజక్టు కడితే మునుగుట కొంతమంది తేలుట రెండూ ఉంటాయి. ఆ రెండూ ఉన్నప్పుడు భూమి మునిగేవాళ్ళు అవస్థపడుతూ ఉంటారు, బాగుబడ్డవాళ్ళు సంతోషపడుతూ ఉంటారు. ఆ మునిగేవాళ్ల అవస్థను ప్రభుత్వం వీలైనంతవరకు సంతోషదాయకంగా చేయడానికి ప్రయత్నము చేస్తుంది.

Broad Guage Railway Track from Jaggayapeta to Bonakallu.

485 —

* 441 (4977) Q.— *Sarvasri A. Sarveswara Rao, P. Shyamsundara Rao and V. Satyanarayana (Put by Sri V. Satyanarayana* :—Will the hon. Minister for Public Works be plea^ced to state :

(a) whether the State Government has urged the Centre to lay 16 mile Broad Guage Railway track from

Jaggayapeta to Bonakallu in view of the cement factory that goes into production in June; 1965 and the income of Rs. 30 lakhs per annum to the Centre due to export of cement; and

(b) whether the centre agreed to it and if so, whether investigations have been completed ?

Sri A. C. Subba Reddy :—(a) Yes, Sir.

(b) The Government of India have not sent any reply so far in the matter.

శ్రీ జె. మల్లారెడ్డి (సుల్తానాబాద్) :—అధ్యక్షా, మన ఆంధ్ర రాష్ట్రంలో అన్ని జిల్లాలలోను ఈ Railway track వేయాలని ఏమున్నా ఉన్నదాండీ ? అట్లా సెంటర్ లో కోరబడ్డదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—అన్ని జిల్లాలకు వేయడానికి ఏమి వీలులేదండి జగ్గయ్యపేటలో సిమెంటు ఫ్యాక్టరీ కడుతున్నారు. అక్కడకు 16 మైళ్ళదూరంలో బోనకల్లు ఉన్నది. అక్కడ Railway track వేస్తారా అని ప్రశ్నవేస్తే వ్రాసి ఉన్నాము, ఇంకా కేంద్రప్రభుత్వం ఏమీ రిప్లై ఇవ్వలేదు అని చెబుతున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ :— అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంటుకి వారికి వ్రాశాము, ఇంతవరకు సమాధానం ఏమీ రాలేదు అని సెలవిచ్చారు. మన ప్రభుత్వం ఎప్పుడు వ్రాసినదండి. ఇంతమట్టుకు సమాధానం రాకపోతే మరల వాళ్ళను హెచ్చరిక చేస్తూ దీనియొక్క అవసరాన్ని గుర్తించేటట్టు మరల ప్రభుత్వం ఏమైనా తెలియపరుస్తుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఇది రాయడమేకాదండి. శ్రీ సుబ్రహ్మణ్యం గారు Industries Ministerగా వచ్చినప్పుడు వారికి చెప్పడమైంది. వారుకూడ ఈ 16 మైళ్ళ Railway line, బ్రాడ్ గేజ్ లైన్ వేస్తే సెంట్రల్ ప్రభుత్వానికికూడ లాభం వస్తుందని చెప్పి వారుకూడ దీనిని రైల్వే మినిస్టరుకు చెప్పడం అయినది. అందువల్ల ఇది త్వరగా de tails 4th Five Year Planలో చేర్చడానికి 4th Five Year Plan meetingలో ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎం. లక్ష్మణస్వామి (కంకిపాడు) :— ఈ స్కీముకు ఎంత ఖర్చు అవుతుందండి ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—Details ఇంకా ఏమి లేవండి.

ఒక గౌరవసభ్యుడు :— జగ్గయ్యపేటలో సిమెంటు ఫ్యాక్టరీ ఎంత కాలంలో ప్రారంభిస్తారండి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—Andhra Pradesh Mining Co-operationకు లైసెన్సు వచ్చింది. వారు కొలాబరేషన్ చేసినట్లున్నది ఏదో కంపెనీతో. అందువల్ల త్వరగా రావచ్చు; ప్రభుత్వ ఫ్యాక్టరీ కాబట్టి.

Night Air Services.

486—

* 443 (4988) *Q*.— *Sarvasri A. Sarveswara Rao, P. Shyamsundara Rao (Achanta) and V. Satyanarayana* :— Will the hon. Minister for Public Works be pleased to state :

(a) whether the State Government has urged the Centre that Hyderabad should also be included in the stops of the Night Air Services for carriage of Postal mail when the service is going to be reorganised shortly; and

(b) whether the Centre has agreed to it ?

Sri A. C. Subba Reddy :—(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఇప్పుడు, 'no sir', 'does not arise' అంటే ఏమీ లేకుండా పోయింది. అంతే కాదు. Reorganise చేయబోతున్నారు. చేసేటప్పుడు ఇక్కడకూడ postal విషయంలో వారి సౌలభ్యంకోసం కేమినా ప్రయత్నం చేయండి. చేస్తామని చెప్పండి. అది అడుగుతున్నాము కాని, 'No, Sir,' 'Yes, Sir', అంటే సరిపోదు. ప్రయత్నించే స్తే అవకాశం ఉంటుంది.

పిలులేదు. అందువల్ల ఈ Night Service planesకు round time లేదు. అందువల్ల వీలు లేదని I. A. C. వారు చెబుతున్నారు.

Bridge at Alamuru.

487—

* 451 (5044) Q.—*Sri P. Gunnayya* (*Put by Sri Vavilala Gopalakrishnayya*) :—Will the hon. Minister for Public Works be pleased to state :

(a) at what stage the construction of the bridge across Gowtami River at Alamuru, East Godavari District, is pending;

(b) the total amount of expenditure incurred for the said bridge so far;

(c) the amount spent during 1963–64; and

(d) when the said work will be completed ?

Sri A. C. Subba Reddy :—(a) The work on sub-structure is completed in all respects and the work on superstructure is in progress.

(b) Rs. 1,31,30,414/- upto end of April, 1964.

(c) Rs. 7,81,744/-.

(d) The work is expected to be completed by the end of September, 1965.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Bridge accident మీద Enquiry Committee Report ఇస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఇస్తామండి. Printingకు పంపించినాము రాగానే ఇస్తాము.

శ్రీ వి. సత్యనారాయణ :— Work Progressలో ఉన్నదన్నారు. మొన్న సమాధానము చెప్పుతూ, అక్కడ accident జరిగినతరువాత work ఆగి

పోయింది. దానినంతా బాగుచేసి ట్రైన్లు నడపవలసి యున్నదని అన్నారు. యిప్పుడేమో progrers లో వున్నదని అన్నారు. ఇందులో ఏది right అని ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— Progressలో ఉన్నదంటే, ఆ accidentలో జరిగినటువంటి, ఆ నష్టమైన పని అంతా repair చేసి మళ్లీ మొదలు పెట్టారు. అవన్నీకూడ చేస్తున్నారు. ఆ over bridge అంతాకూడా repair చేసుకొని, అదంతా తయారు చేసుకొంటున్నారు. అందువల్ల that is also in progress.

Clubs in Kurnool Town.

487-A

* 591 (4143) *Q.—Sri T. K. R. Sarma* (*Put by Sri M. Pitchayya*) ;—Will the hon. Minister for Home be pleased to state :

(a) the number of clubs (registered and unregistered) at present in Kurnool Town;

(b) whether these clubs are engaged in promoting gambling in the town; and

(c) what steps are taken to prevent un-social activities in the said clubs ?

The Minister for Home (*Sir Mir Ahmed Ali Khan*) :—

(a) The number of registered clubs is six. There are no un-registered clubs.

(b) The answer is in the negative.

(a) Surprise visits are made by the police to see that there is no violation of the law in these clubs.

Mir Ahmed Ali Khan .— The question is about the Kurnool clubs and as to the question whether these clubs are engaged in promoting gambling in the town, my anwer is in the negative.

Roads in Kovur Taluk.

488—

* 608 (4365) Q.—*Sri S. Vemayya* :— Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether the Government have taken up the work of laying the following roads in Kovur taluk, Nellore district :

i) Road from Buchireddipalem to Turimerla village;

ii) Connecting road from Nellore-Sangam road to Marripadu village;

iii) Extension Road from Turimerla village to Chennur village; and

(b) if so, when they will be completed ?

The Minister for Panchayati Raj (*Sri M. N. Lakshmi-narasayya*) :—(a) (i) Yes, Sir.

(ii) A proposal is under consideration.

(iii) Yes, Sir.

(b) They will be completed as soon as funds are provided for by the Zilla Parishad.

శ్రీ ఎస్. వేమయ్య :— అందులో రెండవభాగానికి ఎంత ఖర్చు అవు తుంది ? ఇప్పుడు ఏమైనా ఇది take up చేసేదానికి వీలవుతుందేమో చెప్పగలరా?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :—దానికి పెద్ద amount అవుతుందండి. ఈ సంవత్సరంలో తీసుకోడానికి వీలులేదు. మిగతా రోడ్లుమాత్రము ఈ సంవత్సరంలో కంప్లీటు చేస్తాము.

శ్రీ పి. వెంకటరెడ్డి :—కొన్ని సమితులలో చాలా backward areas ఉన్నాయి. అక్కడ 20, 30 మైళ్ళవరకుకూడా విపరీతమైన mileageలో link road చేసుకోవలసి యుంటుంది. కనుక అటువంటి backwardsలో వారు అంత mileageకి ఖర్చుపెట్టుకోలేరు కాబట్టి, అటువంటి వెనుకబడిన ప్రాంతాలలో full grant ఇవ్వడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :—ఈ రోడ్లకు ఎక్కువ డబ్బు అనగా లక్ష రూపాయలు, 80 వేల రూపాయలు ఈ విధంగా ఖర్చుపెట్టవలసి యుంటుంది. కాని జిల్లా పరిషత్తుకు ఇచ్చే funds ఏమో తక్కువగా ఉంటాయి గనుక దానిని Central Board Fundలో నుంచి చేయవలసిందని జిల్లాపరిషత్తువారు చెప్పారు.

Part-time Hindi Teachers.

~~489~~—

* 614 (4415) *Q.—Sri S. Vemayya* :— Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) number of part-time Hindi teachers working in schools under Samithis and Zilla Parishad in Nellore district now; and

(b) whether there are any proposals with the Government to dispense with the method of appointing part-time Hindi teachers hereafter ?

Sri M. N. Lakshminarasayya :— (a) Information is awaited from the Zilla Parishad, Nellore. On receipt of information a statement will be placed on the Table of

శ్రీ ఎస్. వేమయ్య :— ఇది answer కాదనుకోండి, Part-time పద్ధతి అనేది general policyలోకూడా భాగంగా ఉంటుంది.

Mr. Speaker :—When was the question sent to the Department ?

Dr. M. N. Lakshminarasaiah :— The date may be in the file, Sir.

Mr. Speaker :— Please get it because the question must have been sent some months back. Now if you say that the information is still awaited, that is no answer at all.

Dr. M. N. Lakshminarasayya :— That is perfectly correct, Sir; but here it is said, "inspite of telegraphic communication the Zilla Parishad has not sent". I will take action against the Zilla Parishad, Sir.

శ్రీ ఎస్. వేమయ్య :— Part time పద్ధతి అనేది general policyలో భాగంగా ఉంటుంది. కాబట్టి part time Hindi teachers అనేది లేకుండా, వాళ్ళను full time చేసేదానికి ప్రభుత్వము ఏమైనా ఆలోచిస్తుందా ?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :—వాళ్ళకు full time work ఉన్నట్లయితే తప్పకుండా ఆలోచిస్తాము అని.

శ్రీ ఎస్. ఆర్. దాట్ల :— ఈ full time teachersకు, part time teachersకు ఒకటే qualification ఉండాలా, లేక ఏమైనా తేడా ఉన్నదా ?

Dr. M. N. Lakshminarasaiah :—As I said, the details are not here.

శ్రీ ఎస్. జయరాజు (అల్లగడ్డ) :—ఈ part time clerksను తీసివేసి, group executive officersను appoint చేసే పద్ధతి ఈ పంచాయతీలకు ఉన్నదా ?

డా. ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్య :—ఇది హిందీ పండితులకు సంబంధించినదండి.

Sri P. Anthoni Reddy (Anantapur) :—Mr. Speaker, Sir, this part time business is not proper according to teaching lines. Will the Government see that every Hindi Pandit is made a full-time man as he can be always given extra work to see that he gets full work ?

Dr. M. N Lakshminarasaiah :— The Director of Public Instruction says that for the present this system is continuing.

శ్రీ టి. బాలకృష్ణయ్య (సత్యవేడు) :— ఈ part time Hindi teachers కు జీతము ఎంత ? Full time teachers కు జీతము ఎంతో తెలియజేస్తారా ?

Dr. M. N. Lakshminarasayya :— A separate question may be put.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (మైదారం) :— ఈ హిందీ విషయములో part time teachers ను పెడితే, హిందీ ప్రాముఖ్యత తగ్గించినట్లు అవుతుంది. అందువల్ల వారిని full time చేస్తారా ?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :— అవసరం పడినప్పుడు, తప్పకుండా full time చేస్తాము.

శ్రీ యం. పిచ్చియ్య —: ఈ part time Hindi teachers ఒకే Block లో రెండుచోట్ల, ఉదయం ఒకచోట సాయంత్రం ఇంకొకచోట చెప్పటానికి అవకాశం ఇప్పిస్తారా ? రెండవది, ఈ part time Hindi teachers కు Village panchayat elections, ఇటువంటి social activitiesలో పాల్గొనటానికి కావలసిన హక్కు కూడా వారికి ఇవ్వడానికి ప్రభుత్వానికి ఉన్న ఇబ్బంది ఏమిటి ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Part time లో ఏమైనా concentrate చేయుడంలేదు అంటున్నారు. అందువల్ల ప్రభుత్వము అది serious గా ఆలోచించి part time అనేది కాకుండా full time చేస్తే సరిపోతుంది. ఆవిధంగా చేస్తారా ?

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :— D. P. I. దీనిని అంతా చూసి ఇవ్వాలండి. మరి దీనికి ఏమేమి నియమాలు ఉండాలో ఎమి సంగతో మరివారు చెప్పిన ప్రకారం ఇప్పుడు జరుగుతున్నది.

Pedapudi – Vet lapalem bridge.

490—

* 217 (3831) Q.—*Sri A. Serveswara Rao* :— Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether the people of Pedapudi village, East Godavari, had subscribed and deposited in the Government Treasury an amount of Rs. 35,000/- out of an estimated amount of Rs. 1.10 lakhs seven years ago for construction of Pedapudi – Vetlapalem bridge (near Karapa); and

(b) if so, what is the progress made so far in this work ?

Dr. M. N. Lakshminarasayya :—(a) The estimated cost of the work is Rs. 1.3 lakhs. The people's contribution is Rs. 36,500/- and it was deposited.

(b) The work has not been taken up so far. The question of taking up the work under the scheme "Roads-in-Village Plans in 1964-65" is being considered.

శ్రీ వి. సత్యనారాయణ :— ప్రజలేమో contribution ఇచ్చారు. మీ రేమో మూడవ ప్రణాళికలో మేము take up చేయదలచుకోలేదు. నాల్గవ ప్రణాళికలో consider చేస్తామని అన్నారు. ఇంత ఆలస్యం చేయడానికి కార

గం ఏమిటి ? ప్రజలనుంచి contribution తీసుకొన్నపుడు, అది చేస్తామని హామీ ఇచ్చారు. అటువంటప్పుడు ఇంత ఆలస్యానికి కారణం ఏమిటో సెలవిస్తారా ?

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:—ఇది community development క్రింద జరుగుతుంది. దానికని people's contribution ఏమో 36,500 రూపాయలు deposit చేశారు. కాని అంతలోపలనే ఈ project ను wind up చేశారు. అందువల్ల మిగతా grant ప్రభుత్వనుంచి రాలేకపోతుంది. అందుకని ఇది 1964-65 లో Roads in village plan లో include చేయబడుతుంది

శ్రీ ఏ. సర్వేశ్వరరావు:—ఇతకాలం ఆ డబ్బు మీదగ్గర Treasury లో deposit చేశారు, కదా. మరి ఆడబ్బుకేమైన interest add చేసిఇస్తారా?

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:— నాల్గవ plan లో కాదండి, 1964-65 లో చెప్పుతున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— పోనీ ఆప్పటికైనా చాలా కాలము ఆలస్యం అవుతుందికదా? మరి అంతకాలానికి దానికి అయ్యే interest కలుపుతారా ?.

Block Development office, Chejerla.

515—

* 574 (3991) Q.—*Sri S. Vemayya* .— Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether the Government are aware of the fact that an amount of Rs. 4,000/- was missing from the office of Block Development officer, Chejerla, Atmakur taluk, Nellore district, during the first week of February, 1964;

(b) the action taken to recover the amount referred to in clause (a) above; and

(c) the persons responsible for the loss of the money?

Dr. M. N. Lakshminarasayya :—(a) Yes, Sir. An amount of Rs. 4,816-95 nP. was found missing from the office of the Block Development Officer, Chejerla, Nellore District.

(b) The matter is under police investigation. Departmental enquiry is also made by the Revenue Divisional Officer, Nellore

(c) Does not arise in view of the pending police investigation.

శ్రీ ఎస్. వేమయ్య :— అధ్యక్షా, డిపార్టుమెంటల్‌గా R. D. O. ఎంక్వైర్ చేశారని చెబుతున్నారు. వారు చేసిన ఎంక్వైరీలో ఎవరిమీద resposi-bitliy, fix చేయలేదా ? ఇంతకాలం అయినప్పటికీ ఈ కేసు ఇప్పటి వరకు ఒక దోవకి ఎందుకు రాలేదు ?

డా. యమ్. యన్. లక్ష్మీనరసయ్య:—1-2-64 నకు శ్రీ మూర్తి సీనియర్ అకౌంటెంటు అనే ఆయన డబ్బు తెచ్చి ట్రెజరీ కేష్ బాక్సులో ఆఫీసులో పెట్టారు. గార్డుకూడ పెట్టారు. రాత్రి అందులోనుంచి next day ఆనాడు డబ్బు రు. 1135-33 న. పై. తీతాలసంచి మిగతా డబ్బు అక్కడే పెట్టారు. Unfortunate thing — next day గార్డును పెట్టలేదు. తెల్లారి జూనియర్ అకౌంటెటు వచ్చి చూచేవరకు కేష్‌లేదు. వెంటనే ఓ. డి. ఓ. కు రిపోర్టు చేయబడింది. వారు పోలీసుకు రిపోర్టుచేశారు. ఇద్దరు ముగ్గురు involve అయిఉన్నారు — ఒక ప్యూన్, ఇంకెవరోమరి ఓ. డి. ఓ. కొడుకే involve అయినట్లు అంటున్నారు. Full report వచ్చేవరకు చెప్పడానికి వీలులేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— ప్రతిరోజు గార్డు ఉంటుందా ? ఆరోజునే గార్డులేకుండా తీసివేశారా ? ప్రతిరోజు గార్డువుండి ఆరోజు లేకుండా చేయడానికి కారణం ఏమిటి ?

డా. యమ్. యన్. లక్ష్మీనరసయ్య :—ప్రతిరోజూ ఉంటుందో లేదో గాని కేష్ తెచ్చినరోజున గార్డువున్నది. కొంతడబ్బు distribute చేసిన తరువాత next day న గార్డును పెట్టలేదు. ఇది ఆలోచనలో ఉన్నది. Investigate చేస్తున్నారు.

శ్రీ యమ్. రాంగోపాల్ రెడ్డి :— ఆ గ్రామంలో బ్యాంక్ వున్నదా ? అంత పెద్దమొత్తము తెచ్చి ఆఫీసులో పెట్టవలసిన అవసరం ఎందుకు వచ్చింది ? బ్యాంకులోవేసి ప్రతిదినం draw చేసే వీలులేదా ?

డా. యమ్. యన్. లక్ష్మీనరసయ్య:—నెల్లూరు బ్యాంకునుంచి జీతాల కొరకు డబ్బు తెచ్చారు.

శ్రీ జి. సి. కొండయ్య :— ఈ సందర్భంలో మొట్టమొదట ప్యూన్ మీద నేరంమోపారని అది భరించలేక ఆతను ఆత్మహత్య చేసుకున్నాడనివుంది.

డా. యమ్. యన్. లక్ష్మీనరసయ్య:—పోలీసు ఎంక్వైరీచేసిన రెండో రోజు ప్యూను అమీర్ జాన్ Working under Extension Officer–Education — రైల్వే ట్రాక్ట్ క్రిందపడి సూయిసైడ్ చేసుకొన్నట్లు లెటర్ కూడ వ్రాసి పెట్టారు — నేనుగాని జూనియర్ అక్కౌంటెంటుగాని ఇందులో involve ఆయి లేము. B. D. O., బి. డి. ఓ. కొడుకే చేసినట్లు అనుమానం ఉన్నదని వ్రాసి పెట్టిన లెటర్ వున్నది.

Bridge on Varaha River.

516—

* 583 (4089–A) Q.— *Sri V. Sanyasi Naidu (Elamanchili)* :—Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether the Government have taken any steps for the construction of a bridge on the Varaha river in between Darlapudi and Etikoppaka villages in the Etikoppaka Sugar Factory area; and

(b) if not, the reasons therefor ?

Dr. M. N. Lakshminarasayya :—(a) No, Sir.

(b) No proposals have been received by Government.

శ్రీ వి. సన్యాసినాయుడు :— దార్లపూడి ఏటి కొప్పాక మధ్య వరాహానది మీద 18 అడుగుల ఎత్తు చెరుకుతో వున్నబళ్ళు లాగవలసియుండి పశువుల కాళ్ళు విరగడం, బళ్ళు విరిగిపోవడంజరుగుతూ రైతులు యిబ్బందిపడుతున్నారు. కాబట్టి షుగర్ కేన్ సెస్సు గవర్నమెంటుకు ఇస్తున్నారు కాబట్టి అందులోనుంచి బ్రిడ్జి నిర్మాణానికి జిల్లాపరిషత్తుకు కలెక్టరుకు instructions ఇస్తారా ?

డా. యమ్. యన్. లక్ష్మీనరసయ్య:— బ్రిడ్జి అవసరమే. దానికి అమౌంట్ రు. 4 లక్షల 30 వేలు కావాలి Sugar Cane Cess Fund నుంచి అంతడబ్బు available లేదు. ఆకలెక్టరు — కాజ్ వే ఒకటి ఒక లక్షరూపాయలతో వేసుకోందామన్నారు. కాని ప్రజలు అక్కడ బ్రిడ్జికావాలన్నారు. దీనికి డబ్బు ఎక్కువకావాలి కాబట్టి అది కాకుండావున్నది.

శ్రీ వి. సన్యాసినాయుడు:— రెండుమూడు సంవత్సరాలు చేసుకోనవచ్చును. సంవత్సరానికి 5 లక్షలు ఇస్తున్నారు కాబట్టి ఎస్టిమేట్సు శాంక్షన్ చేస్తే ఒక్కొక్క సంవత్సరం కొంత కొంత పని పూర్తిచేసుకోవచ్చును — దానికి ఉత్తర్వులు ఇవ్వాలి.

డా. యమ్. యన్. లక్ష్మీనరసయ్య:—ఇప్పుడు చెప్పలేను. అది Sugar Cane Cess Fund నుంచి వచ్చే అమౌంటు గనుక ఇప్పుడు చెప్పలేను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— అనేకపర్యాయాలు sugar cane cess నుంచి ఈ రోడ్ల నిర్మాణం చేయాలంటే, లేదు మాకు హక్కువుంది, జనరల్ ఫండ్సులో కలిపేస్తాము, కొంత భాగం — అంటున్నారు. ఇప్పుడు బ్రిడ్జికి sugar cane cess సరిపోవడంలేదు అంటున్నారు. ఈ బ్రిడ్జి విషయం పరిశీలించాలి. అది పెద్ద ఫ్యాక్టరీ. విశాఖపట్టణంనుండి నర్సీపట్నము వెళ్ళే త్రోవ. అదిలేక పోతే చాలా చుట్టుతిరిగి వెళ్ళాలి. అందువల్ల urgent steps తీసుకుంటారా ?

డా. యమ్. యన్. లక్ష్మీనరసయ్య :— Sugar Canc Cess Fund నుంచి నిర్మాణం చేసే రోడ్లను master plan prepare చేశారు. దానికి ప్రపోజల్సు అడిగితే ఈ బ్రిడ్జిసంగతి జిల్లాపరిషత్తుగాని, ఎవరుగాని, పెట్టలేదు. అందువల్ల ఈ delay.

శ్రీ యమ్. రాంగోపాలరెడ్డి :— ఈ బ్రిడ్జికి 4 లక్షల ఖర్చు అవుతుందంటున్నారు. ఒక్కొక్క సంవత్సరం 5 లక్షలు cane cess అవుతుంది — 1 లక్ష టన్నులు crush చేసినాగాని. అందువల్ల పైకంలేదని మంత్రిగారు ఎట్లా అంటున్నారు ?

డా. యమ్. యన్. లక్ష్మీనరసయ్య:—ఈ రోడ్సు సెస్ ఫండ్ నుంచి ఎప్పుడు శేస్తారంటే "on the capacity of the cane crushed" ఇక్కడి crushing లేకుండా వుండవచ్చును.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— ఏటి కొప్పాక ఫ్యాక్టరీ కెపాసిటీ ఎంత ?

డా. యమ్. యన్. లక్ష్మీనరసయ్య :—అది పరిశ్రమలకు సంబంధించిన ప్రశ్న.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— అక్కడ ఇదివరకు 600, ఇప్పుడు 1 వెయ్యి వరకు increase అయినది. కెన్ చాలదంటారేమిటి ?

డా. యమ్. యన్. లక్ష్మీనరసయ్య :—ఇప్పుడు ప్రపోజల్ వున్నది, గాని 50% కంట్రిబ్యూషన్ ఇవ్వమంటున్నారు. 4 లక్షలలో 2 లక్షలు – ప్రజలు 50%— ఇవ్వడానికి ఇబ్బందిగానే వుంటుంది. జిల్లాపరిషత్తును 5 లక్షల 15 వేలు ఉంది. ఇప్పుడు తీసుకొనడానికి వీలులేకుండా వుందని చెబుతున్నారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— Sugar cane areas కు Master plan తయారు చేశారని దానిలో ఇది లేదని చెబుతున్నారు. Master plan తయారుచేయలేదు. నాకు తెలిసినంతవరకు — ఈ Master plans అన్నీ — Ex-District Board Roads అన్నీ ఆ ఏరియాలో 10 మైళ్ళు గీతగీసి — ఆ రోడ్లు Master plan అని చెప్పడం జరుగుతోంది. అది reaise చేస్తారా ? ముఖ్యంగా ఈబ్రిడ్జి Master plan నుంచి ఎందుకు miss అయినదో తెలియుట లేదు. Master plan తయారు చేసేటప్పుడు 10 మైళ్ళ రేడియస్‌లో properగా investigate చేయిస్తారా ? లేక 5 సంవత్సరములకు spread over చేసి 5 లక్షలు ఇచ్చేట్లు ప్రయత్నిస్తారా ?

డా. యమ్. యన్. లక్ష్మీనరసయ్య:— 1–5–63 G.O. ప్రకారం Master plan తయారు చేశారు. కాని వీరిని అడిగినప్పుడు జిల్లాపరిషత్తు ఈ బ్రిడ్జిని include చేయలేదు. ఇప్పుడు కావాలని అడుగుతున్నారు, ఎంతవరకు సాధ్యమవుతుందో ఇప్పుడు చెప్పలేను.

శ్రీ వి. సత్యనారాయణ :— ఈ బ్రిడ్జి సమస్య వచ్చినప్పుడు అక్కడ sugar factory capacity తక్కువ అని, కెన్ తక్కువ వస్తుందని, కట్టలేమని కంట్రిబ్యూషన్ అడిగామని అంటున్నారు. పాలకొల్లు sugar factory crush చేయకుండానే షుమారు 5 లక్షల పైచిలుకు రోడ్సుకు ఇవ్వడం జరిగిందికదా. ఇది ఎప్పటినుంచో sugar crush చేస్తోంది, దీనివల్ల కెన్ వస్తోంది, ఉపయోగపడుతోంది; అందువల్ల ఈ బ్రిడ్జికి డబ్బుఎందుకులేదు ? ఈ difference ఎందుకు వచ్చింది ?

డా. యమ్. యన్. లక్ష్మీనరసయ్య:— Include చేయమని వారు ప్రపోజల్సు పంపలేదు.

శ్రీ జి. సి. వెంకన్న :— అధ్యక్షా, ఇదివరలో ఒకసారి మంత్రిగారు సమాధానంఇస్తూ ఈ సెస్ ఫండ్ జనరల్ ఫండ్స్‌లో include చేస్తూ వచ్చారని చెప్పారు. అప్పుడు ఫలానా రోడ్సుకు use చేయడానికి వీలులేదని చెబుతున్నారు. ఇది జనరల్ పాలసీగా జనరల్ ఫండ్స్‌లో చేర్పిస్తారా? లేక separateగా పెట్టి చేస్తారో చెబుతారా?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :—ఇప్పుడు చెప్పలేను.

శ్రీ యం. పిచ్చయ్య :— ఈ ప్లానులో ఏటి కొప్పాక పంచదా ఫాక్టరీవిషయం జిల్లాపరిషత్తు ప్రస్తావించలేదని చెప్పారు. జిల్లాపరిషత్తువారికి, ఏటి కొప్పాకవారికి మధ్యన ఉన్నకొన్ని తేడాలను దృష్టిలో పెట్టుకొని జిల్లాపరిషత్తు వారు avoid చేసినప్పుడు వరాహానదిమీద బ్రిడ్జి కట్టడం అవసరమని ప్రభుత్వమే జిల్లాపరిషత్తుకు సూచిస్తుందా?

డా. యం. యన్. లక్ష్మీనరసయ్య :— జిల్లా పరిషత్తువారు కూడ anxiousగానే ఉన్నారు.

Prohibition Department in Nellore District

517—

* 829 (3880) Q:—*Sri G. C. Kondiah* : Will the hon. Minister for Excise and Prohibition be pleased to state :

(a) whether any report has been submitted alleging that the Prohibition Department in Nellore District is not properly functioning ;

(b) if so, the action taken thereon ;

(c) whether a Prohibition Sub-Inspector working at Kovur has been arrested in January, 1964; and

(d) if so, the reasons for the said arrest ?

The Minister for Excise and Prohibition (*Sri M. R. Appa Rao*) :—(a) No report has been received but a petition was received that the local Sub-Inspector, Excise and Prohibition Nellore town is indulging in malpractices :

(b) The petition is being enquired into.

(c) He was not arrested, Sir, but the Sub Inspector was suspended on 31—1—64.

(d) Trapped by S. C. B.

శ్రీ జి. సి. కొండయ్య :—రిపోర్టుకాదు, అర్జీవచ్చిందని చెబుతున్నారు. సంవత్సరం అయినది. malpractices జరుగుతున్నాయని, అధికారాలు దుర్వినియోగంచేసి డబ్బు సంపాదిస్తున్నారని స్పష్టంగా అర్జీలో చెప్పారు. దాని విచారణ ఎప్పుడు చేస్తారు ?

శ్రీ యం. ఆర్. అప్పారావు :—కొంతవిచారణ చేశాము, D.P.O,ను transfer చేశాము. ఇంకా విచారణ జరుగుతోంది.

శ్రీ జి. సి. కొండయ్య :—Anti-corruption అవకాశం వినియోగించుకొని స్థానిక పెత్తందార్లు—తాము చెప్పినట్లు లొంగకుండ కరెక్టుగానిలబడే అధికార్లమీద, ఎవరిచేతనో డబ్బు ఇచ్చిపంపి పోలీసువారిచేత అరెస్టు చేయించినట్లు మీ నోటీసుకు వచ్చిందా ?

శ్రీ యమ్. ఆర్. అప్పారావు :— అది trap చేశాము. రు. 50/-లు లంచం ఇస్తే తీసుకొన్నారని అది యాంటికరప్షన్ వారు తీసుకొన్నారు. అయనను సస్పెండ్ చేసి ఎంక్వైరీ చేస్తున్నారు.

శ్రీ పి. వెంకటరెడ్డి :—అధ్యక్షా, ప్రొహిబిషన్ కేసులు నెలకు ఇన్ని పట్టుకోవాలనే పద్ధతిలో జరుగుతోంది కాబట్టి రెగ్యులర్ గా పోలీసు, ప్రొహిబిషన్ డిపార్టుమెంటు, వారిమీదపడి భాధపెడుతున్నారు. జరిగేది ఎట్లాగూ జరుగుతోంది కాబట్టి ప్రొహిబిషన్ డిపార్టుమెంటు ఎబాలిష్ చేసి పోలీసుడిపార్టుమెంటుకు ఇస్తారా?

శ్రీ యమ్. ఆర్. అప్పారావు :—లేదు.

శ్రీ ఎస్. వేమయ్య :—ఎంక్వయిరీ పార్టిలీగా పూర్తయింది అన్నారు.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు :—ఇంకా తేలలేదు. కొన్ని ఎలిగేషన్స్ వచ్చినవి. వారు అక్కడవుంటే, సరిగా ఇది జరగదని డి. పి. ఒను శ్రీకాకుళం ట్రాన్స్‌ఫర్ చేశారు.

శ్రీ టి. బాలకృష్ణయ్య :— అధ్యక్షా, నెల్లూరుజిల్లాలో ప్రొహిబిషన్ డిపార్టుమెంట్ సక్రమంగా పనిచేయలేదని చెప్పబడింది. ఒక్క నెల్లూరుజిల్లాలో నే కాదు. అనేక జిల్లాలలో యీ ప్రొహిబిషన్ డిపార్టుమెంట్ సక్రమంగా పనిచేయటం లేదని తెలుస్తున్నది. కాబట్టి ప్రభుత్వం వారు, వారు సక్రమంగా పనిచేసేవిధంగా ఏదైనా చూస్తారా ?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు :—ఏదైనా ఎలిగేషన్స్ ఉంటే ఎంక్వయిరీ చేయిస్తాము.

శ్రీ ఎస్. వేమయ్య :—కొంతమంది వ్యక్తులు వారికోరికలు కొన్ని కారణాలవల్ల నెరవేరక పోయినందువల్ల, దీనికి కావాలని ఒకప్లానుగా ఏదైనా చేసినట్లుగా మంత్రిగారివద్ద భోగట్టా ఉన్నదా ? ఉంటే సెలవిస్తారా ?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు :—అది ఏమీ లేదండి. డ్రాప్ చేశారండి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అధ్యక్షా, అక్కడి ఆఫీసర్‌ను ట్రాన్స్‌ఫర్ చేసినా, జనవరిలో వచ్చిన పిటీషన్‌ను విచారించటానికి ఎనిమిది మాసాలు పట్టటానికి కారణం ఏమిటి ?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు :—డిప్యూటీ కమీషనర్ ఎంక్వయిరీ చేస్తున్నారు. దాని రిపోర్టు తొందరగా తెప్పించబడుతుంది.

District Munsif's Court at Taluk Devel

518—

* 727 Q:—*Sri S. Jagannadham* [*Put by Sri P. Narayana Reddy* (*Mydukur*)] .—Will the hon. Minister for Law and Prisons be pleased to state :

(a) whether the Government of Andhra Pradesh is contemplating to have a district Munsiff's Court at each taluk level ; and

(b) if so, when ?

The Minister for Law and Prisons (Sri P. V. Narasimha Rao) :—(a) The answer is in the affirmative.

(b) The matter is under consideration of the Government.

Central Scholarships.

519—

*434 (4950) Q:–*Sri P. O. Satyanarayana Raju (Kosigi)* Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) the amount allotted to this State under Central Schelarships for the financial year 1963-64;

(b) the number of pupil in the State that were awarded Central Scholarships during 1963-64; and

(c) what was the criteria observed in awarding Central Scholarships ?

The Minister for Social Welfare (Smt. T.N. Sadalakshmi)

(a) Rs. 20,93,500-00

(b) 5,430

the previous examination. One failure on the part of Scheduled Castes pursuing Medical and Engineering courses was condoned.

(3) Other Backward Classes :—A pass in the previous examination. Renewals were sanctioned on the basis of caste, and fresh Candidates were given scholarships on the basis of economic criteria.

Sri P. O. Satyanarayana Raju :—What is the amount allotted to the Kurnool District and how many students are benefitted by this scholarship ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:— జిల్లాలవారీగా ఇన్ఫర్మేషన్ అడుగుతున్నారు. దానికి సెపరేట్ నోటీసు ఇవ్వాలి.

శ్రీ సి. కె. నారాయణరెడ్డి (పీలేరు) :—ఎకనమిక్ క్రయిటీరియాబట్టి—1500 రు. ఆదాయం వచ్చేవారికి 3000 రు. ఆదాయం వచ్చేవారికి ఇస్తామన్నారు. కాని, ఆ చరణలో జరుగుతున్న దేమంటే—500 రూపాయలు ఆదాయం వచ్చేవారికే వచ్చింది. మిగతా వారంతా డిప్రయివ్ అయిపోయారు. కాబట్టి, 1500 రు. లోపు ఆదాయం వచ్చేవారికి ఇంజనీరింగ్ కాలేజీలలో చదువుకొనేవారికి ఇచ్చేదానికి ఏమి ప్రయత్నం చేస్తున్నారు ? దీనిని మోడిఫై చేస్తారా ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి :—అన్ని విషయాలు ఆలోచించి ఇది ఫిక్స్డ్‌గా చేశారు. ఇక ఇప్పుడు మోడిఫై చేయటానికి అవకాశం లేదు.

శ్రీ ఎం. రాంగోపాల్‌రెడ్డి :—స్కాలర్‌షిప్స్ విషయమై 20లక్షల రు. లు సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చింది అన్నారు. ఆ డబ్బు అంతా ఖర్చుపెట్టారా ? ఏమైనా లేప్స్ అయినదా ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి :—డబ్బు ఏమాత్రం లేప్స్ కాలేదు. పైగా ఇంకా ఎక్కువ ఖర్చు కూడా అయినది.

శ్రీ జి. బాపనయ్య (నిడుమోలు) :—పావర్టీ కమ్ మెరిట్ బేసిస్ అంటే ఏమిటి ? ఎంతవరకు మెరిట్ చూస్తున్నారు ? పావర్టీ అంటె వెలజీతం ఎంత ఉండాలి ? సంవత్సరానికి ఎంత ఆదాయం ఉండాలో తెలవిస్తారా ?

శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి :—సంవత్సరానికి 1,500 రు. లు

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—మినిష్టర్ గారు 20,93,000 రు. పైన వచ్చిందని చెప్పారు. ఇది ఫిక్సెడ్ ఎమౌంటా ? లేక అది ఇంకా పెరగటానికి అవకాశం ఉన్నదా ? డబ్బు తక్కువగా ఉన్నదని చెప్పి. 500 రు. పైన ఆదాయం వచ్చే వారికి ఇవ్వటానికి వీల్లేదని చెప్పారు. ఒకప్రక్క 1500 రు. ఆదాయం వచ్చేవారికి ఇవ్వవచ్చునని చెప్పి, రెండవప్రక్క 500 రు. లకు లిమిట్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది ?

శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి :—20 లక్షలు కేటాయించినారు. ఇది ఫిక్సెడ్‌గా కాదు. అదనంగా ఖర్చుపెడితే, కేంద్రప్రభుత్వం అదనంగా కూడ ఇస్తుంది షెడ్యూల్డుకాస్టువారు ఖర్చుపెట్టారు. అదనంగాకూడ ఇచ్చిందని మనవి చేస్తున్నాను. ఎకనమిక్ క్రయిటీరియాబట్టి ఇది ఇవ్వాలని ఇది ఫిక్సు చేసుకొన్నారు. కాబట్టి మోడిఫై చేయటానికి మరి ఏ అవకాశము లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. కె. నారాయణరెడ్డి :—500 రు లోపు ఆదాయం ఉన్నవారికి ఇచ్చారు. అట్లాగాక 1500 రు.లోపు ఆదాయం ఉన్నవారందరికి ప్రభుత్వం స్కాలర్‌షిప్సుఇచ్చి, యీ గవర్నమెంట్ సెంట్రల్ గవర్నమెంట్‌కు వ్రాస్తే, వారు డబ్బు అదనంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా ? దాని విషయం ఏమి ఆలోచన చేశారు ?

శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి :— ప్రస్తుతం ఏమీ ఆలోచించలేదు.

శ్రీ ఎస్. ఆర్. దాట్ల (అత్తిలి) : అదనంగా ఎంత ఇవ్వగలరో చెప్పగలరా ?

పనివుంది. కాబట్టి వేస్తున్నామని ఆనాడు చెప్పారు. ఈదినం ఇన్ని పన్నులువేసి ఇంత భారం ప్రజలపైమోపి క్రొత్త ఈ చట్టాన్ని తెచ్చి కాలువలన్నీ మీరే త్రవ్వుకోండి, acquire చేసుకోవలసిన భూములకు మీరే ధర చెల్లించుకోండి, వంతెన కట్టుకోవాలంటే మీరే కట్టుకోండి, వంతెన రోడ్డును మీరే మరమ్మతు చేసుకోండి, మీరే వాటికి బాధ్యులు, ప్రభుత్వంకాదు, ఖర్చులు మీరే భరించుకోవాలని ప్రభుత్వం ఈనాడు చట్టం తెస్తున్నదంటే దానిని taxation measure -గా అనాలి కాని ఏదో సర్వోదయ సిద్ధాంతంపై ఆధారపడిన మరొకరకమైన చట్టం అని చెప్పడానికి వీలులేదు. పేర్లు మార్చినంత మాత్రంచేత వాస్తవాన్ని మార్చడానికి సాధ్యమా? పులి పిల్లివేషము వేసుకుంటే పులిని పిల్లి అనడానికి సాధ్యమవుతుందా? చట్టానికి క్రొత్త పేరు పెట్టినంత మాత్రంచేత రైతులపై వేస్తున్న క్రొత్త పన్నులుగా కాక మరొకరకంగా ఎట్లా అర్థంచేసుకోవాలని మంత్రిగారిని అడుగుతున్నాను. Minutes of dissent లో కొన్ని విషయాలు చెప్పారు. అందులో ఒక్కవిషయం చెప్పారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నొక్కదానిని తీసుకుని చూస్తే క్రొత్తగా ఈ చట్టాన్ని పాస్ చేయడంవల్ల రైతులు ఇపుడు చెల్లిస్తున్న భూమిశిస్తుకాక చెల్లించబోయే అదనపు భూమిశిస్తుకాక, చెల్లింపబోతున్న betterment levy కాక అదనంగా పెట్టవలసిన ఖర్చు దాదాపు 12 కోట్లు ఉంటుందని ఒక అంచనా. ఇది ఆశ్చర్యకరమైన సంఘటన. రైతులవద్దనుంచి ప్రాజెక్టు కడుతున్నాము కాబట్టి మీకు నీళ్ళు సప్లై చేస్తున్నాము కాబట్టి పన్ను ఇవ్వండి; భూములకు ధరలు పెరుగుతున్నాయి కాబట్టి betterment levy ఇవ్వండి అనిచెప్పి ఈ దినం ప్రాజెక్టుమాత్రం కడతాము, తలకాయ కట్టాము, కాళ్ళు చేతులు మీరే నిర్మించుకోవాలి. లేకపోతే మేముచేయము అంటే కాళ్ళు చేతులులేనిదే తలకాయ నడుస్తుందా, నీళ్ళు పోకపోతే ఏమిచేస్తారు? అందుచేత ప్రభుత్వం ఈచట్టం తీసుకువచ్చి రైతులపై మరొక భారంగా వేయడానికి ప్రయత్నం చేయడం సహించరాని విషయం అని అనుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ చట్టంలో చాలా ఊహించరాని విషయంవుంది. ఒక విషయం చదువుతాను.

The cost of acquiring the land including the cost of the special staff, if any, employed for the purpose will have to be paid for by the peasant.

The cost of the works, if any, to be constructed for the passage across the water-course, of water or drainage

which the water-course may intercept and for providing suitable means of communication across it, wherever necessary, should be paid for by the peasant and not the Government, and also such other costs as may be prescribed, naturally, by the Government. ఇది ఒక omnibus clause దీనిని తీసుకువచ్చి రైతులమీద పెడుతున్నారంటే ప్రభుత్వంయొక్క బాధ్యత ఏమిటని అడుగుతున్నాను. వారికి బాధ్యత లేకుండా చేసుకొనడానికి ప్రతి ఒకటీ రైతుల మీదనే త్రోసివేయడానికి రైతులే దీనికి బాధ్యులని చెప్పడానికి ప్రభుత్వం తన కున్నటువంటి అధికారాన్ని దుర్వినియోగం చేసి ఈ చట్టాన్ని తెచ్చి సభ్య పెడుతున్న ప్పుడు అది సహించరాని విషయమ నేటటువంటిది మనం గమనంలో ఉంచుకోవాలి. రెండవసంగతి ఉంది మనం ప్రాజెక్టులు కడుతున్నది ఎక్కడ? ఇంతవరకు కరువుతో బాధపడుతున్న ప్రదేశాలలో మనం ప్రాజెక్టులు కడుతున్నది ఎందుకు? ఆ ప్రాంతంలో ఉన్న రైతులు ఈనాడున్న ఆదాయాన్నిబట్టి అప్పులపాలై పోతున్నారు అని వారు ఏమాత్రం మానవులుగా జీవించే వీలులేని పతనావస్థలో పడుతున్నారని వారిని ఉద్ధరించటానికి ప్రాజెక్టులుకట్టి నీరు సప్లయి చేయాలని చూస్తున్నాం. సప్లయిచేసిన తరువాత ఆ భూములను సేద్యపు భూములుగా తయారు చేసుకొనడానికి ఎంత ఖర్చవుతుంది ఎన్ని సంవత్సరాలు పడుతుందో యీ మంత్రిమండలికి తెలియనిది కాదు, మేముకూడా రైతులం అని చెప్పకొంటూ ఉంటారుకదా: ప్రాజెక్టు కట్టిన తరువాత తన భూములను లేని భూములుగా తయారుచేసుకొనడానికి అయ్యే ఖర్చులు భరించుకోవడం ప్రభుత్వానికి betterment levy చెల్లించడమేకాక నీటితీరువ చెల్లించడమేకాక ప్రభుత్వానికి ఇదికూడా చెల్లించాలంటే ప్రభుత్వానికి ఒక వార్నింగు ఇవ్వదలచుకున్నాను. ఆహార సమస్యను పరిష్కారం చేయాలేరు. రైతు ఇంత ఖర్చుపెట్టిన తరువాత భూమిని దున్నువానికి కావలసిన పరికరాలకుగాని ఆ భూమికి వేయవలసిన ఎరువులకు ఆవసరమైన ధనాన్ని ఎక్కడనుంచి సేకరిస్తాడు. నీళ్ళుయిచ్చినంతమాత్రాన పంటలు ఉవంతటవే పండుతాయా? ప్రధానమైన ధనం రైతుచేతిలో ఉంటేనేగాని రైతు తన భూమిని సక్రమమైన సేద్యానికి తీసుకురావడం అసాధ్యమైన పరిస్థితిలో ఉంది. ప్రభుత్వం గవర్నమెంటు రిపోర్టు తీసుకుంటే రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా రిపోర్టు తీసుకుంటే ఈ పది పదిహేను సంవత్సరాల కాలంలో 80% రైతాంగం అప్పుల బాధలు పెరుగుతున్నాయిగాని తరగడంలేదని రిపోర్టు చూస్తుంటాము. 15% తప్ప మిగతవారికి ప్రభుత్వం యిస్తున్న అప్పుల సౌకర్యములు ఇతర సౌకర్యములు అందడం లేదనేటటువంటి విషయం ప్రభుత్వానికి తెలియదా? అయినప్పటికీ ఈ భారాన్ని

క్రొత్తగా మోసి రైతులందరిని మరింత అప్పులపాలు చేస్తూ ప్రభుత్వం ఏ రూపంలో వ్యవసాయదారులకు సహాయపడదలచుకున్నదో అనే విషయం ప్రభుత్వం ఎట్లా గుర్తిస్తుందో నాకు తెలియకుండా ఉన్నది ఒకటిమాత్రం కనిపిస్తున్నది. మన మంత్రులందరికి తిరుపతి దేవుడు చాలాయిష్టం. ఎప్పుడూ తిరుపతికొండకు పోతూవుంటారు. తిరుపతి దేవునికి ఒక సాంప్రదాయం ఉంది. ఆ దేవులవారు ఎవరికీ ఆశీర్వాదం యివ్వడానికి ముందు ఉన్నదింతా కాజేస్తారు. జేబులో మిగుల్చుకుని ఇంటికి రాకూడదట. ఒక నయాపైసైనా ఇంటికి వచ్చినప్పటికి జేబులో ఉన్నప్పటికి ఆ దేవులవారికి కోపం వస్తుందట. ఈనాడు మన మంత్రిమండలి రైతాంగానికి చేయదలచుకున్న కార్యక్రమం ఏమిటి? రైతుల చేతులలో పొరపాటున ఒక నయాపైసా అయినా మిగిలివుంటే ఊడగొడతాం ఏదో ఒకరూపంలో అనే పద్ధతిగాక ఇదేమిపద్ధతి అని అడుగుతున్నాను. ఇది చాలా రైతులకు ద్రోహంచేసే చట్టం ఎంతో తొందరపడి సెలెక్టు కమిటీలో ఒకరోజుపెట్టి దానిని ఇక్కడకు తీసుకువచ్చి పెట్టడం ఇది ఒక దుష్ట సాంప్రదాయం. దీనిని అసెంబ్లీ ఈ విధముగా allow చేయడం సక్రమమైన పద్ధతికాదని చెప్పదలచుకున్నాను. అసలు ప్రభుత్వానికి ఎంత అధికారం కావాలని కోరుతున్నారంటే ఇంతవరకు ప్రభుత్వం construct చేసిన canals ఎక్కడ ఉన్నాయో ఒక లిస్టుకూడా యివ్వలేదు. ఎక్కడయినా ప్రభుత్వం ఏప్రిలు 1963 తరువాత ఏలాంటి water courses గాని drainage గాని water courses కి అవసరమైన వంతెనలుగాని ఏవయినా construction చేసివుంటే after April 1963 మదింపుచేసి ఖర్చయినదని చూపించి అక్కడవున్న రైతాంగంనుంచి వసూలు చేయడానికి హక్కు ప్రభుత్వానికి కావాలని కోరుతున్నారు. డేటు ప్రభుత్వం పెట్టినప్పుడు వారి మనస్సులో ఏవో కొన్ని చేసినవి ఉండాలికదా. వేటిమీద వేయదలచుకున్నారు. ఎంత ఇదనంగా tax వేయదలచుకున్నారు అనేటటువంటి సమాచారాన్ని అయినా కనీసం ఈ చర్చల సందర్భంలో ప్రభుత్వం ఈ అసెంబ్లీముందు ఎందుకు పెట్టలేదు. ఇలాంటివి చర్చించడానికి వీలులేని పద్ధతిలో సెలెక్టు కమిటీని ఎందుకు వేశారు. సెలెక్టు కమిటీని అంత తొందర ఎందుకు పెట్టాలి? నాలుగురోజులు ఆలస్యం అయినాసరే సెలెక్టు కమిటీ వచ్చే సెషనులో మీటుచేసి జాగ్రత్తగా చట్టాన్ని పరిశీలనచేసి ఆ తరువాత అసెంబ్లీకి తేకూడదా? ఇప్పుడే తీసుకురాకపోతే ఏదయినా ప్రమాదంవుందా? ఒక volcono burst కాబోతున్నదా? ఏదయినా బ్రహ్మాండమైన వరదవస్తుందా? ఏమిటి? ఎందుకు తొందరపాటుకు కారణం ఈ చట్టాన్ని త్వరగా అమలు జరపకపోతే దీనిని hurry చేయకపోతే రైతాంగానికి కోపంవచ్చి రైతాంగం తిరిగి ఏ విధమైన ఆందోళన లేవదీస్తుందో కాబట్టి దీనిని తొందరపాటుతో యిప్పుడే పూర్తిచేయాలని ప్రభుత్వం

తీసుకున్నటువంటి నిర్లక్ష్యవైఖరి రైతాంగానికి సంబంధించినంతవరకు నిర్దాక్షిణ్య వైఖరి తప్ప మరొకటి కాదని అనుకుంటున్నాను. ఇది చాలా ప్రమాదకరమైనది. అసెంబ్లీలో ఒక బ్రహ్మాండమైన మెజారిటీ ఉందికదా అని యిష్టం వచ్చిన రీతిని ఇలాంటి చట్టాలు పాసు చేయవచ్చునుగాక నేను ఈ అసెంబ్లీ floor మీదనుంచి రైతాంగానికి ఒక విజ్ఞప్తి చేయదలచుకున్నాను. ప్రతిపక్షంలోవుండి ఎన్ని సలహాలు యిచ్చినా ప్రభుత్వం నిర్దాక్షిణ్యముగా తోసిపారేసి మంచి పెద్దలను ప్రభుత్వం లెక్క చేయకుండా చట్టం పాసు చేయదలచుకుంది కాబట్టి అసెంబ్లీలో మేము చేయగలిగిన కర్తవ్యం నాకు తోచ లేదు. రైతాంగమే దీనిని జాగ్రత్తగా పరిశీలించి ఇలాంటి చట్టాలకు వ్యతిరేకమయిన ఆందోళన పెద్దఎత్తున ఆంధ్రదేశంలో లేవగొడితేతప్ప ప్రభుత్వం నిన్న పాసుచేసిన సెటిల్మెంటు లెవీగాని ఇదికూడా అడిగాను 60 మంది రైతులు అంగీకరిస్తే అని అయినా పెట్టండి అంటే sixty per cent of the peasants కాదట sixty percent of the land అంగీకరించాలట. ఆ land కి నోరా వాయా. ఆ land వచ్చి చెబుతుందా నేను అంగీకరిస్తున్నానని? Sixty per cent of the land may be concentrated in ten per cent of the peasants who are landlords అనిచెబితే landlords ప్రభుత్వం కాబట్టి మావాళ్ళు ఒప్పుకుంటే చాలు రైతాంగం ఎందుకు ఒప్పుకోవాలనే అభిప్రాయంతో ఉన్నటువంటి ప్రభుత్వం నిన్న ఆచట్టం ఈనాడు ఈ చట్టం తొందరపడి ఈ విధముగా అమలుపరిచే పద్ధతిని చూసి రైతాంగం చాలా ఆందోళన చెందవలసివుంది అని రైతులకు అర్థం అయినప్పుడు ప్రభుత్వం తప్పకుండా రైతులనుండి ఒక తీవ్రమైన ఆందోళనకు గురి కావలసివస్తుంది రైతాంగం ఆందోళనచేస్తే తప్ప ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలను నిలపదలచి నేను రైతాంగానికి ఈ floor నుంచి విజ్ఞప్తి చేయవలసిన అవసరముంది. నేను ప్రభుత్వానికి ఎంత విజ్ఞప్తిచేసినా జరుగబోయేది ఏమీలేదు. ఈ చట్టాన్ని అడుగడుగునా ప్రతిఘటించటానికి శాసనసభ్యులు ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి గారికి విజ్ఞప్తిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. గోవిందరావు :— అధ్యక్షా, ఈ బిల్లును ప్రభుత్వం ఇటీవలనే తీసుకొనిరావడం, ఒక రోజులోనే సెలక్టుకమిటీలోపెట్టి పూర్తిచేసి అసెంబ్లీముందుకు తీసుకొనిరావడం నిజంగా కొంచెం విడ్డూరంగావుంది. మొట్టమొదట వివిధ పార్టీల వారిని పిలిచి కొంతమందితో సంప్రదింపులు జరిపినమాట వాస్తవమే. కాని దీనియొక్క full implications అర్థం చేసుకొని దీనియొక్క సాధక బాధకాలను ఆలోచించుకొని సరియైన పద్ధతిలో దీనిని ప్రజలకు నష్టంలేని విధంగా ఇది పాసుచేసుకోనడం సవ్య

మైనది. అందుకని సెలక్టుకమిటీకి refer చేయాలని మొట్టమొదట నేనుందరము అడిగాము. అడిగితే ఎట్లాగైతేనేం, ఆఖరు నిముషములో సెలక్టుకమిటీని వేశాము అనడం మధ్యాహ్నం రెండు గంటలవరకు వుంటూ వుండగా నాలుగు గంటలకు సెలక్టుకమిటీని వేయడం ఒక గంట గంటన్నరలో పూర్తిచేయడం hush up చేసి hurry చేసి దీని implications సరియైన విధముగా ఆలోచించి చేయడానికి అవకాశం up లేకుండానే ఈబిల్లు యిక్కడికి తీసుకువచ్చి పాసుచేయబోతున్నారు. ఇవ్వాళ్ళ వివిధ రాష్ట్రాలలో water courses విషయంలో ఎంతవరకు రైతులపైన liability వుంది. మరవ్వాత్తుచేసుకుని construction maintenance ఏ విధముగా వుంది అనేవి study చేయకుండా తొందర పడడం ఎందుకు ? ఇంకా కొంత సమయం యివ్వడం మంచిదని గట్టిగానే అడిగాం సెలక్టుకమిటీలోకూడా. మంత్రిగారు అయితేనేమి, ఇతర అధికారులయితేనేమి చెప్పింది ఏమంటే నాగార్జున సాగర్ ప్రాజెక్టు award stage వరకు వచ్చింది. కాల్వలు, బోదెకాల్వలు త్రవ్వకానే విషయంలో, land acquire చేయడానికి, దానికి అవసరమైన డబ్బు వగైరా చూసినపుడు ప్లానింగు కమీషన్ వారు కొన్ని పద్ధతులు చెప్తున్నారని, దేశము మొత్తముపైన 100 ఎకరాలు limit పెట్టి, 100 ఎకరాలవరకు బోదెకాలువలు త్రవ్వకొనడము అనేది, excavation maintenance రెండూ రైతులపైనే ఈ భారమువుండాలని, ఆ విధముగా దేశవ్యాప్తముగా అవసరమైన estimates sanction చేస్తాము అని వారుచెప్పారు అని ఆకారణాలవల్ల ఇక్కడ మనము చేస్తేనేతప్ప లేకపోతే నాగార్జునసాగర్ ప్రాజెక్టుయొక్క progess కి ఆటంకము వస్తుందని తెలియ చేయడము జరిగింది. వారు యిచ్చిన భోగట్టా ప్రకారము చూసినపుడు ప్లానింగు కమీషన్ చెప్పిన ప్రకారము అన్ని రాష్ట్రాలలో limits అనేది fix చేశారా ? ఇదేరకమైన చట్టాలు తీసుకొని వచ్చారా అని అడిగినపుడు కొద్ది రాష్ట్రాలలో మాత్రమే తీసుకొని వచ్చారని, మిగులిన రాష్ట్రాలలో ఇంకా తీసుకొని రాలేదని వారు చెప్పారు. అదే విధముగా last survey number వరకు కూడ మైసూరు రాష్ట్రములో గవర్నమెంట్ పూచీపడుతుందని వారిచ్చిన రిపోర్టులనుబట్టి అర్థమైనది. మిగతా రాష్ట్రాలలో చేయనపుడు అంత ఖంగారుగా మనము చేయువలసిన అవసరము ఏమివుంది. 2, 3 నెలలు time తీసుకొని నవంబరు మీటింగులో తీసుకొనవచ్చును కదా అని చెప్పాము. ఏదో విధముగా యీ సెషనులోనే ఒక్కరోజులోనే pass చేయక తప్పదు అనే పద్ధతిలో ప్రభుత్వమువారు దీనిని ప్రవేశపెట్టారు. ఇంతకు ముందు 25 ఎకరాలవరకు excavation, land acquisition కి అయ్యేఖర్చు ప్రభుత్వమే భరిస్తూవుంది. దానికిబదులు 100 ఎకరాలవరకు land acquisitionకి

చెల్లించవలసిన నష్టపరిహారము రైతులే చెల్లించుకోవలసి వస్తున్నది. ఇది చిన్న విషయమేకదా పెద్ద విషయము ఏమివుంది. అనేకచోట్ల ప్రభుత్వము చేయనపుడు రైతులు చేసుకొనడములేదా! అందుచేత ఆ liability ని రైతులపైన పెడితే తప్పు ఏమివుంది అనే పద్ధతిలో చెబుతున్నారు. ప్రభుత్వమువేసిన ఆదనపు శిస్తు చట్టము వల్లనే రైతులకు విపరీతమైన బాధకలుగుతోంది. పెద్ద ఆందోళన జరగడము మనకు తెలుసు. తరువాత advance betterment contribution అనేది తీసుకొని వచ్చారు. మైనరు ఇర్రిగేషన్ వర్క్సుకు కూడ లక్షన్నర నుంచి 15 లక్షల వరకు మొత్తము estimates ఏమయితేవున్నవో ఆ estimates లో మధ్యవున్న ఏ మైనరు ఇర్రిగేషన్ వర్క్సుకూడ ఇవాళ betterment levy పడుతోంది. ఈ పరిస్థితులన్నీ చూసినప్పుడు ఇది తప్పనిసరిగా additional taxation అవుతుందనె దానితో సందేహము లేదు. అవకాశము దొరికినపుడు మీ కాల్వలు మీరే త్రవ్వకోవాలి. ప్రాజెక్టుల ఖర్చులో మీ భాగము మీరు భరించాలి అని ప్రజలపైన అదనముగా పన్నులువేసి అన్నివైపులనుంచి ఇబ్బందులలో పెడితే రైతాంగము క్లిష్టమైన ఆర్థిక పరిస్థితులకు లోనవుతారు అనేదానిలో సందేహంలేదు. జమీందారీ ప్రాంతాలున్నవి. కొత్త ప్రాజెక్టులకోసమే అది అమలుజరుగుతోంది అనుకొన్నారేమో కాని ఇది existing delta systems కి గాని, చెరువులకుగాని, మడుగులకుగాని, అక్కడున్న చిన్న కాలువలు తీసుకోవలసినదే. చిన్నవి అయితేనేమి ? పెద్దవి అయితేనేమి మొత్తము మీద కొత్తగావచ్చే ప్రాజెక్టులకే కాకుండా existing systems కి ఈ చట్టము వర్తిస్తుంది. ఇటువంటి పరిస్థితులలో నిజానికి వెనుకబడ్డ ప్రాంతాలలో, ఎస్టేటు ప్రాంతాలలో regular irrigation సరియైన పద్ధతులలో జరగని ప్రాంతాలలో ఎలావుంది అనేది చూడవలసివుంది. శ్రీకాకుళం, విశాఖపట్టణము జిల్లాలలో కొన్ని river systems వున్నవి. రైతులు ఏదిచేయాలనేది స్పష్టముగా నిర్వచిస్తున్నారు. కాని గవర్నమెంటు లైబిలిటీ ఏమి అనేది స్పష్టముగా నిర్వచించలేదు. ప్రస్తుతము వున్న practice ఏమిటి ? 5 సంవత్సరాలకొకసారి ఎస్టేటు ప్రాంతాలలోని కాలువలకు మరమ్మత్తు జరుగుతున్నవి. అవికూడ కొన్నిజరుగుతున్నవి, కొన్ని జరగడము లేదు. జరుగని చోట్ల రైతులే చేసుకొంటున్నారు. పూర్వమునుంచి జమీందారులు మరమ్మత్తు చేస్తున్న కాల్వలుకూడ గత 15 సంవత్సరాలుగా ఈ transition stage లో P. W. D. hand over చేసుకొనడమా లేదా అనే stage లో మరమ్మత్తు చేయడములేదు. కొన్నిచోట్ల రైతులు చేసుకొంటే మరమ్మత్తు చేసుకొంటున్నారు. పండితే పండుతోంది లేకపోతేలేదు అనే పరిస్థితులలోవుంది. రైతుల liability చెబుతున్నారు. తప్పనిసరిగా మిగిలినవి అన్నీ ప్రభుత్వము చేసితీరుతుం

పనేది కన్పించడము లేదు. ఈ act లో పెట్టినా పెట్టక పోయినా అదనముగా పనులు చేసిన మొత్తము backward areasలో ప్రభుత్వము తన liability మేరకు అయినా చేయడములేదని చెప్పడము నాఉద్దేశ్యము. ఈసందర్భంలో దీనిని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరంవుంది. మీరు ఏకారణాలు చెప్పినప్పటికి తొందరపడి చేయవలసిన ప్రమాదము ఏమీలేదు. ఇతర రాష్ట్రాలన్నీ చేసివేసి మనము ఒక్కరమే మిగిలిపోతే ప్లానింగ్ కమీషన్ పాటరన్ (pattern) ప్రకారం మనము చేయడం లేదని అనుకోవచ్చు. అది ఏమీ లేదు. కొద్దిరాష్ట్రాలు మాత్రమే చేసినవి అంటున్నారు. అవికూడ పూర్తివివరాలు తెలియవు. ఇప్పుడైనా సరే వచ్చే మీటింగువరకు వాయిదావేసి, implications study చేసి pass చేయడము మంచిదిఅని మనవి చేస్తున్నాను.

శ్రీ యస్. ప్రసాదరావు :— అధ్యక్షా, ప్రభుత్వము చాల తెలివి తేటలతో ఒక బిల్లును తీసుకుని వచ్చినది. అసలు ఇటువంటి బిల్లు తీసుకవచ్చేదానికిబదులు ప్రభుత్వమేలేదనిపిస్తే కొంత గొడవ లేకుండా పోయేటట్లు వుంది. శాసనసభలో కాని, బయటకాని విమర్శలు వచ్చినపుడు కొన్ని ప్రాజక్టులు కడుతున్నాము. Irrigation potential ఏర్పడుతోంది. ఏర్పడిన 5, 10 సంవత్సరాల తరువాత సాగు కావడము లేదు. ఆయకట్టు అభివృద్ధి కావడము లేదు అని అటు రైతులు, ఇటు శాసన సభలో అన్ని వైపులనుంచి ఆందోళనవచ్చినపుడు ప్రభుత్వమే field channelsని త్రవ్విస్తుంది అని ఇంతవరకు చెబుతూ వచ్చారు. Irrigationకి అవకాశాలుకల్పిస్తామని వాగ్దానాలు చేస్తూవచ్చారు. కాని ఇప్పుడు ఆబాధ్యతకూడ ప్రభుత్వము తీసుకోదలచుకోలేదు అని ఈ బిల్లుద్వారా స్పష్టముగా చెప్పదలచుకొన్నది. అయితే ఎవరు ఈ బాధ్యత తీసుకోవాలి. రైతులే తీసుకోవాలి. రైతులే తీసుకొని చేసుకోగలరా లేదా అనేది కాకుండా ప్రభుత్వముమీద ఇటువంటి ప్రయత్నము ఇంక ముందు రాకుండా వుండేదానికి, వారి బాధ్యతను తప్పించుకొనేదానికి ఈ బిల్లు ద్వారా చెబుతున్నారు. ఇది ఏ ప్రభుత్వము చేయరాని పని. కాని మన ప్రభుత్వము స్పష్టముగా చేయదలచుకొన్నది. అప్పటికే రైతులు రుణభారముతో పన్నుల భారముతో క్రుంగిపోతున్న సందర్భములో మరొక రూపములో ఈ burden రైతాంగముపైన పెట్టడమనేది చాల అన్యాయము. నిజంగా ఇది రైతులకు తెలిస్తే ఎంత ఆందోళన చేస్తారో, ఎంత గందరగోళం చేస్తారో మనకు తెలుసు. 100 ఎకరాల బ్లాకులోపల జరిగే land acquisionకు కాని, కాలువలు త్రవ్వటం వగైరా కార్యక్రమాలకుగాని ఎంత అవుతుందనే అంచనా ఈనాటివరకు ప్రభుత్వంవద్ద లేదు. ఈ

బిల్లుద్వారా రైతుల మీద ఎంత భారం పడుతుందనేదికూడ లేదు. డిసెంట్ నోటులో నాగార్జునసాగర్ క్రింద ఎకరానికి 210 రూపాయల చొప్పున 12 కోట్ల రూపాయలు పడుతుందని విభిన్నాభిప్రాయాలు వెల్లడించిన సభ్యులద్వారా తెలుస్తున్నది. ఇక మిగిలిన ప్రాజెక్టులమీద, నాల్గవ ప్రణాళికలో, ఐదవ ప్రణాళికలో మనకు వచ్చే ప్రాజక్టులమీద, minor, major, medium ప్రాజక్టులమీద, చిన్న చిన్న కుంటలు చెరువులమీద ఎంతెంత పడుతుందో ఎవరికీ తెలియదు. ఎకరానికి 40 రూపాయలంటే చిన్న విషయం కాదు. మొట్ట మొదట వారికి ఫల సాయం రాక పోయినా, వారు అనుభవించకముందే ఈ డబ్బు చెల్లించవలసి స్తుంది. ప్రభుత్వం తన బాధ్యతను మరచిపోయి, ఫీల్డు ఛానల్స్ త్రవ్వకుండా వుండి ఆ త్రవ్వని కారణాన్ని తమపైకాకుండా రైతాంగంపై నెట్టాలని చూడడంతప్ప వాస్తవంలో ఈ ఇర్రిగేషన్ పొటెన్షియల్ ఉపయోగంలోనికి రాదు. రైతులెవరూ field channels త్రవ్వలేరు. త్రవ్వినా నిర్బంధంగా పన్నులు వసూలు చేయాలనుకొంటే భూములు అమ్ముకో వటంతప్ప వేరే మార్గం లేదు. రైతులు తమంతట తామే ముందుకువచ్చి చేస్తే మేము నిర్బంధం చేయటం లేదని చెప్పవచ్చు. కాని, దానిలో కారణం లేదు. దానిలో వున్న కారణం 'మేము చేయదలచుకోలేదు, చేయలేము. రైతులే చేసుకోవాలి అని చెబితే సరిపోయేది కేవలం field channels ఎందుకు, రైతులను ప్రాజెక్టులే కట్టు కోమని చెబితే సరిపోతుంది. ఇప్పుడు ప్రాజెక్టులు మేము కడతాం, ఇటువంటి కాల్వ లన్నీ మీరే త్రవ్వుకోండి అని ఇవాళ చెప్పినా రేపు నాల్గవ ప్రణాళిక, ఐదవ ప్రణాళిక దాటేసరికి మాకు యింకా బాధ్యతలు పెరిగాయి, కాబట్టి ప్రాజెక్టులు మీరే కట్టు కోండి అనికూడా చెప్పవచ్చు. ఇప్పుడున్నదల్లా ఏమిటంటే ప్రభుత్వం చేయలేని దానిని ఈ రూపంలో రైతాంగంమీద నెట్టటం, మళ్ళీ రైతాంగం దగ్గరనుండి అనేక రూపాల్లో పన్ను వేయటం— ఇది న్యాయం కాదు. ప్రస్తుత గ్రామీణ ఆర్థిక విధానంలో ప్రజలు ఇటువంటి భారాన్ని మోసే పరిస్థితులలో లేరు. ప్రభుత్వం ఎన్ని చేస్తున్నామని చెప్పినా వ్యవసాయోత్పత్తి పడిపోతున్నదని మనకు తెలుసు. రైతులకు ఋణభారం పెరుగుతున్నది, పన్నులు పెరుగుతున్నాయి. అవిగాక ఇప్పుడిది అదనంగా వేస్తే దానిని వారు భరించే పరిస్థితిలో లేరు. పైగా 100 ఎకరాలలోపు వున్నచోటల్లా రైతులే field channels త్రవ్వుకోవాలి. ఇదివరకు తెలంగాణాలో ఈ చట్టం అమలు జరిగిందో లేదో నాకు తెలియదు. చట్టం వున్నా అమలు జరిగిందని నేను అనుకోను. ఇప్పుడు ఆంధ్ర, తెలంగాణా అని కాకుండా మొత్తం రాష్ట్రంలో ఈ విధానం ప్రవేశపెట్టటంవల్ల 3, 4 లక్షల ఎకరాల irrigation potential waste అవుతుంది. యింకా భూమి సాగులోనికి రాకుండా పోతుంది.

రైతులు తమ పనులు తాము చేసుకోలేదు. మొట్టమొదట బిల్లు తీసుకువచ్చినప్పుడు statement of objects and reasonsలో చెప్పిన విషయం, ఇప్పుడు చెప్పింది వేరు statements of objects and reasonsలో యీ విధంగా వున్నది—

"It is observed that even after the complection of irrigation projects at enormous costs, utilisation of irrigation potential is slow and that unless the Government ensure the acquisition and excavation of land needed for water courses, the development of ayacut under the projects will be adversely affected..."

అందువల్ల ప్రభుత్వమే ఆ బాధ్యత తీసికోంటేతప్ప ఈ పనులు జరగవు, ఈ irrigation potential ఉపయోగంలోకి రాదు. కాని ప్రభుత్వం ఆ బాధ్యతను తీసికోకుండా రైతులమీద పెట్టుతున్నది. ప్రభుత్వమే ఆ బాధ్యత వహాయలేకపోతే రైతాంగం ఎట్లా మోస్తుందో అర్థం కాకుండా వుంది. దానిపై ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లె) :—అధ్యక్షా, ఈనాడు మన దేశాన్ని పరిపాలిస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమో, లేక కేంద్ర ప్రభుత్వమో లేక ప్లానింగ్ కమీషనో అర్థం కావటం లేదు. Planning Commission చెప్తే ఏ పని అయినా జరుగుతుంది లేకపోతే లేదు. Planning Commission చెబితేనే, కూలికాని ఈ దేశంలో నీరు త్రాగాలి, తిండి తినాలి లేకపోతే వీలులేదు. ఇలాంటి పరిస్థితులలో ఈ మంత్రులు, మంత్రివర్గం, కేంద్ర ప్రభుత్వంతో సహా ప్లానింగ్ కమీషన్‌కు ఒక తోకలాగా పని చేస్తున్నాయి. ఇక Planning Commission పూర్తిగా రైతాంగానికి వ్యతిరేకధోరణి అనుసరిస్తున్నది. అందువల్ల Planning Commission రద్దు అయితేనేతప్ప రైతాంగానికి మేలు కలుగదు. ఈనాడు ఇంత త్వరగా Select Committeeకి పంపి, ఇంత త్వరగా ఎందుకు పాస్ చేస్తున్నారంటే దానికి మంత్రిగారు సమాధానం చెప్పవచ్చు. ఈ పద్ధతి అంగీకరించకపోతే ప్లానింగ్ కమీషన్ మనకు డబ్బు ఇవ్వటానికి అంగీకరించదు అని. నాగార్జున సాగర్ ప్రాజెక్టుక్రింద 30 లక్షల ఎకరాలు సాగులోనికి రావటానికి 120 కోట్లు ఖర్చు అవుతుందని ఆనాడు లెక్కలు వేశారు. దానికి త్వరగా డబ్బు ఇచ్చారా అంటే లేదు. Planning Commission త్వరగా డబ్బు ఇవ్వటానికి అంగీకరించకపోవటంవల్ల ఈనాడు దానిపై ఎన్నో కోట్లు ఖర్చు పెట్టవలసి వస్తున్నది.

అయినా అది ఇంతవరకు పూర్తి కాలేదు. కాలువలు పూర్తి కాలేదు, కాలువల పని సగంకూడా కాలేదు. అంతా మొత్తం పూర్తి అయ్యేటప్పటికి ఎన్ని కోట్లు ఎక్కువ పడుతుందో తెలియదు. ఎలాగ Planning Commission చేసినటువంటి మిస్టేకువలన Planning Commission మనకు త్వరగా డబ్బు ఇవ్వక పోవడంవలన Planning Commission 4, 5 ఏండ్లవరకు ఎంత వడ్డీ మనం తెచ్చుకునేటటువంటి ఋణంమీద చెల్లించాలో నిర్ణయించక పోవడంవలన కలిగినటువంటి ఫలితం ఏమిటి ? 120 కోట్ల రూపాయలు పడుతుందో 170 పడుతుందో 200 కోట్ల రూపాయలు పడుతుందో మనకు తెలియదు. ఇలాగు Planning Commission చేసినటువంటి తప్పుకు అపరాధాన్ని మనం చెల్లించవలసి వస్తున్నది, ఈ రైతాంగం అంతాకూడాను. అందువల్లనే ఈ విధంగా జరుగుతున్నది. Betterment levy ద్వారా 120 కోట్ల రూపాయలకుకూడాను రైతులు 60 కోట్ల రూపాయలు చెల్లించమని చెబుతున్నది. ఇది చాల కొత్త పద్ధతి. ఫీసీ వెయ్యమని అనుకున్నారు. 60 కోట్ల రూపాయలు చెల్లించడానికి నాగార్జున సాగర్ ప్రాజక్టుక్రింద 60 కోట్లు చెల్లించేదానికి ప్రజలు ఒప్పుకున్నారు. పైగా ఈ 12 కోట్ల రూపాయలు మరల చెల్లించమంటున్నారు. అంతకంటే రైతులనే నాగార్జునసాగర్ కట్టుకోమని అంటే బాగుండేది. వారే తప్పనిసరిగా ఏదో కార్పొరేషన్ పెట్టుకుని, ఇంజనీర్సునంతా పెట్టుకుని, 2 ఏండ్లు ముందుగానే వారే కట్టుకొని ఉండేవారు సక్రమంగా. అలాగ అయి ఉన్నట్లయితే 12 కోట్ల రూపాయలులో మిగిలిపోయేది. తరతరాలు వారికి ఈ ప్రభుత్వానికి ఒక దమ్మిడీకూడ శిస్తు తీరువశిస్తు చెల్లించవలసిన అవసరం ఉండేది కాదు. ఈవిధంగా ఉన్నది పరిస్థితి. అందువల్ల మీరు ప్రాజక్టులు ఎందుకు కట్టేది మీరు రైతులకే వదిలేయండి; రైతులే కట్టుకుంటారు. ఇంతకంటే అన్యాయం మరొకటి ఉన్నదా ? అందువలననే దీనిని ఎదిరించవలసి వస్తున్నది. కాబట్టి Planning Commissionను రద్దు చేసేదానికి మనం ఆందోళన చేయాలి. అందువల్ల నేను చెబుతున్న దేమంటే ఈ రైతాంగం వ్యతిరేక ధోరణి కంతాకూడాను వారే కారణంగా ఉన్నారు. West Germanyలో Erheard Finance Minister అయినతరువాత Chansalar of the Exchequer అయినతరువాత Hitler గారు ఉంచినటువంటి Planning Commissionను రద్దుచేసిన తరువాతనే ఆ దేశాన్ని బాగుచేయగలిగినారు. ఆ దేశం ఇప్పుడు అన్ని దేశాలకంటె ఎక్కువగా అభివృద్ధిలో ఉంది. ఆదేశం నాశనం అయినంతగా ఏ దేశం నాశనం కాలేదు. అయినప్పటికి ఈనాడు అది ఎంతో అభివృద్ధికి వచ్చినది. అలాగే రైతాంగ వ్యతిరేకమైనటువంటి ఈ Planning Commissionను రద్దుచేసేదానికి మన రాష్ట్ర

ప్రభుత్వమే కాకుండాను ప్రజలందరుకూడాను ఆందోళన చేయాలి. దానితోపాటు ప్రజలందరుకూడాను మన ప్రభుత్వంమీద ఆందోళన తీసుకుని రావాలి. రెండవది ఏమిటంటే మన ప్రభుత్వం ఒక సూత్రాన్ని మొదటినుంచి అనుసరిస్తూ ఉన్నది. ఏదైనా Integrated Act కనుక తెచ్చేటట్లయితే తెలంగాణాలో ఎక్కడో పది రూపాయల శిస్తు ఉంది, ఆంధ్రలో రు. 15ల శిస్తు ఉన్నది అనుకోండి; దానిమీద అయినా సరే రెంటిని ఏకం చేస్తున్నాము కాబట్టి రు. 10లు, రు. 15లు చేయాలనే సూత్రాన్ని అనుసరిస్తూ ఉన్నారు. అలాగే ఆంధ్రలో తక్కువ ఉంటే తెలంగాణాలో ఎక్కువగా ఉన్నట్లయితే తెలంగాణాలో ఎక్కువగా ఉన్నది కాబట్టి ఆ పన్నునే మరల వేస్తామని చెబుతున్నది. అలాగే ఇప్పుడు ఏమంటున్నారంటే ఎక్కడో ఏ రాష్ట్రంలోనో 100 ఎకరాల స్లాబు ఒకటి ఉన్నదట. కాబట్టి ఆ వంద ఎకరాల స్లాబు మనకుకూడ రావాలట. దానికోసం అవి చెప్పి మంత్రుల కాళ్ళ రెన్ను పెడితే ఒప్పుకోని వచ్చారట. ఎవరి అనుమతితో ఒప్పుకొనివచ్చారు అది అంతా కూడాను. Mysoreలో last survey number వరకు ప్రభుత్వమే ఛానల్సు కంతా తవ్వుతున్నది. దానిని ఎందుకు అంగీకరించడములేదు మన ప్రభుత్వం. అదే నేను అడిగేది. కాబట్టి ఈ సూత్రాన్ని తప్పనిసరిగా మేము వ్యతిరేకించివలసి వస్తున్నది. ఎప్పుడూ రైతుకు disadvantageousగానే గవర్నమెంటు తమ నిర్ణయాలు చేస్తూ ఉంటారు. ఎక్కడో ఒక ఉదాహరణ తెచ్చి అలాగే మనం చేయాలని చెప్పి ఈ బరువును అంతాకూడ రైతులమీదే వేయాలని అనుకుంటున్నారు. ఇలాగ తమమీద ఉన్నటువంటి responsibilityని అంతాకూడాను రైతులమీద దించాలనుకుంటున్నారు. ఎందుకోసం ఇలాగ వస్తున్నది. మరొకసారి Planning Commissionకు refer చేయవలసి వస్తున్నందువల్ల, ఈ Planning Commission ఒక ఆర్థిక సూత్రాన్ని రూపొందించింది. ఆ ఆర్థికసూత్రం ఏమిటి? ఈ inflationవల్ల డబ్బు అంతాకూడాను ఎక్కువగా వస్తూ ఉన్నది. అందువల్లను direct taxes వేసిగాని, indirect taxes వేసిగాని వారిదగ్గరనుండి డబ్బుకనుక తీసివేయకపోతే చాల కష్టం అని చెప్పి. అందువల్ల ఇలాంటివి అంతాకూడాను చేస్తూ ఉన్నారు. ఇలాగ రైతులదగ్గర రైతులకు వస్తున్నటువంటి ఆదాయంకంటె వారు కట్టవలసినటువంటి ఖర్చు ఎక్కువగా ఉన్నదనే విషయాన్ని Planning Commission అంగీకరించదు. మన మంత్రులు అంగీకరించరు. ఎవరూ అంగీకరించరు. ఎందువల్లనంటె Planning Commission వారుఅనే బ్రాహ్మణోత్తముడు చెప్పినటువంటి నేరం వారికి తుది నిర్ణయం. అందువల్ల వారు దానిని తప్పలేకుండా ఉన్నారు. అందువల్లనే దానిని వీరు అనుసరిస్తూ ఉన్నారు. ఇలాగే

ఖర్చు ఎక్కువఅవుతున్నదని నేనుచెబుతున్నాను. కాదని మంత్రిగారిని చెప్పమనండి. వాళ్ళే, కేంద్రప్రభుత్వమే సర్వే చేయించినది. ఈ నాడు రైతులయొక్క ఉప్పులు ఎక్కువ అయిపోతూ ఉన్నాయి. రైతులదగ్గర డబ్బులేక పోయేటట్లయితే ఆహారోత్పత్తి ఎలాగ జరుగుతుంది. ఈనాడు Planning Commission ఏ పద్ధతిని అనుసరిస్తోందో, మన మంత్రులందరు ఏ పద్ధతిని అనుసరిస్తున్నారో ఏ విధానాన్ని అనుసరిస్తున్నారో దానివలన రైతులదగ్గర ఉండేటటువంటి డబ్బుఅంతా లేకుండా పోయి తక్కువ పంటలు వచ్చేటట్లయితే ధరలు ఎక్కువగా ఉవుతాయి. ధర ఎక్కువ అయినప్పుడు దానిని తగ్గించడానికి మరల కంట్రోలు తేవాలంటున్నారు. ఇదంతా దీనిని Planning Commission ఒక సాలిగూడులాగ అల్లుతూ ఉన్నది. దీనిలో రైతాంగం అనే ఈగలంతా దోమలంతాకూడ పడిపోవలసి వస్తుంది. ఈ పరిస్థితి కలిగిస్తూ ఉన్నది. కాబట్టి ఇది తప్పు. Planning Commission చెప్పినంత మాత్రాన ఇలాగు రైతులమీద వేయడం తప్పనిచెప్పి మేము మనవిచేస్తున్నాము. అందువలన ఈ బిల్లును withdraw చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, మనప్లానింగ్ లో అంతాకూడా ప్రజలకు సౌకర్యం చేస్తున్నా అందువల్ల పన్ను ఇవ్వమని పన్ను అడుగుతున్నాము. ఇప్పుడు ఇది వచ్చేటప్పటికల్లా మరొకపన్ను ఏమి వేస్తున్నారంటే బెటర్మెంటు విషయం అదనంగా నూటికి 10 లెక్కవేస్తే 120 కోట్ల రూపాయలు నాగార్జునసాగర్ ప్రాజెక్టుఅవుతుంది. దానికి ఏమున్నా యీ field channels కు అంతా అయ్యేసరికి 12 కోట్ల రూపాయలవరకు అవుతుందని అంచనాలు కడుతున్నాము. లేక బాగా కొంచెం అటూ ఇటూగా లెక్కవేసుకుంటేకూడ 10% పన్ను పరోక్ష రూపంలో వేస్తున్నారు. అయితే దానికి ఒకమాటచెప్పారు. పన్ను తెలంగాణాలో ఇదివరకే ఇట్లాంటి ఆక్టు వున్నది. తెలంగాణాలో వున్నదానికిన్నీ దీనికిన్నీ చాలా తేడావున్నది ఆంధ్రలో వున్నదానిని ఇదివరకు లెక్కవేసుకున్నపుడు ప్రభుత్వం కూడాను మేము తీసుకుంటామని అభిప్రాయ పడ్డాము అన్నారు. కాని దీని చరిత్ర కనుక ఆలోచించినట్లయితే ఇది Planning Commission కు స్వయంగా వచ్చినటువంటి ఆలోచనకాదు. Madras area లో ఉన్నటువంటి కొనిచోట్ల చిన్నవి 25 ఎకరాలలోగా ఉన్నవాటిని చేసుకొనేదానిని జ్ఞాపకం చేసుకొని దానిని టి. టి. కృష్ణమాచారిగారు accounts లో adjustment కావడానికి వీలుగా వుంటుందని Planning Commission దగ్గరకు తీసుకొని పోయినారు. ఇప్పటికి

fourth plan committee reports 6 వచ్చినాయి. 6 వాటి మీదవచ్చినాయి అంటే మద్రాస్, కేరళ, ఆంధ్ర, మహారాష్ట్ర, పంజాబు అనుకుంటాను. వీళ్ళందరుకూడా ఆలోచించినప్పుడు ఈ చిన్న చిన్నవాళ్ళు చేసుకుంటే — బోదె కాల్వలు ఉంటారు — బోదె కాల్వలు వారు చేసుకుంటే బాగావుంటుందని అక్కడ నుంచి రాగానే వెంటనే ready made గా Planning Commission కు ఆలోచన తోచింది — ఏమున్నా మనం పన్ను తగ్గించేవేద్దాము — పన్నుగా చెప్పకుండా చేసుకుంటే బాగావుంటుందని. మీరు water ను ఇచ్చేటటువంటి బాధ్యతను వహిస్తున్నప్పుడు water ను అందించవలసినటువంటి బాధ్యతలేదా అని చెప్పినా question అని కాలువలో ఉన్నటువంటిది మేము చూస్తాము — నూరు ఎకరాల వరకు ఆంధ్ర ప్రదేశ్‌లో ఇస్తారు నీరు — ఇక్కడ ఏమున్నా 25 ఎకరాలవరకు ఉన్నాను. 25 ఎకరాలకు కావలసినటువంటి దానిలో వీళ్ళు చేసుకోవాలని ఇదివరకు వున్నది. అయితే దానికి దీనికి తేడా ఏమిటంటే ఇదివరకు వాళ్ళు చేసుకుంటే ఇస్తామన్నాను - వాళ్ళు చేసుకుంటారు లేక పోతే లేదు. ఇప్పుడు అట్లాకాదు. మీరు చేసుకోండి, మీరు చేసుకోక పోయినట్లయితే మేము అధికారంతీసుకొని మేము చేసి మీకు ఇస్తాము — సంతోషమేగా – కాదు. మేము ఖర్చుఅయితే ఖర్చుపెడతాము ఆఖర్చు మీరు ఇచ్చుకోవాలి అనేది చెప్పడం ఇది నిర్బంధంగా తీసుకొని రావడం అవుతుంది. ఇప్పుడు ఈ బిల్లు ఇంత త్వరగా ఎందుకు తీసుకొస్తున్నారు అంటే ప్రతి తడవ ఒకటే సమస్య వస్తున్నది. నిన్న నేమో compulsory advance payment వచ్చేటప్పటికి ఇది వెంటనే మనంచేదాము అనుకున్నాము. సరే చేదామనుకున్నాను. మరొక బిల్లు వచ్చేటప్పటికల్లా High Court Judgement ఇచ్చినదికదా అని. ఇదిఎంతవరకు వేసుకున్నారయ్యా అంటే Planning Commission రేపు ప్రార్థన ఒప్పుకొనేటట్లులేదు, కనుక Planning Commission కు మనం కాగితాలు పంపించవలసినటువంటి అవసరంవుంది. ఇది Planning Commission కు చూపిస్తున్నామా — Planning Commission పేరుతోటి ప్రజలనెత్తిన రుద్దుతున్నామా ? రెండు సమస్యలు. అందువల్ల నేను మనవిచేసేది— ఇది ప్రతి ప్రాజెక్టుకూడ అన్వయించడం మాత్రం న్యాయంకాదు. అసలు దీనిని ఈ విధంగా తీసుకురావడం తప్పు. దీని డబ్బు ఎంతఅవుతుందో అది betterment tax లో కనుక తగ్గిస్తే అదికొంత న్యాయం అవుతుందని నేను మనవిచేస్తున్నాను. ఎందువల్లనంటే immediate గా చేయమని మీరు అడుగుతున్నారు. మీరు చేయక పోతే మేము చేస్తామన్నారు. Betterment ఎప్పుడువస్తుంది. Water ఇస్తేనన్నా, water తో సాగుచేసుకుంటేనన్నా, water తో సాగుచేసుకున్న తరువాత

దానికి ఒకవిధమైన విలువ వస్తుంది. అప్పుడది unearn income. అసలు మీరు water ఇవ్వకుండా unearned income వచ్చినదని చెప్పి అక్కడేమన్నా దానిని వసూలు చేసి ఇక్కడ ఏమన్నా water తీసుకోమని చెప్పేటప్పుడు ఇదిన్యాయం కాదని చెబుతున్నాను. ఇతర states శాసనాలు చేసినవి. Planning commission మనలోటి ఏమి అంటున్నది అంటే మీరుకూడ చేస్తే కాని మేము ఇది consider చేయలేము అని. నేను అనుకోవడం Planning Commisson ఇంత గుడ్డిగా అని నేను అభిప్రాయ పడుతున్నాను. ఎందువల్లనంటే ప్రతిబడవ, ఆదేకాదు వాళ్ళు మరియిది చేశారు. ఒకసారి వచ్చింది — లాండ్ రెవిన్యూ వేశారా, 'ఆవేశాం' ఎంతవసూలు చేశారో వాళ్ళకు అక్కరలేదు. ఉదాహరణకు నేను చెబుతున్నాను 1960 వ సంవత్సరములో Madras state ఒక పన్ను వేశారు. అది ఏమిటంటే Agricultural Income Tax వేశామన్నారు వేయండి వేయండి అన్నారు. వేసినది వాళ్ళు వసూలు చేయకపోతే అడగలేదు. వాళ్ళు ఎంతవస్తుందని వేశారు ? చాలకొద్దిగా వేశారు. మహారాష్ట్ర గవర్నమెంటు మొన్నను ఏమన్నా Agricultural Income Tax వేసినది. దానివల్ల ఆదాయం వచ్చినది ఎంత ? అదిచూడరు. కనుక వీళ్ళకు ఎట్లావున్నది అంటే—మాదగ్గరకు కుర్రవాళ్ళు, అయ్యా మేము ఉద్యోగాలకు application లు పెట్టాము, లేకపోయేటట్టయితే seat కోసం application పెట్టాము. మీరుకాస్త attestation సంతకం చేస్తేకాని వీలు లేదు అంటున్నారు. నేను ఇప్పటికి దాదాపుగా 4, 5 వేలు చేసివుంటాను Assembly member అయినతరువాత — ఇంకా ఎక్కువ చేశానేమో. నన్ను ఇంతవరకు ఎవరూకూడ అయ్యా ఈ సంతకం మీరు చేశారా అని అడిగినవారు లేరు. నిజంగా students చాల sincere people కనుక మాదగ్గరకేవస్తున్నారు. వాళ్ళసంతకం చేసుకుంటే అడిగేవాడు లేడు అసలు. అంటే ఎంతగా గుడ్డితనం అంటే ఊరికే formal గా వేయడం తప్పిస్తేలేదు. అది ఇక్కడ ఉన్నది అనుకుంటే — clars దగ్గరకు పోతే — Planning Commission అంత గుడ్డిగా ఉండడం చాలా ఆశ్చర్యం వేస్తున్నది. అసలు దీనివల్ల రాబోతున్నది ఎంత? వచ్చేది ఎంత అనేటటువంటి దృక్పథం Planning Commission కు లేదు. ఏమంటే proforma పూర్తిచేశారా ? చేశామండి; అన్నీ ఉన్నయ్యా ? కుమాస్తాను చూడమంటారు. ఏమయ్యా అన్నీ పూర్తిగా వున్నాయా ? ఉన్నాయండి. నజారతు ఉన్నా పరవా లేదు; accepted. Bill pass చేశావా ? చేశారు. ఇది ప్లానింగా అందువల్ల నేను మనవిచేసేది ఇంత rush through గా గవర్నమెంటు తీసుకొనిరావడం ఏమాత్రం సబబుకాదు. ఒకవేళ ఆయన అమలు పరుస్తామంటే — నేను గవర్నమెం

టుక చెప్పేది ఇది మాత్రం law గా మాత్రం books లో ఉండేటటువంటి పరిస్థితి కనుక మీరు చేసినట్లయితే మేము vote చేసినా ప్రమాదంలేదు — కాని మరో 12 కోట్లు పన్ను నాగార్జునసాగర్ రైతాంగంమీద direct గా వేయబోతున్నాను అంటే ఇది పన్ను అవుతుందని కాని రెండవదికాదు. ఆ తరువాత ఇంకాక మిత్రులు చెప్పారు. ఈవాళ రైతుయొక్క స్థితి ఎలావున్నది. అతడు reclaim దానిని చేసుకో గలడా ? దానికి ఏమైనా డబ్బు ఇస్తున్నారా ? ఆ వైపు ఆలోచన కాదు. ఇవాళ Revenue Bank లెక్క ప్రకారంగా 75% మంది పన్ను భారంతోటి వున్నారని 1950 కన్నా ఈవాళటికిన్ని లెక్కవేస్తే, ఆరోజు per capita indebtedness రు. 350 వుంటే ఈ రోజున 950 రు. ఉన్నదని వాళ్ళలెక్కలు చూపుతున్నాయి. ఈ భారం రైతాంగం మీద వేసుకొని రిక్లమేషన్‌కు, బెటర్ మెంటుకు తరువాత బోరు కాల్వలకు ఇంకా ఉండనే వుంది. Public works department వారువస్తే లెక్క చూసుకుందేప్పుడు ఈయవలసినడబ్బులు ఇవన్నీ వ్రాసుకుంటే అసలు ఇది చేయడానికి జరుగుతున్నదా ? రైతులు భయపడి పరుగెత్తుతారా అని మనం అనుకోవలసి వుంటుంది. రు. 450 వరకే అసలు అవుతుందా రైతాంగానికి, లేకపోతే 3 వేలు నాలుగు వేలు అవుతుందా ? ఇది ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరంవుంది. ఇది spirit మాత్రం అంగీకరించడానికి వీలులేదు. అందువల్ల దీనిని నేను వ్యతిరేకిస్తున్నాను. అయితే ఇప్పుడు మాకు కావాలి, Planning Commission సున్నా చుడుతుంది అనవచ్చు. అయితేవాళ్ళకిళ్ళు తుడవడానికి తీర్మానం చేసుకుంటామంటే మాకు అభ్యంతరంలేదు. అంతకు తప్పితే implement చేయడానికి మాత్రం ప్రజలు ఒప్పుకోరు. మేము వాళ్ళ తరుఫున అంగీకరించడానికి వీలులేదని మాత్రము మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి :— అధ్యక్షా, మనదేశంలో రెండు న్యాయాలు ఉన్నాయి. గ్రామస్థులకొక న్యాయము పట్టణ వాసులకొక న్యాయము; మరి రైతు కొక న్యాయము, వ్యాపారస్థులకొక న్యాయము. ఇప్పుడు చూడండి, గ్రామాలలో ఒక రోడ్డుకావాలంటె, వెంటనే 50 percent గాని, 25 percent గాని contribution కావాలంటున్నారు. లేక అక్కడ ఒక బావికావాలంటే, 25 per cent contribution కావాలంటున్నారు. ఒక school కావాలంటె, 25 percent contribution కావాలంటున్నారు. కాని, అదే హైదరాబాదులో ఒక school కావాలన్నా, ఒకరోడ్డుకావాలన్నా, ఒక నల్లావేయాలన్నా, ఎవరిని contribution అడగగా చూడలేదు. అదే విధముగా రైతులవిషయంలో భూమి

మీద నాగలి కట్టంగానే అతనికి పన్ను తగులుతుంది. కాని వ్యవహారం చేసే అతనికి వ్యవహారం చేసినతరువాత, income tax returns ఇచ్చిన తరువాత, అతనికి లాభం వస్తే పన్ను వేస్తారు. లేకపోతే లేదు. ఈ విధంగా మన దేశంలో discrimination ఉంటున్నది. అయినాగాని, అదికొంతవరకు ఒప్పుకోవచ్చు. రైతుల మీద పన్ను వేయండి. వాళ్ళ దగ్గర ఒక పైసా లేకుండా మీరు తీసుకోండి. కాని వాళ్ళ వ్యవసాయానికి కావలసిన పెట్టుబడికి వాళ్ళ శక్తిలోపించకుండా చూడండి. నానాటికి రైతుమీద భారం పెరుగుతున్నది విపరీతంగా మనము పన్నులు ఎక్కువ చేశాము. ఒకప్రక్క అభివృద్ధిపన్ను అన్నాము. కాల్వలు త్రవ్వితే, దానికిగాను పన్ను అన్నాము. రైతులు ఇంత భారము మోయలేరు. మోయలేకపోతే ఏమవుతుందని అనవచ్చు. ఉత్పత్తిదెబ్బతింటుంది; పంటపండదు. పంట లోపించడానికి ఒకటే కారణము. రైతులకు పన్నులభారము ఎక్కువైపోయింది. వాళ్ళు పెట్టుబడి పెట్టలేకుండా పోతున్నారు. దానివల్ల పంట తక్కువైపోతున్నది, ఇప్పుడు మళ్ళీ additional taxation తీసుకొనివస్తే, ఎంత ఘోరంగావుంటుందో మనము ఊహించుకోవచ్చు. ఇప్పుడు నైజాం సాగర్ ప్రాజెక్టుక్రింద నాకు మంచి అనుభవమున్నది. 30, 35 సంవత్సరాలకు ఇప్పుడిప్పుడు మాత్రమే 25 percent భూములుమాత్రం సేద్యయోగ్యం అయినాయి. ఇంతకుముందు ఆ భూముల సేద్యం కాకుండా ఉండేవి ఒక dry crop కంటె భూములను తరి పంటకు తీసుకురావడం అంటే దగ్గర దగ్గర 10, 12 crop కనీసం ఆభూములనుంచితీసుకోవచ్చు. అప్పుడే రైతు లాభముపొందగలుగుతాడు. అంటె ఏమిటి ? ఒక్కపంట తీసుకోడానికి కనీసం ఒక్కసంవత్సరం పట్టినాగాని, ఒక భూమి సేద్యయోగ్యం కావాలంటే, 10, 15 సంవత్సరాలైనా పడుతుంది. అయితే ఈ 15 సంవత్సరాల తరువాత రానున్న పంటఏదైతే వున్నదో దానికి ఇప్పటినుంచే tax ఇవ్వడం అంటె చాలా అన్యాయము. Planning Commission వారికి ఈ గ్రామాల విషయం ఏమీ అనుభవంలేదు. దీన్నిగురించి అనేకసార్లుచెప్పినా గాని ఎవరూవినిపించుకోరు. లేకపోతే, Planning Commission వారైనా ఆ విధంగా ప్రతి State వాళ్ళు, ప్రతి Legislature, ప్రతి మనిషి మమ్ములను అంటున్నారు. అందుకోసము మేమువుండడము, కొంతమంది తప్పుకొంటాము అని వారైనా అనరు. శ్రీమన్నారాయణగారు ఉన్నారు. వారు Agricultural expert, వారికి వరిచెట్టు ఎంతఎత్తు ఉంటుందో తెలియదు. అటువంటి వాళ్ళందరూ వచ్చి ఆదేశాలు పంపిస్తూవుంటె ఇక్కడ వాటిని సిరసావహించడం తప్ప మరేమీ లేదు. దేశంలోకొంత అభివృద్ధికావాలంటే, మొట్టమొదట Planning Commission రద్దుచేయాలి. లేకపోతే ఈ agricultural sector లో

వాళ్ళు సౌఖ్యం కలుగజేసుకోకుండా చేయాలి చూడండి, ఇ దేశాలలో ఒక ఎకరానికి ఒకటన్నర పండుతూవుంటె, మన భారతదేశములో ఒక ఎకరానికి నాల్గవవంతుటన్ను పంట పండుతుంది. అంటే 32 కోట్ల ఎకరాలలో 8 కోట్ల టన్నులు మాత్రం పండుతుంది. దానికి కారణం ఏమిటి ? మన భూములు పాడువా, కాదు, లేక మనకు వసర్లు లేకనా, వనరులు లేకనా అంటె అవి లేక కాదు, అవన్నీ ఉన్నాయి. లేక కష్టంచేసే రైతులు లేరా అంటె, మహాకష్టంచేసి, చెమటోడ్చి పనిచేసేటటువంటి రైతులుకూడావున్నారు. ఇవన్నీ ఉండగాకూడా మనకు ఇంత తక్కువ పంట అంటె మనకు సిగ్గుచేటు. ఇక్కడ చూస్తే Legislature లో ప్రతి దినము ఈ food గురించి, food supply గురించి ఏదోఒక ప్రశ్న ఉంటూ ఉంటుంది. ప్రతిదినము ఏదొఒక criticism ఉంటూనే ఉంటుంది. దీనికి ముఖ్యకారణం ఏమిటంటె. రైతులదగ్గర ఎన్నడూకూడ తమ వ్యవసాయానికి, అధికోత్పత్తికి కావలసిన capital జమ అయ్యేటట్లు చూడడం లేదు. ప్రతినిత్యము బెలిమిలో నీరు చల్లి చల్లివేస్తూఉంటె, ఒకచాగెడు నీరుమాత్రమే ఎప్పుడెప్పుడు మిగిలిపోతాయి. కాని ఈ రైతులవద్ద ఆమాత్రం కూడ అవకాశం లేకుండా చేస్తున్నారు. రైతులుగనుక శక్తిహీనులైపోయినట్లైతే, ఈ దేశముయొక్క వెన్నెముక విరిగిపోతుంద నేటటువంటి దృష్టి ప్రభుత్వానికి లేదు, Planning Commission కు అంతకంటెలేదు. మనకు తిండిలేదని ఇతరదేశాలకుపోయి అడుక్కొని తీసుకొంటూ వుంటె, సిగ్గుఅనిపిస్తుంది ఈ రైతులకు అప్పులు నేకరిస్తాము. పొలాల సౌకర్యము ఇస్తాము, ఇంకేదో చేస్తామని అంటున్నారు. ఆ సౌకర్యాలన్నీ మాకు ఇవ్వండి. దాంట్లోవచ్చే నాలుగు పైసలుకూడ మీరే తీసుకోండి ఇంకెవరికైనా ఇవ్వండి. కానిమాకు కావలసింది ఏమిటంటె. రైతు తన వ్యవసాయాన్ని బాగుచేసుకొనేందుకు, అధికోత్పత్తిచేసేందుకు వీలుగా, దీనికి కావలసిన పెట్టుబడిని invest చేసుకోగలిగేంతగా వారి పరిస్థితి వుండాలి. వారికి అటువంటి పరిస్థితి కల్పించాలి. మొన్న యిక్కడ Jubilee Hall లో ఒక Manufacturers Association meeting జరిగింది. అక్కడికి వచ్చిన ఆ manufacturers ను చూస్తూవుంటె, వారు మన Chief Minister గారి car కంటె పెద్ద cars లో ఎక్కివచ్చినారు. బాగా tie మొదలైనవి వేసుకొని చాలా గొప్పగా వచ్చినారన్నమాట. అయితే వాళ్ళు చేసేపని ఏమిటి ? చెరుకు పండించియిస్తేచెక్కర చేస్తారు. జనుము పండించియిస్తే, గోతాలు మొదలైనవి చేస్తారు. ఇనుము ఇస్తే, సైకిళ్ళు మొదలైనవి చేస్తారు. ఇంత చేసినంత మాత్రాన వాళ్ళ standard of life అంత గొప్పగా ఉన్నదన్న మాట. కాని ప్రతినిత్యము బురదలోదిగి కష్టపడి, చెమటోడ్చి, మూడవఎద్దువలే కష్టపడే టటువంటి రైతుల విషయం చూడండి. వారిమీద ప్రతినిత్యము ఏదోరూపంలో

పన్ను వేస్తున్నారు. ఇదిదేశానికి క్షేమంకాదు. ఈ విధంగా అయితే, కరువు కాటకాలు ఇంకా తీవ్రరూపము దాలుస్తాయి. తరువాత ఏమీ చేయకుండా పోతాము. ఎందుకంటే, రోగము ముదరకముందే మనము మందు ఇవ్వాలి. రోగము ముదిరిన తరువాత మందు ఇస్తే ప్రయోజనంలేదు, అప్పుడు మందుకూడా పనిచేయదు. అందుకొరకే దీనిని ఉపసంహరించుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (నరసంపేట) .— అధ్యక్షా, ఇప్పుడు అనేకమంది సభ్యులు చెప్పారు. అసలు బిల్లులో ఉన్నటువంటి ప్రమాదమైన features ఏమిటి అనే విషయం ఇప్పుడు అందరు చెప్పారు. ఈ బిల్లులో ఇంత complicated questions ఉన్నప్పుడు ఇంత తొందరగా దీనిని pass చేయడంతో వచ్చేలాభము ఏమి ఉంటుందో నాకు అర్థం కావడం లేదు. కేవలం రైతులమీద ఎక్కువ భారము వేయడంతప్ప రైతులకు relief ఇచ్చేది ఏమీ కన్పడడం లేదు. ఈ బిల్లు ఏ యే చెరువులకు, ఏ యే కుంటలకు, ఏ యే projectsకు వర్తిస్తుంది అని మనము ఆలోచించినట్లయితే, irrigation worksకు ఇక్కడ ఒక definition ఇచ్చారు. "All rivers and natural streams and parts thereof. all lakes and other natural collections of water, or parts thereof, all tanks, wells, reserviors ponds, kuntas, streams" అంటె దాదాపు ఎన్ని water works ఉన్నాయో, అవి చిన్నవేగాని, పెద్దవేగాని, అవి మొత్తము ఈ చట్టముక్రింద తీసుకురావడం జరిగింది. అది ఎంతవరకు సమర్థనీయమో మంత్రిగారు ఆలోచించవలసినదని నేను కోరుతున్నాను. అంతేకాకుండా, ఇప్పుడు చెరువులక్రింద కనీసం 300, 400 ఎకరాలు ఉన్నటువంటి వాటి విషయంలో, ఒక చెరువుక్రింద ఒక channel గనుక వస్తూ ఉంటే, ఆ channelకు వచ్చేటటువంటి field channels క్రింద 100 acres గనుక ఉన్నట్లయితే, దాని మొత్తము బాధ్యత అంటె ఆ చెరువులకు; ఆ పొలాలకు పంచుకునేటటువంటి కాలవలకు మొత్తము బాధ్యత ఆ రైతాంగం భరించాలి అంటున్నారు. అది ఏ రకంగా న్యాయమో, నాకు అర్థం కావడం లేదు. ఇదివరకుకూడా అన్ని కాలవలు, చిన్నవి, పెద్దవి అన్నీకూడా ప్రభుత్వమే construction, maintenance చేస్తూ వస్తున్నది. ఇది తెలంగాణాలో మేము అన్ని చెరువులు, కుంటలు క్రింద చూస్తూ ఉన్నాము. అంతే కాకుండా, ఇందులో ఈ definitions అనేటటువంటి clauseలో ఇచ్చినటువంటిది చూస్తే చాలా ప్రమాదంగా ఉన్నదని మనవి చేయక తప్పదు. అందులో ఏమి చెప్పారంటె, "water soure means any

ఎక్కడ ఒక project కట్టుకుంటారో, లేకపోతే ఏమి కట్టుకుంటారో నాకు అర్థం కావడం లేదు. ఈరకంగా ఇన్ని అధికారాలు తీసుకుని surplus waterకు, discharge waterకుకూడా బాధ్యత రైతులమీదే పెట్టడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. లేకపోతే అక్కడ ప్రాజక్టు కట్టమంటారో, ఏమి చేయమంటారో అర్థం కాకుండా ఉన్నది. ఈ రకంగా అధికారాలు తీసుకొని దానికిబాధ్యత రైతులమీద పెట్టడం న్యాయం కాదు 1963కు ముందు నిర్మాణం చేసినవి ఏవైనా సరే, రేపు రైతులను భరించమంటే భరించాల్సినదే. 1963నుంచి నిర్మాణం అయి ఉన్నవి ఈ చట్టంలో చేరుస్తున్నారు. 10వ క్లాజులో చెప్పారు —

"Where any water-course is constructed by the Government at their cost on or after the 1st day of April, 1963 and immediately before the commencement of this Act, the Irrigation Officer shall by an order, determine the cost of such water-course and apportion it among all the owners of the lands entitled to the use of the water-course, in accordance with the provisions of section 7."

అని చెప్పి ఉన్నది. 1963లో అనేక works జరిగినవి. వీటన్నింటికి ప్రభుత్వం ఇప్పుడు రైతులనుంచి recovery చేస్తున్నదన్నమాట. ఈ రకంగా చట్టం చేయుట న్యాయంకాదు. ప్రభుత్వం తమ పరిపాలనలో వచ్చిన financial leakages, financial wastages వీటన్నింటిని రైతులమీద బరువుభారంవేసి వసూలు చేయాలనే పాలసీ న్యాయమైనది కాదు. దీని complication is చాల ఉన్నవి; లోపాలు చాల ఉన్నవి. ఇప్పుడైనా Select Committeeకి పంపితే అక్కడ దీర్ఘంగా ఆలోచించి చేసుకొనవచ్చును. కొత్త ప్రాజక్టుకు సంబంధించిన Planning Commission ఏదైనా objection చేస్తుంటే ఈ చట్టంలో ఒక clause పెట్టుకుందాము. మేలోనో, జూలైలోనో వచ్చినట్లు ఒక clause పెట్టుకు చేయవచ్చును. మంత్రిగారు ఈ సూచన అంగీకరించి Select Committeeకి పంపించుటకు అంగీకరించవలెనని కోరుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అధ్యక్షా, మనం ప్రతి శాసనసభ సమావేశం లోను ఏదోరకంగా పన్నులు వేయడం జరుగుతూ వస్తోంది. ఈ సెషన్‌లో లేవను కున్నాము. కాని ఈ బిల్లుద్వారా పరోక్షపన్ను తెస్తున్నారు. కాలవలు ఆనకట్టలు

కడుతున్నాము, వాటి మరమ్మతులు రైతులే చేసుకోవాలి, రైతులే త్రవ్వుకోవాలి— అంటున్నారు ఆంధ్ర దేశంలో ఒక practice ఉన్నది. 150 ఎకరాలవరకు వారే plan చేయడం, 25 ఎకరాలవరకు వారు త్రవ్వుకోవడం, మిగిలిన 25 ఎకరాలు వీరు త్రవ్వుకోవాలని ఉన్నది. తుంగభద్ర ప్రాజెక్టు అభివృద్ధి కాలేదనే ఉద్దేశంతో సెంట్రల్ గవర్నమెంటునుంచి వచ్చిన టీము ఎగ్జామిన్ చేసి 25 ఎకరాలవరకు మీరు త్రవ్వుకోండన్నారు. తుంగభద్రప్రాజెక్టుక్రింద ఆశించిన ఫలితం రావడంలేదు. 25 ఎకరాలవరకు త్రవ్వుకోవాలని సెంట్రల్ గవర్నమెంటువారు ఇచ్చిన ఆదేశం ప్రకారం త్రవ్వుకోవడం ప్రారంభించాము. వారి ఆదేశం అసలు జరుపుతూ ఉంటే ఇప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు వచ్చేటప్పటికి అవికాదని, చిన్న, పెద్ద, అన్ని ప్రాజెక్టులకు దీనిని అప్లై చేయాలని ఎందుకు తెస్తున్నారో తెలియదు. ప్రభుత్వం తమ బాధ్యతలను తగ్గించుకొనడం తాము వేసే ప్రాజెక్టు క్రింద ఖర్చు తగ్గించుకొనుటకు ప్రయత్నం చేయడంతప్ప ఇంకొకటి కాదు ఇటువంటి చట్టం చేయకపోతే కేంద్రం డబ్బుఇవ్వదు అంటున్నారు. ఈ విధంగా ఏ రాష్ట్రం అయినా చేశారా, ఏవిధంగా అమలు జరుగుతున్నాయి, అంటే చేయలేదు. నిన్న చెప్పారు — మైసూరు గవర్నమెంటు బెటర్‌మెంట్ ఒక వెయ్యి రూపాయలు వేసి పంపిస్తోంది అందువల్ల ఆ స్కీములు అన్ని రిటర్న్సు రాగున్నవిగాని వసూలు చేస్తున్నారా, లేదా, అనే సందేహం ఉన్నది. అటువంటి పరిస్థితులలో మన రాష్ట్రంలో ఎందుకు ఈ చట్టం చేస్తున్నారనేది నాకు ఎక్కువ సందేహంగా ఉన్నది. మన రాష్ట్రంలో ఏదైనా ఒక చట్టం చేస్తే దానిని తు. చ. తప్పకుండ అమలు జరపడం జరుగుతోందిగాని, కేంద్రప్రభుత్వంకొరకు చేసిన చట్టం అని ఇక్కడ ప్రజల మీద పన్నులు వసూలు చేయడం జరుగుతోంది. దానివల్ల రైతాంగం ఇబ్బందులకు గురి అవుతోంది. ఈ చట్టంలో ఇంకొకటి చెప్పారు. 3) "the owners of all lands within each district block of such extent not exceeding one hundred acres as may be prescribed, in the ayacut of an irrigation work shall be liable to construct and maintain, at their own cost, water-courses required for the supply of water to their lands from the distributaries of irrigation work for irrigation purposes and for the discharge of waste or surplus water from those lands in accordance with such directions as may be issued by the Irrigation Officer. Maintain చేయాలంటే కృష్ణా డెల్టా క్రింద, గోదావరి డెల్టాక్రింద చాల సమస్యలు వస్తున్నవి. ఎప్పుడో డెల్టాలు చేశారు. అప్పుడు ఉన్న ఆయకట్టుకంటె ఇప్పుడు చాల పెరిగింది. కాని మురుగుపోయే సౌకర్యాలు లేవు.

ఇప్పుడున్న కాల్వలు ఇప్పుడు కొన్ని extend చేశారుగాని పూర్తిగా అభివృద్ధి చేయలేదని, వాటిని చేయమని అనేక పర్యాయాలు కోరారు. 100 ఎకరాలవరకు రైతులే maintain చేసుకోవాలి అని చెప్పేదానిలో ప్రమాదం ఉన్నదా, లేదా అనే విషయం అడుగుతున్నాను. వందల సంవత్సరాలనాడు నిర్మించిన ఆనకట్టలక్రింద రైతులే maintain చేయాలి, మురుగు సోర్సెస్, supply sources వారే త్రవ్వుకోవాలంటే ఇది వారికి మోయరాని భారం అవుతుంది. ఇదివరకే మనకు బహుశా ఏ రాష్ట్రంలోను లేనటువంటిది, కుడి మరమ్మతు అనే చట్టం ఉన్నది. ఈ చట్టం క్రింద -- వాగులనుంచి చెరువులకు నీరు రప్పించాలంటే ఆ కాల్వలు రైతులే త్రవ్వించుకోవాలని మరమ్మతు చేసుకోవాలని ఉన్నది. దానితోబాటు ఈ చట్టంకూడ తెస్తే ఇంకా మరింత భారం అవుతుంది. తమ భూమిని అభివృద్ధి చేసుకొనుటకు కాలువలు త్రవ్వుకోవాలి, మరమ్మతులు చేసుకోవాలి, maintain చేసుకోవాలి, బెటర్మెంటు టాక్సు కట్టుకోవాలి, పెరిగే నీటి తీరువా కట్టాలి— ఇవన్నీ ఒకదాని వెంట ఒకటి కనపడనిది అన్నీ కలిపిచూస్తే భారం ఎక్కువగుతోంది. ఒకప్రక్క కుడి మరమ్మతులు, రెండో ప్రక్క మురుగు కాల్వల మరమ్మతులు— ఇవన్నీ రైతుల మీద పెట్టడం, ప్రభుత్వం తమకు ఉండే బాధ్యతను నిదానంగా వదులుకొనడంతప్ప, రైతులపైన అదనంగా పన్నుభారం ఎక్కువ చేయడంతప్ప, ఇంకొకటికాదని, ఈ శాసనసభ సమావేశంలో పన్నులు లేవనుకొనే బాధ లేకుండా ఈరకంగాపన్నులు వేయడం జరుగుతోందని ప్రభుత్వదృష్టికి తెస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, ప్రభుత్వం ఖర్చు పెట్టినందువల్ల రైతుకు additional income వస్తుందని, దానిమీద betterment levy విధించబడుతుందని ఈ బిల్లులో తేలుతుంది. ప్రభుత్వం ఖర్చుపెట్టేడబ్బు ప్రజలడబ్బే అయివుంటుంది. ప్రజలందరూ beneficiaries కాకుండ, వేరేవారు యిచ్చేడబ్బు ఇర్రిగేషన్‌మీద ఖర్చు అయినప్పుడు దానినుంచి లాభపడేవారికి బెటర్‌మెంటు టాక్సు విధిస్తున్నారు. ప్రభుత్వం ఖర్చుపెట్టే డబ్బువల్ల రైతులకు additional income వస్తోందా, లేదా, అనేది ఆలోచించాలి. మన దేశంలో dry and wet cultivation అని రెండు విధాల వ్యవసాయం ఉన్నది. Wet cultivation -- బావులనుంచి, చెరువులనుంచి, కాలువలనుంచి రెండు మూడు విధాల cultivation చేస్తున్నాము. బావులక్రింద ఎంత ఖర్చుఅవుతోంది చెరువుల క్రింద ఎంత ఖర్చు అవుతుంది. అనేదిచూస్తే ఎకరానికి సంవత్సరానికి oil engines పెట్టి చేస్తే ఖర్చు రు. 200 అవుతోంది. Electricity అయితే రు. 100 లు అవుతోంది. చెరువులు, కాలవల క్రింద చేసే వ్యవసాయానికి బావుల క్రింద చేసే వ్యవసాయానికంటె cost of cultivation తక్కువగా

రాదు. అక్కడ రైతులు ఖర్చుపెట్టే పరిస్థితిలో ఉంటారు. కనుక అక్కడ మొదటి మూడుసంవత్సరాలవరకు బెటర్ మెంట్ టాక్సుగాని, ఏ టాక్సుకూడ రైతుల మీద పడకుండా చూడాలని ప్రభుత్వముయొక్క దృష్టికి తెస్తూ, నేను యీ బిల్లును సపోర్టు చేస్తూ విరమిస్తున్నాను.

Sri T. Nagi Reddy :—We accept to close by 1. 30 P.M. If it is 1. 40 P. M. or 1. 45 P. M., it is a matter of ten or fifteen minutes — we can sit and finish it.

Mr Deputy Speaker :— That is allright. Sri Sundarayya will start. Mr. Sundarayya, youwill take 20 minutes, because the time is very short.

Sri P. Sundarayya :— Yes, Sir,

పి. సుందరయ్య:—అధ్యక్షా, ఆహార సమస్యను, ఇతర ప్రజావసర వస్తువులను ప్రజలకు అందుబాటులో వుండే ధరలకు సప్లయి చేయాలనే తీర్మానముపైన చర్చ జరుగుతోంది. ఈ చర్చ సందర్భములో ప్రభుత్వము తన నిర్ణయమేమిటో తన అభిప్రాయమేమిటో, ఏమి చేయదలచుకొన్నది చెప్పడములేదు. పత్రికలలోవచ్చే వార్తలనుచూస్తే ప్రభుత్వము ప్రమాదకరధోరణి తీసుకొంటున్నదని చెప్పక తప్పదు. ధరలు ఎందుకు పెరుగుతున్నవి అనే విషయముగురించి చెప్పాలి. ప్రజలకు కావలసిన వస్తువులను ఉత్పత్తి చేయలేక విపరీతముగా నోట్లు ముద్రించడమువల్ల inflation పద్ధతి ప్రకారము ఈ ఆర్థిక విధానమును నడుపుతున్నారు. కాబట్టి ధరలు పెరుగుతున్నవి. ప్రజలకు అవసరమైనంత ఆహార ధాన్యాలు లేకపోవడంవల్ల ధరలు పెరుగుతున్నవి. మిగిలినది ఏమైనా తగ్గించుకోవచ్చుకాని తిండిగింజలు తగ్గించుకొనే దానికి ఎవరి తరము కాదు. ఎప్పుడయితే కొరత వుంటుందో అప్పుడు ధరలు విపరీతముగా పెరుగుతాయి. ఈ పరిస్థితులను ఆధారము చేసుకొని భూస్వాములు కొంతమంది పెద్దమిల్లుయజమానులు, కొంతమంది స్పెక్యులేటర్సు వ్యాపారము చేసేదానికి banks నుంచి డబ్బుతెచ్చుకొని, వున్న ధాన్యాన్నికూడ కొని, దాచి వుంచి. ధరలు పెరిగినపుడు అమ్మడమువల్ల ధరలు పెరుగుతున్నవి. ఆంధ్రదేశము ధాన్యాగారము అని చెబుతూవుంటారు. మన ప్రజల తిండికిపోను ఆరులక్షల టన్నుల బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు పంపించవచ్చును అని అంటున్నారు. ఇక్కడ మన ప్రజలకు సరిపోయినంత వుందా లేదా అనే ఆలోచన లేకుండా ఇక్కడ ప్రజలు కొనుక్కోలేరు కాబట్టి. మనవారు పస్తువున్నా సరే అని ఇతర రాష్ట్రాలకు 6 లక్షల బియ్యాన్ని పంపించేదానికి తయారుగా వుంటాము అంటున్నారు. 6 లక్షల టన్నుల బియ్యాన్ని పంపించి మిగిలినదంతా ఇక్కడ వుంచేదానికి చర్యలు తీసుకొంటున్నారాఅంటే లేదు. కేంద్ర ప్రభుత్వము 2 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించాలి అంటే సేకరిస్తున్నారు. ఆ సేకరించిన ధాన్యాన్ని ఏ మద్రాసు నగరములోనో, కలకత్తా నగరములోనో వున్న సెంట్రల్ గవర్నమెంటు గోడవున్సుకు పంపించి హైదరాబాదు పట్టణానికి కావలసి

వచ్చినా, విజయవాడకు కావలసివచ్చినా మరల మద్రాసునుంచో, కలకత్తానుంచో కేంద్రముయొక్క దయా దాక్షిణ్యాలతో వెనుకకు తీసుకొనివచ్చే దుస్థితి ఏర్పడు తున్నది. కాని మన ప్రజలకు కావలసిన ధాన్యాలను ఆంధ్రదేశములోనే godowns లో పెట్టి మనప్రజలకు సప్లై చేయడములేదు. కేంద్రము కూర్చోమంటే కూర్చోవడం, నిల్చోమంటే నిలబడ్డము జరుగుతోంది. మన ప్రజలకు కావలసిన ధాన్యాలను మద్రాసునుంచో, కలకత్తానుంచో తెచ్చుకోవలసిన అవసరము ఏమిఉంది. "మేము సేకరించిన ధాన్యము మా ప్రజలకు అవసరము తీరిపోయిన తరువాత మీరు తీసుకొని వెళ్ళండి" అని ఎందుకు మన ప్రభుత్వము పోరాడడములేదో తెలియదు. ఆంధ్ర దేశములో కేంద్ర ప్రభుత్వము godowns ఎక్కడున్నదో తెలియదు. ఎందువల్ల లేకుండాపోతున్నదని అడుగుతున్నాను. గవర్నమెంటు విధానము ఏమిటి ? 2 లక్షల టన్నుల బియ్యాన్ని ఇక్కడ సేకరించాలన్నపుడు బస్తాకు రు. 22/- లు procurement rate అన్నారు. ఈ సంవత్సరము మాసూళ్ళటైములో బస్తా రు. 26/- లకు అమ్ముకొన్నారు. ఇప్పుడు బస్తా రు. 22/- లకు కొని రైలు స్టేషనుకు చేర్చాలని ఆర్డరువేస్తే, చిన్నవర్తకులుకాని, మిల్లుయజమానులు కాని రు 26/- చొప్పున రైతుల వద్దనుంచికొని రు. 22/- లకు గవర్నమెంటుకు ఎట్లా సప్లయి చేస్తారో అర్థముకావడము లేదు. దానికిగాను మిల్లుయజమానులతో ఒక ఒడంబడికకు వచ్చింది. "మీరుమాకు రు. 22/-లకు సప్లయి చేయండి. మీరు రు. 26/-లకు కొన్నా రు 27/-లకు కొన్నా మాకు అవసరము లేదు. బస్తాకు రు. 8/-ల చొప్పున వచ్చిననష్టము 2 లక్షల టన్నుల బియ్యము సేకరణ అయిన తరువాత మిగిలిన ధాన్యము పైన వేసుకొని లాభాలు తీసుకోండి" అని ప్రభుత్వము ఒక ఒడంబడికకు వచ్చి, దానిని అమలుపరుస్తూ వచ్చింది. ఇది ఏమినీతి, నిజాయితి అని అడుగుతున్నాను. రైతాంగానికి న్యాయమైన ధర ఇవ్వాలనే దృక్పథంవుంటే — 22 రూపాయలకు ప్రొక్యూర్ చేయటం అసంభవం, మేము చెయ్యము, ఇది తప్పు సిద్ధాంతము, దొంగ సిద్ధాంతము. ఇది లంచగొండి తనాన్ని ఎక్కువచేసే ప్రయత్నం తప్ప యింకొకటికాదని చెప్పటానికి ప్రభుత్వం సాహసించకుండా — మిల్లు యజమానులు సేకరించినదానిలో నూటికి 40 పాళ్ళుకాని 25 పాళ్ళు కాని 22 రూపాయల చొప్పున మాకు కట్టాలనే విధానం తీసికొంటే జయప్రదం ఎలా అవుతుంది ? ధరలు ఎందుకు పెరగవు ? ప్రభుత్వము ఏమి చేయబోతున్నదని అడిగితే వారు మీన మేషాలు లెక్కపెడుతున్నారు. ముఖ్యమంత్రిగారు — లెవీ మానేశాము, సదరన్ జోన్‌లో ధాన్యం ఎక్కడికైనా తీసుకుపోవచ్చు, ఎంతతీసుకువెళ్ళినా

(Mr. Speaker in the Chair)

ఉండేటట్లుగా ప్రభుత్వ విధానం వుండాలి. ప్రభుత్వం ఎవరిద్వారా సేకరించాలి అన్నవిషయంచూస్తే పెద్దపెద్ద వ్యాపారస్తులమీద ఆధారపడితే వారుగవర్నమెంటుకు తక్కువ ధరకు ఇవ్వవచ్చు. రైతులనుండి యింకా తక్కువధరకు కొనటానికి అవకాశంవుంటుంది. నేను ఈ సమయంలో ప్రభుత్వము చేయవలసిన పనుల గురించి మనవి చేస్తాను.

మొదటి point ఏమిటంటే — మాసూళ్ళలోకూడా ఎంత పేదరైతు అయినా తాను ధాన్యం అమ్మకొనేటప్పుడు అతనికి మీరు ఇచ్చే కనీసధర ఏమిటో చెప్పాలి. ఆ ధర ఇప్పుడు ప్రకటిస్తే ఉపయోగంలేదు. అప్పుడే ప్రకటించి ఆధరవ్యాపారస్తులు ఇవ్వాలి. అలా ఇవ్వకపోతే ప్రభుత్వమే తీసుకొని చేస్తుందని ముందుప్రకటించాలి.

రెండవది, దానిననుసరించి చిన్న చిన్న వ్యాపారస్తులుకూడా సామాన్య ప్రజానీకానికి శేరు ఇంతకన్నా ఎక్కువకు అమ్మకూడదని గరిష్ఠధర రిటైల్‌గా ప్రకటించాలి. హోల్‌సేల్‌గా బస్తాకు ఇంత టన్నుకు ఇంత అని ప్రకటిస్తే లాభంలేదు. రిటైల్‌గా నిర్ణయించాలి. మంత్రిగారు గరిష్టధర నిర్ణయించటానికి ఒప్పుకొన్నారు కాని కనీసధర ఎంతో తెలియదు. రైతుకు న్యాయమైనధర చూడకుండా గరిష్టధర అంటే లాభంలేదు. పెద్ద పెద్ద వ్యాపారస్థులు, లక్షల బస్తాలతో వ్యాపారం చేసేవారు మనం చెప్పే న్యాయమైన ధరకు ఇవ్వకపోతే వారిగురించి ప్రభుత్వం ఏమిచేస్తుందో స్పష్టంగా చెప్పాలి. ఇది జయప్రదం కావాలంటే ప్రభుత్వం నిర్బంధంగా పెద్ద పెద్ద భూస్వాములవద్ద, వ్యాపారులవద్దవున్న ధాన్యాన్ని సేకరించక తప్పదు. సేకరణ పేరుతో 2 ఎకరాలు, 3ఎకరాలువున్న వారినుండి అంటే లాభంలేదు. కనీసం 10 ఎకరాల మాగాణి. 25 ఎకరాల మెట్టలో పండించేవారందరినుండి ఈ ధాన్యసేకరణ జరగాలి, వారిదగ్గర వున్న సర్‌ప్లస్ ధాన్యాన్ని సేకరించి న్యాయమైన ధరకు తీసుకొని అమ్మితే కొంతవరకు అదుపులోకి రావటానికి అవకాశాలు ఉన్నాయి. టోకు కొనుగోలు అంతా ప్రభుత్వ స్వాధీనంలో వుండాలి. అన్ని పార్టీలతో, అన్ని స్థాయిలలో కమిటీలు వేసి టోకు వ్యాపారస్థులుకూడా ఆ ధరకు కొంటున్నారా, రైతులకు న్యాయం కలుగ జేస్తున్నారా అనేది చెక్ చేస్తూ వుండాలి. ధాన్యం తీసుకొన్న తరువాత ఎక్కడ స్టాక్ చేయాలి, మంద్రాసునుండి స్టాక్ చేస్తాము, కావాలన్నప్పుడు తీసుకువస్తామని చెబితే లాభంలేదు. ఏ రాష్ట్రానికి అవసరమయితే ఆ రాష్ట్రానికి కొంత పంపించండి. మనరాష్ట్రానికి ఎంత అవసరమో అంతే నిల్వచేసి, అదనంగా

వున్న దానిని ఇతర రాష్ట్రాలకు పంపించాలి కాని ఉజ్జాయింపు లెక్కలువేసి ఇంత మిగులుతుందనుకొని, ఇతర రాష్ట్రాలకు పంపిస్తాము, మనకు చాలకపోతే ఇతరరాష్ట్రాల నుండి తెప్పించుకొందామనుకుంటే అది వృధాప్రయాస అవటమేకాక ఇతర దయా దాక్షిణ్యాలపై ఆధారపడవలసి వుంటుంది. మనకు కావలసిన ధాన్యాన్ని మన గోడౌన్సులో నిల్వచేసుకోవాలి. 5 వేల జనాభాకు మించివున్న ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో చౌకడిపోలు పెట్టి ప్రజానీకానికి అందేటట్లు చూస్తాము. ఈ స్కీము నడపటానికి ఉద్యోగస్తులకు మొదలైనవారికి 6¼ లక్షలు అవుతుందని ప్రభుత్వం చాటి స్తున్నట్లు ఈ మధ్య పత్రికలలో చూశాను. 6¼ లక్షలు అయినా ఒక ప్లాను ప్రకారం వెంటనే అమలు జరపాలని కోరుతున్నాను. హైదరాబాదులో గొడవ ఎక్కువ అవుతుందికాబట్టి, ఇక్కడ కొత్తగూడెంలో కార్మికులు ఎక్కువమంది వున్నారు కాబట్టి అక్కడకూడా గొడవవుతుందని అక్కడ చౌక డిపోలు పెడతాము. మిగిలిన స్థలాలలో మాకు బాధ్యత లేదని చెబితే అర్థంలేదు. బాగా పంటలు పండుతున్న డెల్టా ప్రాంతాలలో ఎందుకని అంటున్నారు. డెల్టా ప్రాంతాలు వీటితో సంబంధం లేకుండా ఎక్కడో మారుమూల గోడకట్టుకొని కూర్చోలేదు. అక్కడ పేదప్రజలకు యీ రోజుకు ధాన్యం దొరకటంలేదు. బియ్యందొరకటంలేదు. అందుచేత ఏమిటంటే ప్రతిచోటకూడ యీ చౌకడిపోలు పెట్టాలి. చౌకడిపోలు నామకహ పెట్టి అక్కడ ఒక్క వెయ్యిమంది క్యూలో నిలబడి గలాటాలు జరగడం పోలీసులువచ్చి లాఠీచార్జీలు చేయడం యీ రకంగా జరగరాదు. అదేమిటన్నట్లయితే ఒక షాపు పెట్టినట్లయితే దానినుంచేసి ఒక ఐదువందలమందికి లేకుంటే వెయ్యిమందికి అది సప్లయి చేయకలదు. అనుకున్నట్టయితే అంతవరకు ఒక షాపు చొప్పున ఎన్ని షాపులు అవసరమైతే అన్ని పెట్టాలి కాని యిక్కడ హైదరాబాదులో 400 వందల షాపులు కావాలంటే 200 షాపులు పెట్టేసి క్యూలో నిలబడితే అర్థంలేదు. అందుచేత తగినన్ని షాప్సు 500 జనానికి పోనీ కనీసం వెనువెంటనే 500 జనాభా కాకపోయినా వెయ్యిమంది జనాభాకైనా ఒకొక్క షాపు పెట్టితీరాలి. ఆ తర్వాత యీ షాపులలో ఎంత యివ్వాల నేదికూడ నిర్ణయించాలి. వచ్చినవాళ్ళందరినీ కొనమంటే వాళ్ళుకొంటారు. ఎట్లాగా కొరతవున్నదికాబట్టి అదేమిటన్నట్లయితే మరి దొంగ మార్కెట్టులో యితరులకు బాగా డబ్బువున్నవాళ్ళకు అమ్ముకోవడానికి అవకాశం కలుగుతుంది. మరి ధాన్యాన్ని అందరికి సప్లయి చేయగలము అనుకుంటే సమస్యేలేదు. సమస్య యీరకంగా రాద న్నమాట, అదిలేదు కాబట్టే ఒకొక్క కుటుంబానికి యింత యింత ధాన్యం

చెప్పిన మేము గ్యారంటీగా యిస్తామని ఫిక్సప్ చేయాలి. చేసినతరువాత మరి దాని ననుసరించి వచ్చేదేమిటంటే — కార్డు సిస్టమ్ పెట్టాలి.

వచ్చినవాడు మళ్ళీవచ్చి తీసుకొనిపోకుండా card system పెట్టాలి. ఆకార్డ్సు పెడితే మరల ప్రజల సహకారం తీసుకొని ఏ కుటుంబంలో ఎంతమంది నిజంగా ఉన్నారు, ఎంతమందికి కార్డ్సు ఉండాలి — కాని దానికి 1961 సెన్సస్ లెక్కలున్నాయి. Village registers ఉన్నాయి. ఆ సెన్సస్‌లో కొంతమంది పేర్లు లేకపోతే వాళ్ళను తిరిగి నిజంగా అన్ని పార్టీలలో కమిటీలు ఏర్పాటుచేసి చేర్చుకోవాలి. లేకపోతే — నాకు ఈ మధ్యను తెలిసింది. విజయవాడలో 7 లక్షల చక్కెర పంపకానికని కార్డులువేస్తే 7 లక్షల కార్డులు ఇవ్వవలసివచ్చింది. జనాభా 2½ లక్షలు. ఒక 50 వేలు అటూ ఇటూ వచ్చేపోయేవాళ్ళున్నా 3 లక్షలు 7 లక్షల కార్డులు అక్కడ ఇవ్వటం జరిగింది. ఇచ్చిన తరువాత 7 లక్షలకు మీదు ధాన్యపు గింజలు ఎక్కడనుంచి తెస్తారు. అందుచేత మళ్ళీ ప్రజల సహకారం తీసుకొని కుటుంబానికి ఇంతమంది ఉన్నారనిచెప్పి ఖచ్చితమైన లెక్కలు తీసుకొని కార్డులు యిస్తే ఆ కార్డులనుబట్టి తలకు ఇంత అని చెప్పేసి అది వారానికి ఒక పర్యాయం వాళ్ళకు అంత ఇచ్చేదానికోసం బియ్యంకాని, జొన్నలుకాని ఆ యా ప్రాంతాల అవసరాన్ని బట్టి ఇచ్చేదానికి ప్రభుత్వం పూనుకోవాలి. తరువాత ఇవన్నీ చేసేదానికి ప్రభుత్వం పూనుకొన్నప్పుడు ఇది కేవలం తమ ఉద్యోగస్థుల మీదనే ఆధారపడితే జరుగుతుందన్న మాట కల్ల. అది 1942-45 లలో మనం చూచాము. అప్పుడు దొంగమార్కెట్టు విచ్చలవిడిగానే జరిగినందుకల్ల ఈ లంచగొండితనానికికూడ చాల అవకాశాలున్నాయి. ఏదో కొద్దిమంది హోర్డెస్టుగా చేయదలచుకున్నా వాళ్ళకు స్థానంలేకుండా పోయింది కాని ఇంకొకటి ఏమీలేదు. అందుచేత అఖిలపక్ష కమిటీ ప్రతి వీధికి ప్రతి పట్టణానికి ప్రతి పల్లెకు కూడాను ఏర్పాటుచేసి ఒక్కొక్క షాపు క్రింద యీ కుటుంబాలు అక్కడ సక్రమంగా జరుగుతూ ఉండడంకోసం ఆఫీసర్లతోబాటు మిగిలిన వాళ్ళనుకూడా చూడాలి, రెండవది ఇది అంతా చేసేటప్పుడు చిన్న వర్తకులు, ఈ retail వర్తకులతో చేయించాలి. దానికి మరల ప్రభుత్వం కొత్త ఉద్యోగస్థులనుపెట్టి, కొత్త గుమాస్తాలను పెట్టి చేయకుండాను ఆ షాపులద్వారా ఇది అమ్మించే దానికోసం పూనుకోవాలి. వారికి supply wholesale గా తీసుకునే దానికోసం చూడాలి. వీటన్నిటితోబాటు నేను ఆఖరున చెప్పేది ఇంకొకటి ఏమిటంటే ఈ రకంగా ప్రభుత్వం plan వేసుకొని

చేస్తున్నప్పుడు ముఖ్యంగా రైతాంగానికి కనీస ధర చెల్లించి సేకరించిన ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు పంపించేసి అవతల మనకు చాలకపోతే ఢిల్లీవైపు చూచుకొని మాకు చాలలేదు పంపించమనిచెప్పి ప్రాధేయపడడం మానుకొని మన రాష్ట్రానికి కొంచం రిజర్వు అయినాసరే కొన్నాళ్ళు సరిపోతుందని మనం అంచనా వేసుకొని అవసరం వచ్చినప్పుడు reserve గా కూడ ఉంచుకొని దానికి కావలసిన ధాన్యాన్ని మనం గోడౌన్సులో ఏర్పాటు చేసుకొని మిగిలినదే ఇతర రాష్ట్రాలకు పంప చూసుకోవాలిగాని లేకుంటే లేదు. అందుచేత ఏమిటన్నట్లయితే ప్రభుత్వం తమ విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలి. కాని ఈరోజు పత్రికలలో వచ్చిన వార్తలుచూస్తే చాల ప్రమాదకరమైన స్థితికి పోతున్నారని చెప్పక తప్పదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— అధ్యక్షా, ఆహార పదార్థాలనుగురించి వేరే రెండో అభిప్రాయం ఉండవలసినటువంటి అవసరంలేదు. పరిస్థితులు చాల తీవ్రంగావున్నాయి. చాల ప్రమాద పరిస్థితులలో ఉన్నదనికూడ ఈవాళ శ్రీ మన్నారాయణ గారు ఇచ్చినటువంటి statement ను ఈ ప్రభుత్వం ఆహార సమస్య పరిష్కారం చేస్తుందా లేదా అనే అనుమానంకూడ కలిగినటువంటి పరిస్థితులున్నాయి. ఎందువల్లనంటే ఇప్పటివరకుకూడ ఎన్నో సంవత్సరాలనుంచి ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి విధానాలు ఎటు దారితీస్తున్నాయి అంటే సంవత్సరం సంవత్సరానికి నెల నెలకూ ఆహార పదార్థాలయొక్క ధరలు విపరీతంగా పెరిగిపోవడం, పెరిగిపోయినప్పుడల్లా కష్టపడి పనిచేసేటటువంటి కూలీలు, పట్టణాలలో ఉండేటటువంటి కూలీలు, గ్రామాలలో ఉండేటటువంటి కూలీలు, మధ్యతరగతి ఉద్యోగస్థులు, వారందరుకూడ వారి జీతాలు పెరగక నానా అవస్థలకు గురికావటం అవన్నీ జరుగుతున్నాయి. అందుచేత ఇంకా ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికైనాసరే ఈ పెరుగుదల అంతా రైతుకు దక్కుతున్నదా అంటే అది ఏమి దక్కడంలేదు. మధ్య ఉన్నటువంటి దళారులకు వ్యాపారస్థులకు మాత్రమే దక్కుతున్నది దానితోబాటు ఈ ధరలు విపరీతంగా పెరిగిపోతూ ఉండడంవల్ల మనయొక్క ప్లానింగ్ కూడాను దెబ్బతినేటటువంటి పరిస్థితి ఈ రోజున తయారవుతున్నది. Industrial goods గాని వ్యవసాయ వస్తువులు గాని ఇవన్నీకూడాను అన్నిటియొక్క ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అనేటటువంటి విషయం మనకు స్పష్టంగా బోధపడుతుంది. అందువల్ల దానిని అరికట్టడానికి ఏమి చేయాలి అనేటటువంటి విషయాన్ని ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం సరియైనటు

వంటి పద్ధతి అవలంబించినదా అనే విషయాన్ని మనకు స్పష్టంగా బోధపడుతున్నది. ఎంతసేపటికి ఇతర దేశములనుంచి import చేసుకోవటమే తయారవుతున్నది. క్రిందటి సంవత్సరం 36 లక్షల టన్నులు import చేసుకుంటే 61-62 లో — 62-63 వచ్చేటప్పటికి 46 లక్షలు import చేసుకుంటే ఇంకా ఈ సంవత్సరం ఎన్ని లక్షల టన్నులు import చేయించుకోబోతున్నారో ఏమో తెలియడంలేదు. import చేసుకున్నప్పటికికూడ ధరలు ఏమన్నా కంట్రోలు అవుతున్నాయా అంటే ధరలుకూడ ఎక్కడా కూడాను control కావడంలేదు. విపరీతంగా పెరిగిపోతున్నాయి. దీనికి కారణం పోనీ ఈ పరిస్థితులలోనుకూడ ఇప్పటికప్పుడే ఉద్భవమేయన్న పరిస్థితులా అంటే కానేకాదు. 63-64 లో ప్రకటింపబడినటువంటి economic survey చదివితే దీనిలో కొన్ని విషయాలు స్పష్టంగా ప్రభుత్వం అంగీకరించినది. అంగీకరించిన ప్రకారం అయినాసరే, ఆ పరిస్థితులు ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పటికి అవలంబించినటువంటి విధానాలుమాత్రం ఎక్కడాకూడా సమగ్రంగాలేవు. దానిలో రాసింది ఏమిటంటే economic survey లో 27 వ పేజీలో "An increase in prices was to be expected as a result of the fall in agricultural production and particularly in respect of rice and sugarcane. Since the scarcity of rice was concentrated in the eastern region, Madhya Pradesh and Maharashtra, the rise of prices was particularly sharp in these areas." తరువాత ఇంకొకటి ఏమి రాశారంటే.

"The seriousness can be understood by the following : ... In West Bengal and Madhya Pradesh the rise ranged from 21 to 22 per cent while in Maharashtra it was as high as 34%." అంటే ఇప్పటికి ఈ సంవత్సరానికి వచ్చేటప్పటికి West Bengal లోను, మధ్య ప్రదేశ్ లో 21 మొదలు 22% వరకు పెరిగింది. మహారాష్ట్రలో 34% వరకుకూడ ధరలు పెరిగినాయి. అదేరకమైనటువంటి విధానాలు అవలంబించి నట్లయితే ఒక మహారాష్ట్రలో అక్కడ మాత్రమే కాకుండా ఈ రోజున ఆంధ్ర దేశంలోకూడాను అదే పరిస్థితి వచ్చేటటువంటి ప్రమాదం ఉందని చెప్పవలసినటువంటి అవసరం ఉన్నది. అయితే ఈ సందర్భంలో సుబ్రహ్మణ్యంగారు స్టేటుమెంటు ఇస్తూ

17% of the production మార్కెట్‌లోకి రాలేదు అన్నారు. ఎందువల్ల రాలేదు ? ఏమిచేస్తూ కూర్చున్నది ప్రభుత్వం. ఈ రోజున 17% of the production మార్కెటులోకి రాలేదని చెబుతున్నామే 17% of the production అంటే దాదాపు 58 లక్షల టన్నుల బియ్యం ఆహార పదార్థాలు market లోకి రాకుండా పోయినాయని చెబుతున్నారు. 58 లక్షలు మార్కెటులోకి రావడానికి ఏవిధంగా కూడాను ప్రయత్నం చేయం. వాటిని ఏమన్నా పెద్దపెద్ద షావుకార్లమిల్లులలో, అక్కడ పడివున్నప్పటికైనా సరే పోయి తీసుకోవడానికికూడ ఏవిధంగాను మనం ప్రయత్నం చేయడంలేదు. ప్రయత్నం చేయకుండా ఎంతసేపటికి ఇతర దేశాలనుండి import చేసుకోవడం ఒక్కటే ప్రధానంగా పెట్టుకున్నాము. అయితే ఇతర దేశాలనుండి import చేసుకోకుండా ప్రజల నందరిని ఈ ఆహార కరువు రాక్షసికి గురిచేయాలనేటటువంటి ఉద్దేశంగాదు. ఇప్పటికి ఎన్నో సంవత్సరాలనుండి import చేసుకుంటున్నాము. ఇప్పటికి చూచుకున్నట్లయితే దాదాపు 2 కోట్ల రూపాయల విలువగల ఆహార పదార్థాలు మనం ఏమన్నా import చేసుకున్నాము. ఇక ఎన్ని వేలకోట్ల రూపాయలు ఇట్లా import చేసుకోబోతున్నామో నాకేమీ అర్థంకావడంలేదు. అందువల్ల మొత్తంమీద చూసేటట్లయితే ఈ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలలో తీవ్రమైనటువంటిమార్పు రావలసినటువంటి అవసరం ఉన్నదని మాత్రం మంత్రివర్గం యొక్క దృష్టికి తీసుకొని వస్తున్నాను. దీనితోబాటు మన ఆంధ్రలో చూచుకున్నప్పటికి ఇక్కడ చూచుకున్నప్పటికీ మనకు ఈ విషయంకూడ స్పష్టంగా చెబుతున్నారు. అసలు మనకు ఎంత surplus ఉన్నది అనేటటువంటి విషయమే ముఖ్యంగా ఆలోచించవలసినటువంటి అవసరం ఉన్నదని అనుకొంటున్నాను. ముఖ్యంగా ఇక్కడ ఈ ఆహార పదార్థాల విషయం చూసుకొనే టప్పటికి ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారంగా చూసుకున్నట్లయితే rice 1961-62 లో 44.5 లక్షల టన్నులు, 1962-63 లో 41·87 లక్షల టన్నులు, 1963-64 లో 41 89 లక్షల టన్నులు; మొత్తం మిలెట్సు అవి అన్నీ కలుపుకుంటే ఈ ప్రొడక్షన్ 71·81 లక్షల టన్నులు 1961-62లో; 1962-63లో 67·86 లక్షలు, 1963-64లో 67.87 లక్షలు. అయితే ఇందులో మనయొక్క requirement చూసుకున్నట్లయితే 65 28 లక్షల టన్నులు మన రాష్ట్రానికి అవసరం అని చెప్పి ప్రభుత్వమే అంగీకరించినది. ఈ రోజున నేను అడిగేది ఏమిటంటే 67·87 లక్షల టన్నులు 1963-64లో మీరు ఎస్టిమేట్ చేసుకొన్నారు. దానిలో ఏమన్నా మనయొక్క

అవసరాలు 65.28 లక్షల టన్నులు. మనకుమిగిలినది ఎంత అంటే 262 లక్షల టన్నులు మాత్రమే మీరు 653 వేల టన్నులు పంపిస్తామంటున్నారు. ఎక్కడనుండి పంపిస్తారు. ఏ విధంగా పంపించగలరు. ఇది తప్పకుండా ఈ రాష్ట్రంలో తీవ్రమైన ఆహార సంక్షోభానికి దారితీస్తుంది తప్ప మరేమీకాదని నేను ఆహార మంత్రి యొక్క దృష్టికి తీసుకొస్తున్నాను. అయితే 61-62 లో 653 వేల టన్నులు పంపించామని చెబుతున్నారు. ఆ నాటికి చూచుకున్నట్లయితే ఆమాత్రం surplus ఉంది. Surplus ఉండడంవల్ల, పంపించగలిగాము. అయితే 1962-63 లోకూడా పంపించినాముకదా అని వాదించవచ్చు. కాని నేను చెప్పేది, ఈ రోజున ఎంతమంది తెలియకుండా ఏరకంగా కొనుక్కొని పోతున్నారో ఆ rates control చేయగలుగుతున్నామా ? చేయలేకపోతున్నాము. ఈనాడు ముఖ్యముగా క్రిందటి సంవత్సరంలోని పరిస్థితులు జ్ఞాపకం తెచ్చుకొంటె, ఒరిస్సానుంచి వర్తకులు విపరీతంగా కొనుక్కొని పోతున్నప్పుడు, ధరలు విపరీతంగా పెరిగినాయి. ఈనాడు మన మంత్రి వర్గము అవలంబించేటటువంటి విధానాలుకూడా ఎటుదారితీస్తున్నాయంటే, ఎప్పుడైతే నామమాత్రంగా ఉన్నటువంటి controls కూడా రద్దు చేశామో, controls of the movement కూడా రద్దుచేశామో, అప్పుడు జాస్తిగా మద్రాసు, కేరళ నుంచి వ్యాపారస్తులు వచ్చి ఆహారపదార్థాలను కొనుక్కొని పోతున్నారు. ముఖ్యంగా ధాన్యాన్ని కొనుక్కొని పోతున్నారు. ఒక క్వింటాల్ కు 10 రూపాయలు అప్పుడే అదనంగా పెట్టికొనుక్కొని పోతున్నారు. అందువల్ల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈనాడు ప్రభుత్వము వెంటనే కొనాలన్నాకూడా చాలా ఇబ్బందులు పడేటటువంటి పరిస్థితులు ఉన్నాయి. అయితే నేను అడిగేది, మీరు కొనాలి అంటున్నారు. దానికి మీరు ఏ machinery adopt చేయబోతున్నారో ఆ విషయంకూడ స్పష్టంగా మనకు అవగాహన ఉండవలసిన అవసరం ఉన్నది. ఇది ఇతర రాష్ట్రాలవాళ్ళకు మనము supply చేయవలసి వచ్చినపుడు, మన ప్రభుత్వమే సేకరించి, అది ఇతర రాష్ట్రాలకు పంపించవలసిందేగాని, వాళ్ళే వచ్చి ప్రత్యక్షంగా కొనుక్కొంటె మాత్రం విపరీతమైన పరిస్థితులు వస్తాయనే టటువంటి విషయం నేను మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. అందువల్ల ఏ పరిస్థితులలోను ఇతర రాష్ట్రాలనుంచి వచ్చి ఇక్కడ కొనుక్కొని పోయేటటువంటి పద్ధతి మనము ఇక్కడ పెట్టుకో నక్కరలేదు. అయితే మంత్రిగారికి అనుమానం కలగవచ్చు, అయ్యో ఇంత విపరీతంగా పంటలు పండిస్తున్నామే, ఈ పంటఅంతా ఎట్లా ఖర్చు అవుతుంది అని. ఆ అనుమానమేమీ అక్కర

లేదు. Surplus 2·5 మాత్రమే ఉన్నది. ఇది ఎక్కడికో అక్కడికి పంపించ గలుగుతాము. పంపించక పోయినాకూడా, ఇక్కడ ఆహారపదార్థాలను తినేదానికి జనాభా చాలా ఎక్కువగా వున్నది. అందువల్ల మన Surplus ఎంతో తెలుకో కుండా దీనిని మనము పంపించేటట్లయితే చాలా ఇబ్బందిపాలు అవుతాము అని మాత్రం నేను విజ్ఞప్తి చేస్తున్నాను. తరువాత, ఈరోజు చూచుకొన్నప్పుడు, ధరలు విపరీతంగా పెరిగినాయి అనేది మనకుస్పష్టంగా బోధపడుతున్నది. ఒక paddy మాత్రమే కాదు. Pulses ధరలుకూడా చాలా విపరీతంగా పెరిగినాయి. ముఖ్యంగా 1964లో pulses ధరలు ప్రతి నెలా పెరుగుతూ వచ్చినాయి. కందులు జనవరిలో 59 రూపాయలు ఉంటె, ఈ రోజున అది 68 రూపాయలు అయింది, green gram పెసలు 56 రూపాయలు ఉంటె, అది 63 రూపాయలకు పెరిగింది. ఈ విధంగా అవసరమైన ప్రతి వస్తువుయొక్క ధరకూడ విపరీతంగా పెరుగుతున్నది. అసలు దీనిని control చేయడానికి సరిఅయినటువంటి పద్ధతి ఏమీకూడా ఇంతవరకు అవలంబించ లేదు అనేటటువంటి విషయం మనకు స్పష్టంగా బోధపడుతున్నది. దీనిని control చేయ వలసిన అవసరంమాత్రం వున్నది. అయితే ఇప్పుడు ఇంకొక విషయంకూడా ఉన్నది. ధరలుఏమో ఒక ప్రక్క విపరీతంగా పెరిగిపోతున్నాయి. కాని కూలీల రేట్లు ఏమైనా పెరిగినాయా అంటె, అవి ఎక్కడాకూడా పెరిగినట్లు కన్పడలేదు. ప్రభుత్వము ప్రకటించినటువంటి లెక్కలప్రకారమైనాసరే అవిఎక్కడకూడా సక్రమంగా పెరగలేదు. వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు అనేది స్పష్టంగా బోధపడుతున్నది. వాటిని పెంచడానికేమైనా మార్గము అవలంబిస్తారా అంటే లేదు. ప్రభుత్వమే తనక్రింద పనిచేస్తున్నటువంటి ఉద్యోగస్తులకు 5, 6 రూపాయలు మాత్రం కరువు బత్యముఇచ్చి, ప్రక్కన ఉంటున్నటువంటి పారిశ్రామిక వేత్తలను మీరు ఎక్కువ యివ్వండి అంటె, వారేమీ ఇవ్వటానికి సిద్ధంగాలేరు. అందువల్ల ఈ ధరలు స్థిరీకరణ చేసేటప్పుడు ఈ కూలీల రేట్లనుకూడా దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉన్నది. ఎప్పుడో మనము నిర్ణయించిన రేట్లు ప్రకారం వీళ్లకు ఇప్పటికికూడా కూలిరేట్లు యిస్తున్నాము. ముఖ్యముగా అక్కడ పనిచేస్తున్నటువంటి, ఏవిధమైన రక్షణలేనటువంటి, ప్రభుత్వముక్రింద పనిచేస్తున్నటువంటి అనేక రకాలైన ఉద్యోగస్తులు వున్నారు. N M R వాళ్ళు ఉన్నారు, work charged వాళ్ళు ఉన్నారు. వీళ్ళకు ఏ రేటులేదు, ఏ increment లేదు. వీళ్ళుకూడ ఈ ఆహారపదార్థాలు కొనుక్కొని తిని బ్రతకాలంటె, ఇంతధరలతో వారు ఏవిధంగా కొని బ్రతుకుతున్నారో నాకు అర్థంకావడంలేదు.

అందువల్ల వారి రేట్లను వాటికి link up చేయవలసిన అవసరం ఉన్నది. ఎప్పటికైనాసరే ఈ ప్రభుత్వము ధరలు అరికట్టగలుగుతుందనేటటువంటి విశ్వాసము నాకు మాత్రం లేదు. అందువల్ల ఈనాడు కూలీలకు ఇచ్చేటటువంటి కూలి ఈ ధరలతో తప్పకుండా link up చేయాలి, లేకపోతే ప్రమాద పరిస్థితి ఏర్పడుతుంది. అనే విషయం ప్రభుత్వందృష్టికి తీసుకొని వస్తున్నాను. దీనితోపాటు, మరొక విషయం చెప్పవలసిన అవసరం ఉన్నది. ఈ రోజున కేంద్రప్రభుత్వము ఈ ధరలు స్థిరీకరణ చేయటానికిగాను ఒక కమిటీ చేయబోతున్నదని తెలుస్తున్నది. రేపు కొత్తపంట వచ్చేటప్పటికీ, వాటి ధరలు ఎంతెంత ఉండాలి అని నిర్ణయించడానికి వారు ఎక్కడో ఢిల్లీలో ఒక కమిటీని వేస్తారట. వారు అక్కడే ఢిల్లీలో కూర్చొని ఈ ధరలు నిర్ణయించినట్లయితే, రైతు తప్పకుండా దెబ్బతింటాడు. ముఖ్యంగా ఇప్పుడు వ్యవహారం చూచినట్లయితే, రైతుదగ్గర నుంచి తక్కువధరకుకొని, విపరీతమైనటువంటి ధరలకు అమ్ముకోవడం జరుగుతున్నది. వీటిని అరికట్టడానికి ఒక ఖచ్చితమైన plan ఉండవలసిన అవసరం ఉన్నది. కూలీలకు గిట్టింపుధర ఏరేటు ఉండాలి, దానితోపాటు ఈ మధ్య వ్యాపారం చేసేటటువంటివాళ్ళకు ఎంత రేటు వుండాలి, retailer కు ఎంత ఉండాలి, consumer కు ఎంత ఉండాలి, ఇవన్నీ నిర్ణయించి, ఒక schedule ప్రకారం అమ్మేటట్లుచూడాలి. లేకపోతే మాత్రం ఈసమస్యను మనము పరిష్కారం చేయగలుగుతామని నేను అనుకోను. ముఖ్యంగా ఇతర రాష్ట్రాలవారు మనరాష్ట్రంలో వచ్చి కొనుక్కొని పోయేటటువంటి పద్ధతిని మాత్రం అరికట్టకపోతే చాలా ఇబ్బందిలో పడతాము అనివిజ్ఞప్తిచేస్తున్నాను. అతరువాత కొత్తగా Rice Mills పెడతామని ప్రభుత్వం ప్రకటించింది. అది బాగానే వుంటుంది; కాని పాతవి తీసుకోవడమే ప్రారంభించినట్లయితే, అది ఎంతో నష్టానికి దారితీస్తుంది, కొత్త Mills పెట్టేటట్లయితే ఈ ఉత్పత్తి అయినవాటిని కొంతవరకు control చేయడానికి వీలుంటుంది గనుక అదిచేస్తే చేయవచ్చుగాని ఈ పాత Rice Mills తీసుకోవడమే అయితే అది శుష్క దండగ అవుతుంది. దానివల్ల ప్రభుత్వముయొక్క డబ్బు దుర్వినియోగము చేయడం తప్ప మరొకటికాదు. అందువల్ల, ముఖ్యంగా ఈ ధరలుస్థిరీకరణ చేసేటప్పుడు, రైతుకు గిట్టింపు అయ్యేటటువంటి ధర ఎంతఉండాలి. Consumerకు గిట్టింపు ధర ఎంతఉండాలి. ఈ రెండిటిని మనము ప్రకటించనిది మాత్రము ప్రయోజనము ఉండదు. తరువాత ఈ cheap grain shops ఉన్నాయి. ఈ రోజున పశ్చిమ గోదావరి జిల్లాలోకూడ ఆహార పదార్థాలకు కరువు అయిందంటె

నిజంగా అక్కడ అవి కరువు అయినాయని కాదు. వ్యాపారస్థులు అమ్మడానికి నిరాకరిస్తున్నారు. తలుపులలో మేము అమ్మము అని దుకాణాలు మూసివేస్తామని చెప్పతున్నారు. అన్ని గ్రామాలకు ఇదే గనుక వ్యాపింపచేసేటట్లయితే, అన్నిచోట్ల ఇదే రకంగా జరిగేటట్లయితే, ఏమి చేయాలి అక్కడవారికి ఆహార పదార్థాలు ఎట్లా ఇవ్వాలనబోతున్నారు అనేటటువంటి సమస్య మీ ముందు ఉన్నది. కన్ట్రోలు ఉడిగితే నాకు అధికారం లేదంటాడు. అట్లాంటప్పుడు ప్రభుత్వము ఒక ఖచ్చితమైన చర్య తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఆహార పదార్థాలను అమ్మకుండా తాళాలు వేసుకొన్నట్లయితే, నిర్మల్ లో జరిగినటువంటి ఘటనలు ప్రతి గ్రామంలో కూడా జరిగితే ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. అందువల్ల పోలీసులకు సలహా యిచ్చి, ఏ పరిస్థితులలోను ఆహార పదార్థాలకోసం పోయినటువంటివారిమీద కాల్పులు చేయవద్దని ముందు ఉత్తర్వులు పంపించవలసిన అవసరం ఉన్నదని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు cheap grain shops చూచినట్లయితే, బందరులో గాని, West Godavariలో గాని, ఎక్కడ చూచినా వాటిలో ఆహారపదార్థాలు మాత్రం ఉండటం లేదు. అవి చాలా కరువై పోయినాయి. ఎందువల్లనంటే వారు ధాన్యాన్ని, procure చేయలేక పోతున్నారు — అందువల్ల వీటన్నింటిని supply చేసేటటువంటి అవసరం కూడాలి. అధ్యక్షా, మరొక విషయం చెప్పి ముగిస్తాను. ఈరోజున పరిశ్రమలు అనేకము ఉన్నాయి. అక్కడ వందలకొలది కష్టపడి పనిచేసేవారు, కూలీలు ఉన్నారు. వాళ్ళను ఈ రోజున ఈ cheap grain shops దగ్గరకుపోయి తీసుకోండి అనేటట్లయితే అక్కడవాళ్ళు గంటలతరబడి నిలబడవలసి వస్తుంది. వారు అనేకరకాలుగా ఇబ్బందిపడుతున్నారు. అందువల్ల ప్రతి factory దగ్గర, cooperative societies ద్వారా గాని, ప్రభుత్వమే stores పెట్టిగాని, అక్కడ పనిచేసేవారందరికి ఆహార ధాన్యాలు అందజేసేటటువంటి పద్ధతిని తప్పకుండా అవలంబించవలసిన అవసరం వున్నది. అందువల్లి అవన్నీకూడా చేస్తారని నేను ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—అధ్యక్షా, ఈ non-official resolution పైన సుమారు 20మంది గౌరవసభ్యులు పాల్గొన్నారు అనేక విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చారు. చాలా సంతోషకరమైనటువంటి విషయము. అందులో State Trading విధానాన్ని ప్రభుత్వము తక్షణమే ప్రవేశపెట్టాలని చెప్పేటటువంటిది ముఖ్యమైన అంశము. దీన్నిగురించి ఈ మధ్యనే గతమాసములోనే కదా

ఢిల్లీలో సమావేశము జరగడము, అందులో ముఖ్యమంత్రులందరు, ఆహారమంత్రులు, ప్రధానమంత్రి అందరుకూడా ఆ సమావేశములో పాల్గొనడము జరిగింది. అక్కడ State Trading అనేటటువంటిదాన్ని ప్రవేశపెట్టాలనే టటువంటి నిర్ణయానికి వచ్చారు. కాని State Trading ప్రవేశ పెట్టాలంటే దీంట్లో చాలా చిక్కులు వచ్చాయి. మొత్తం దేశంలో ఉండేటటువంటి ఆహార ధాన్యాలన్నిటికి, State Trading ఒకసారిసమయములో ప్రవేశపెట్టాలంటె అది అనేక వ్యయప్రయాసంతో కూడుకొన్నటువంటి కార్యక్రమము. ఒక అంచనా వేశారు. దేశంలో ఉండే ఆహార ధాన్యాలన్ని కొని పంపిణీ చేయాలంటే షుమారు 2500 కోట్ల రూపాయలు పెట్టుబడి కావలనే విషయంకూడ అక్కడ చర్చించడం జరిగింది. కేవలం డబ్బు కాదు. సిబ్బందికూడ ఉండాలి. ప్రస్తుతం మనవద్ద ఉండే Civil Supplies Department ను పోయి చేయమంటే ఆపని జరగదు. పోనీ అట్లా ధాన్యం ఖరీదు చేసినా ధాన్యం నిలవ బోయుటకు గోడౌన్సు కావాలి. ఆ చిక్కులు ఉన్నవి. దేశం మొత్తంమీద చూస్తే 6, 7 లక్షలమంది వ్యాపారస్థులు ఈ వ్యాపారంమీద ఆధారపడియున్నారు. ఒక్కసారి ఈ వ్యాపారం అంతా వారిచేతులనుంచి తీసుకుంటే అది ఒకసమస్యగా తయారవుతుంది. ఈ విషయాలన్న కేంద్రప్రభుత్వం అక్కడ రాష్ట్రముఖ్యమంత్రులందరూ సమావేశమైనప్పుడు ఆలోచించి—ఏమైనా ఇది ఆలస్యం చేయడానికి వీలులేదు State Trading శీఘ్రమే, ప్రవేశ పెట్టాలని వచ్చే హార్వెస్టు సీజనులో అములులోకి తేవాలని నిర్ణయం తీసుకొన్నారు. కాని దేశంలో ఉన్నధాన్యం అంతా ఖరీదుచేయకుండ ఒక అటానమస్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి—ఆ కార్పొరేషన్ ఇండిపెండెంట్ పవర్సుతో function చేసేట్లు ఏర్పాటు చేసుకొని కావలసిన గోడౌన్సు వసతులు ఏర్పాటు చేసుకొని ప్రైవేటు ట్రేడుకుకూడ దేశంలో అవకాశం ఉండేట్లు, వారితో ఈ కార్పొరేషన్ పోటీచేసి ధరలు స్థిరీకరణ చేసేదానికి గాని, రైతులు న్యాయమైన ధర ఇచ్చేదానికిగాని ఇది బాగా ఉపకరిస్తుందని—అవి చర్చించి ఆ విధంగా నిర్ణయం చేశారు. కాబట్టి ఈ కార్పొరేషన్ శీఘ్రంగా ఏర్పడబోతోంది అనే దానిలో ఏమాత్రం సందేహంలేదు. ఈ మధ్య కేంద్ర ఆహారమంత్రిగారు మన రాష్ట్రానికి వచ్చి ఇక్కడ రెండురోజులు ఉండినారు; ఇక్కడ పరిస్థితులు స్వయముగా గమనించినారు. ఆ సాయంకాలం మిల్లర్సును ఉద్దేశించి చెప్పారు—మేము ఈ నిర్ణయం తీసుకొన్నాము, State Trading పెట్టాలనే నిర్ణయం తీసుకొన్నాముగాని అది

న్యాయంగా వ్యవసాయంచేసి ఉత్పత్తి పెంచగలరో—ఆవిషయాలన్నీ బాగా పరిశీలించి, ఆ కమిషన్‌వారు ఒకధర నిర్ణయించబోతారు మనం స్థాపించబోయే కార్పొరేషన్‌వారు ఆ ధర ప్రకారం ముఖ్యంగా హార్వెస్టు కాలములో ధాన్యం కొనుటకు మార్కెట్టులో ప్రవేశించ బోతున్నారు. అందువల్ల ఈరిజల్యూషన్ ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—రైతుకు ఏధర పెట్టబోతున్నారు ? ప్రజలకు ఏధర పెట్టబోతున్నారు ? అది చెప్పలేదు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—చెప్పాను. అగ్రికల్చరల్ కమీషన్ అని ఒక Expert committee ఏర్పాటు చేస్తున్నారు, అప్పుడు ముఖ్యమంత్రుల సభావేశములో చెప్పాము—రాష్ట్రాలలోని ఉద్యోగస్తులను, కొంతమంది రైతుప్రతినిధులను దానిలో జతపరచి వారు చెప్పే అభిప్రాయాలుకూడ తీసుకొని, ఆ ధర నిర్ణయించాలనే అభిప్రాయం వారికి చెప్పాము. రైతుకు న్యాయమైన ధర గిట్టాలనే దానిలో ఎవరికీ భేదాభిప్రాయం లేదు.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు :—ఇప్పుడు సేకరించే ధాన్యానికి ధర నిర్ణయించడంలేదా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—[illegible] ధర అని చెప్పాను. ఇంతకంటె వ్యాపారస్థుడు హెచ్చుగా అమ్మకూడదు అని ఒకధర ఇప్పుడు నిర్ణయించబోతారు, ఆ ధరను ఇంకా నిర్ణయించలేదు. వారం రోజులలో ప్రవేశపెట్టుతాము ఈ విషయమై మా అభిప్రాయాలు అడిగారు. నిన్న మా అభిప్రాయం తెలిపాము. సదరన్ జోన్‌లో ఇతర రాష్ట్రాల అభిప్రాయాలుకూడ అడిగారు—వారి అభిప్రాయాలు ఈ శుక్రవారంలోపల కేంద్రానికి అందజేయాలన్నారు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని తాత్కాలికంగా ఈ రెండుమూడు నెలలకు ఒక ధర ఏర్పాటు చేసి తరువాత ఈ కమిషన్‌ను వేసి న్యాయమైన ధరనిర్ణయించి అది హార్వెస్టు సీజనులో రైతుకు దొరికేట్లు చేయాలని ప్రభుత్వ ఉద్దేశం. ఆ విషయంలో భేదాభిప్రాయంలేదు. రైతుకు న్యాయమైన ధర ఇచ్చినప్పుడే ప్రొడక్షను అభివృద్ధి అవుతుందనే అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. అటువంటిధర ఈ అగ్రికల్చరల్ కమిషన్‌వారు నిర్ణయిస్తారనే

దానిలో ఏమాత్రం సందేహంలేదు. ముఖ్యంగా కేంద్రప్రభుత్వంలో ఈనాడు ఆహారశాఖామంత్రిగా ఉండేవారి ఉద్దేశం అదియే. ఈనాడు న్యాయమైన ధర రైతుకు ఇవ్వనిదే ప్రొడక్షను పెంచలేము అనే ఖచ్చితమైన అభిప్రాయానికి వారు వచ్చారు. అందువల్ల ఈవిషయంలో సందేహం పెట్టుకొన వలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

మన రాష్ట్రంలో ఉండే ధాన్యాన్ని విపరీతంగా ఇతర రాష్ట్రాలకు పంపు తున్నారు. అందువల్ల ఇక్కడ కొరత, ఏర్పడుతోంది అని చెప్పేభయం పెట్టుకున్నారు. దానికికూడ ఏమాత్రం తావులేదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం వద్ద ఈ నాడు లెక్కలు ఉన్నవి అయిదారు సంవత్సరాలనుంచి లెక్కలు ఉన్నవి. ఏ సంవత్సరముకూడ, మన ప్రొడక్షన్ ఇంతకంటె తక్కువ ఉన్నప్పుడుకూడ, 6లక్షల టన్నులకంటె మించి బయటిరాష్ట్రాలకు పంపలేదు. ఇప్పుడుకూడ 6 లక్షల టన్నులకు మించకుండ export పంపాలని ప్రభుత్వ ఉద్దేశం.

శ్రీ టి. నాగిరెడ్డి :— ఈ 6లక్షలసంఖ్య ఏవిధంగా సేకరించారు? రైలులో పోయినదానిని బట్టా? లారీలలో పోయినదానిని బట్టా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— అన్నీ కలిపి 6 లక్షల టన్నులు.

శ్రీ టి. నాగిరెడ్డి :— మీకు చెప్పియే వ్యాపారస్థులు పంపుతున్నారా? చెప్పకుండా పంపుటలేదా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— హెచ్చుగా రైలులో పోతుంది. నెల్లూరు నుంచి మద్రాసుకు, బెంగుళూరుకు — లారీలలో పోవచ్చును. బెజవాడ నుంచి కేరళకు లారీలలో తీసుకుపోరు. దూరప్రాంతాలకు రైలులో పోతుంది. ఎన్ని వ్యాగన్సు export చేయబడినవని వివరంగా లెక్కలు ఉన్నవి; ప్రతివారం తీస్తున్నాము. ఎంత export చేసిందీ figures ఉన్నవి.

శ్రీ టి. నాగిరెడ్డి :— బార్డరు జిల్లాలనుంచి ఆ చుట్టుప్రక్కల రాష్ట్రాలకు ఎన్ని పోతున్నవి? దొంగతనంగా పోతున్నవి.

శ్రీ ఎ. బలరామిరెడ్డి.— చుట్టూ మహారాష్ట్రం ఉన్నది. ధాన్యం పంపడానికి నిషేధిస్తున్నాము. Check posts వున్నవి. అటుపక్కన రాష్ట్రం ఉన్నది. Export పోనివ్వడం లేదు. సదరన్ జోన్‌లో ఉండే మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలకు ధాన్యంపోతున్నది. లారీలలో పోయే ధాన్యం అంచనా వున్నది. Check post ఉన్నది. వారు ఎన్నిలారీలు పంపించినదీ వివరాలు ఉన్నవి. ఒకవేళ దొంగతనంగా 10లారీలు పోతే పోవచ్చును. కరెక్టుఅని చెప్పను. బ్రాడ్‌గా ఏసంవత్సరంకూడ 6 లక్షల టన్నుల కంటె పోలేదు. అందువల్ల కేంద్ర ప్రభుత్వంతో చెప్పాము. 6 లక్షల టన్నులు పోగానే ఇంకా 50 వేలటన్నులు మిగులు ఉండగానే export నిషేధించాలి, అవతల exports రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పర్మిట్లద్వారా పోవాలి అని వారినుంచి హామీ తీసుకున్నాము. ఇప్పుడు మనరాష్ట్రంలో వర్షం లేదు. నిజామాబాద్ జిల్లాకూడ దెబ్బతిన్నది. కృష్ణా గోదావరులలో transplantation అయినది. ఇక్కడ చెరువులకు నీరులేదు. ఈ పరిస్థితులదృష్ట్యా ఇంకా export cut చేయాలని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి, ఇంకా తగ్గించాలని ప్రయత్నం చేస్తున్నాము. ప్రభుత్వం, కళ్ళుమూసుకు చేస్తున్నారు, అందువల్ల క్లిష్ట పరిస్థితులు ఏర్పడుతున్నాయి — అనే భయానికి స్థానంలేదు. ఆ భయం ఎవరూ పెట్టుకోవలసిన అవసరంలేదని మీ ద్వారా సభవారికి మనవిచేస్తున్నాను. ఫెయిర్ ప్రైయిస్ షాప్స్ గురించి చెప్పారు, ఫెయిర్ ప్రైయిస్ షాప్స్ యీ ప్రాబ్లెమ్‌కు సొల్యూషన్ కాదు. ఈ సంవత్సరం 45 లక్షల టన్నులు మనకు పండినట్లు తెలుస్తున్నది. గత సంవత్సరం 42 లక్షల టన్నులు పండినట్లు లెక్కవున్నది. 6 లక్షల టన్నులు మనం ఇతర రాష్ట్రాలకు పంపించినామంటే — 36 లక్షల టన్నుల ధాన్యాన్ని మన లోకల్ పాపులేషన్ కన్‌స్యూమ్ చేస్తున్నదన్నమాట. 36 లక్షల టన్నుల ధాన్యం మనకు కావలసినపుడు యీ చౌకడిపోలు ఐదువందలలో, వెయ్యి, రెండువేలలో పెట్టి తద్వారా ప్రయిస్ కంట్రోలు చేయాలన్నా కష్టము. ఈ డిపోలద్వారా అందరికి అందజేయాలన్నా కష్టమే. పెద్ద పెద్ద సిటీస్‌లో ధరలు పెరిగితే ఇవి ఉపయోగపడతాయి. కాని, రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ప్రతిచోట ఈ చౌకడిపోలు పెట్టి తద్వారా ఇది అరికట్టాలంటే సాధ్యంకాని విషయము. అందుకే గరిష్టధరలను నిర్ణయించి, యీ గరిష్టధరలను ఎన్‌ఫోర్స్ చేయటానికి కొత్తస్కీము కేంద్ర ప్రభుత్వము వారు ఒప్పుకొన్నారు. 40 లక్షల రు. ల స్కీము మంజూరు అయినది. కేంద్ర ప్రభుత్వంనుండి అధికార ఉత్తరువు రానక్కరలేదు. మీరు స్టాఫ్‌అపాయింట్ చేసు

ప్రయత్నమేకాకుండా అనేక factors పైన depend అయివున్నది. Seasonal conditions వీటన్నిటిపైన ఆధారపడి వున్నది. ప్రభుత్వం కృషి చేస్తూ ఉన్నది. 51-52 సంవత్సరము లో మన agricultural credit 3 5 crores ఉన్నది 64-65 లో we have increased to 35 crores. 10, 12 సంవత్సరాలలో $3\frac{1}{2}$ కోట్లు ఉండిన దానిని 35 కోట్లవరకు పెంచినారు. Minor irrigation క్రింద ప్రతి సంవత్సరం మనంఎంతఖర్చు పెట్టుకొనేది అందరికి తెలుసు Subsidy well క్రింద ఎంతడబ్బు ప్రతిసంవత్సరం యిస్తున్నదీ గౌరవసభ్యులందరికి తెలిసినదే. Agriculturists కు పంపుసెట్సు, ఎరువులు ఎక్కువగా ఇవ్వడం, ప్రతి సంవత్సరం మన fertilizer consumption చూస్తే లక్షలటన్నులు increase అయిపోతున్నది. గవర్నమెంటు effort లో యిదేదో లోపం ఉయిందని కాదు. ప్రభుత్వం చేస్తున్నది. ప్రాజెక్టులు కడుతున్నాము. Seasonal condisitions ముఖ్యమైన factorఇది. Controlling factor for production అనే విషయం గౌరవసభ్యులు దృష్టిలో పెట్టుకోవాలని నేను కోరుతున్నాను. Wheat

శ్రీ టి. నాగిరెడ్డి :— మీరుకూడ యింటిలో అడిగిచూడండి.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— నేనుకూడ wheat తినను. అందువల్ల ఆ ప్రశ్నే లేదు. 45 nP. చొప్పున wheat availableగా ఉన్నది. ఇంకా హెచ్చుగా కావాలంటే కేంద్రప్రభుత్వమువారు యిస్తామని హామీ ఇచ్చారు. Wheat supply గురించి ఏమాత్రం బాధ లేదని మనవి చేస్తున్నాను. రామగోపాలరెడ్డిగారు egg production తగ్గిపోతున్నది. Subsidiary foods ఇంకా పానం improve చేయాలి. బియ్యం చెత్తతింటే మనం పుష్టికరమైక మనుష్యులం కాము దేశంలో అని చెప్పినారు. ఇప్పుడు Rs. 18.4 lakhsతో ఒక స్కీము క్రొత్తగా ప్రవేశపెట్టినాము. 6 పట్టణాలలో రానున్న రెండు సంవత్సరములలో ఈ స్కీమును ప్రవేశ పెట్టబోతున్నాము కాకినాడ, హైదరాబాదు కర్నూలు, విశాఖ పట్టణము. కడప. వరంగల్ cities చుట్టు ప్రక్కల Rs. 18 51 lakhs ఖరు చేసి అక్కడ వుండే రైతులకు subsidised manures యిచ్చి, subsidised seed యిచ్చి, subsidised protection equipment వగైరాలు యిచ్చి, subsidised chemicals యిచ్చి, అదే కాకుండా 10 లక్షల రూపాయలు Vegetables ఉత్పత్తి చేసే వారికి ఋణాలుగా యిచ్చి అభివృద్ధి చేయాలనే ఆశతో ముందుకు పోతున్నాము. హైదరాబాదు చుట్టూ యిప్పుడు ఇటువంటి scheme ఒకటి జరుగుతూ ఉన్నది. ప్రభుత్వం egg productionలో కూడ అశ్రద్ధ చేయడం లేదు. ఈ మధ్య 2, 3 నెలలకుముందు cattle farms, poultry farmsలో ఉండే egg ఖర్చుకాలేదు. అవి హెచ్చుగా నిలబడి పోయినాయి. అప్పుడు హాస్పటల్ కు మేమే supply చేయాలనే ప్రయత్నంకూడ జరిగింది. ఆరోగ్య శాఖమంత్రిగారు ఒప్పుకొన్నతరువాత అవి కొంతమటుకు ఖర్చుఅయినాయి. అవి హెచ్చుగా ఉత్పత్తి చేయాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నాము. అన్ని రంగాలలోకూడ, vegetables మొదలైన అన్నిటినికూడ ప్రయత్నం చేసి అభివృద్ధి చేయాలనే విధంగా ముందుకు పోతున్నాము అని మనవి చేస్తున్నాను. ఇంతకంటె నేను ఎక్కువ food debateకు చెప్పాల్సిన అవసరం ఏమీ లేదు. Enforcement staff ఉండాలని గౌరవసభ్యులందరు చెప్పినారు. ఇంతకుముందు enforcement staff లేకనే కొంత అవకతవకలు జరిగినాయి. దానిలో నాకుకూడ భేదాభిప్రాయం ఏమీ లేదు. ఇప్పుడు ఆ enforcement staffను కూడ పెడుతున్నాము. కాబట్టి licencing orderలో ఉండే link system ద్వారా wholesaler దగ్గరనుంచి చిన్న

శ్రీ వి. సత్యనారాయణ :— నేను ఒకవిషయాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకు వచ్చాను తణుకులో complete బియ్యంలేవు కొట్లు అన్నీ మూసివేశారు. కాని తణుకు తాలూకాలో మాత్రం ధాన్యం చాలా hoard అయివున్నది — పెద్ద భూస్వాముల దగ్గర, పెద్ద millers దగ్గర తాసిల్దారును వేస్తాము అంటున్నారు. ఆయనకున్న powers ఏమిటి ? ఆ ధాన్యం ఎట్లా తీసుకువస్తారు. ఇప్పుడు presentగా ఆ ఊళ్ళోవున్న crisisను meet అవడంకోసం ప్రభుత్వం తీసుకొనే చర్య ఏమిటి ? అని నా ప్రశ్న.

శ్రీ కె గోవిందరావు :— Free movement ఇతర రాష్ట్రాలమాట అటుంచి మన రాష్ట్రంలో జిల్లానుంచి జిల్లాకు ఉన్న movement కు restrictions ఈ రోజువరకు పోలేదు. restrictions నడిపిస్తూ orders జారీ కాకపోవడంవల్ల విశాఖపట్టణం జిల్లాకంతా బియ్యంధర రు. 5, 6 ఎక్కువగా అమ్ముతున్నవి. విశాఖపట్టణం జిల్లాలో main towns లో కూడ fair price shops లేవు. ఇప్పటికైనా serious గా తీసుకొని townsలో నైనా కొన్ని పెట్టించడానికి ప్రయత్నం చేస్తారా ?

చాలక వారు దెబ్బలాడుతున్నప్పుడు — పంజాబునుండి యిక్కడికి గోధుమలు తీసుకవచ్చే ప్రయత్నం మాత్రం ప్రభుత్వం చేసే ఉద్దేశంలో లేదని నేను మనవిజేస్తున్నాను. జొన్నలు కావాలంటే చెప్పండి. ఎక్కడనుండి కావాలన్నా — ఆ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి, జొన్నలు తీసుకురావడానికి నాకు ఏమాత్రం ఆక్షేపణలేదు. తప్పకుండా ప్రయత్నంచేస్తామని మనవిచేస్తున్నాను. రైస్‌మిల్స్ విషయం ఏమీ చెప్పలేదని గౌరవసభ్యులు అన్నారు. దానికి నేనిప్పుడు చెప్పేదేమంటే — ఎక్కడ అయినా క్రొత్తమిల్లులువస్తే, అది కో-ఆపరేటివ్ సెక్టరులో పెట్టాలనే ప్రయత్నంలో మనంవున్నాం. కేంద్రప్రభుత్వంవారు బ్రహ్మాండమైన పథకం వేసుకొని, నాల్గవ ప్రణాళికలో రెండువేల క్రొత్తమిల్లులు, యితర దేశాలనుండి యింపోర్టుచేసుకున్న మెషినరీతో ప్రభుత్వం చేయాలనే news నేనుకూడా పత్రికలలో చూశాను. ఆ మెషినరీ యింపోర్టు చేసుకొనడంవల్ల 5 to 6% ఎక్కువగా ప్రొడక్షన్ వస్తుందని వారు అభిప్రాయం చెప్పారు. కాని రాష్ట్రప్రభుత్వం మాత్రం ఇప్పుడువుండే రైస్‌మిల్స్‌ను ఉద్దేశం కాకుండా, ఎక్కడైనా రైస్‌మిల్లువస్తే, అది కో-ఆపరేటివ్ సొసైటీ మాటగా వస్తే దానికి ఫస్టు ప్రయారిటీయిచ్చి, తక్కినవాటికి తరువాతయిచ్చే ఆలోచన చేస్తున్నాం. కేంద్రప్రభుత్వానికి వ్రాశాము. ప్రైవేటు సెక్టర్‌లో యివ్వడం నిషేధించడానికి అధికారం యివ్వవలసిందిగా కేంద్రప్రభుత్వానికి వ్రాశాము. అయితే, యీ రైస్‌మిల్లులకు సంబంధించిన ఆక్టు మనదికాదు, కేంద్రప్రభుత్వముతరఫున మనం వ్యవహరిస్తున్నాము. అటువంటి పర్మిషన్ వారిదగ్గరనుండివస్తే ప్రైవేటు సెక్టర్‌లో ఎవరికీ రైస్‌మిల్లులను యివ్వడానికి ప్రభుత్వం ఒప్పుకొనదని మనవిజేస్తున్నాను.

Sugar factory విషయం చెప్పారు. ఈ విషయాన్ని కొంతవరకు కేంద్రప్రభుత్వ దృష్టికి తెచ్చాము. తిరిగి నిన్నకూడ దీనిపై చర్చ జరిగినది. అందువల్ల రాబోయే ఒకటి, రెండువారాలలో యిప్పుడువుండే కోటాకంటే ఎక్కువగావచ్చే అవకాశం వున్నదనిమాత్రం మనవిజేస్తున్నాను, అదిఏది? ఎట్లా? అనేవిషయం నేను చెప్పలేను. అవసరమైతే ఢిల్లీకిపోయి హెచ్చుగా కావాలనే అభిప్రాయం వారికి చెబుతాము. ఈ కోటా విషయంలో జనాభానుబట్టిగాని, ఆర్థిక పాపులేషన్‌బట్టిగాని, ఏపద్ధతిలో చూచినప్పటికి మనకు అన్యాయం జరుగుతున్నదనే విషయంకూడ కేంద్రప్రభుత్వ దృష్టికి తెచ్చాను. కాబట్టి Sugar కోటాకూడా మనకు కొంతవరకు హెచ్చుగా వచ్చే అవకాశం వున్నదని మనవిజేస్తున్నాను.

Free movement అన్నారు. ఒక జిల్లానుండి యింకొక జిల్లాకు అనేకవిషయాలు సభ్యులు చెప్పారు. దానికి ఏమాత్రం చోటులేదు. అది ఎవరైనాచేస్తే నేరం చేస్తున్నారని నేనుఅంటున్నాను. కలెక్టర్సుకు అనేకసార్లు చెప్పాను, within the zone మనం movement stop చెయ్యకూడదు. అవసరమైతే ఆ ప్రభుత్వాలతో సంప్రదిస్తాముగాని, ఆర్టిఫిషియల్ గా అటువంటిదేమీ క్రియేట్ చెయ్యడానికి వీల్లేదు. ఆవిషయం మేము కలెక్టర్సుకు చెప్పాము.

హోర్డర్స్ ను ఎట్లా టాకిల్ చేయబోతున్నారు ? అని సత్యనారాయణగారు అడిగారు. నేను ఇప్పుడు చెప్పలేను. అయితే మేము price reqisitions చేయడానికి అధికారం వస్తున్నది. నేను ఆవిషయంలో భయపడవలసినదేమీ లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ :— తణుకులో కొట్లు మూసివేశారు ప్రజలకు ధాన్యం దొరకడంలేదు. తహసిల్దారు తన inability తెలిపాడు. నాకు అధికారం లేదు అని ప్రభుత్వం యీ సిట్యుయేషన్ కు ఎట్లా మీట్ అవుతున్నది?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— అప్పుడే అక్కడ ధాన్యం సప్లయ్ జరిగింది. ఈ మిల్లర్సుగాని, హోర్డర్సుగాని, ఎప్పుడైతే యీ కంట్రోలు ఆర్డర్సు rift చేశారో, మనకు సర్వస్వాతంత్ర్యం వచ్చిందని వారు భావించారు అది పొరపాటు. లైసెన్సింగ్ ఆర్డర్ ఫోర్సులో ఉన్నది. 12 వేల మంది లైసెన్సు తీసుకున్నవారు ఉన్నారు. ఈ పెద్ద హోల్ సేల్ డీలర్స్ తప్పనిసరిగా లైసెన్సు మూలకంగానే ధాన్యం యివ్వాలి. ఆ విధంగా యివ్వకపోతే వారిని ప్రాసిక్యూట్ చేయడానికి, అవసరమైతే డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సు తెచ్చి ప్రొడ్యూసర్ వద్దనున్న స్టాకు తీసుకొనడానికి వెనుదీయమని నేను మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Food debate యిక్కడ జరిగింది. మేమేదో పరిష్కారం చేసి వస్తున్నామని ఊళ్ళలో ప్రజలంతా అనుకుంటూ వుంటారు. వారికి మేము చెప్పవలసినది — కార్పొరేషన్ ఏర్పాటు చేయబోతున్నారు రేపు రాబోయే పంట ప్రొక్యూర్ చేస్తారు. అంతవరకు బ్రతికివుంటే మీకు యిస్తారు.

అంతకంటే ఎక్కువగా చెప్పడానికేమైనా వున్నదా? అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— మనం అంత భయపడవలసిన అవసరంలేదు. వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినంత అధ్వాన్న పరిస్థితిలో దేశం లేదని నేను మనవి చేస్తున్నాను. ఈనాడు ధాన్యం ప్రతిచోటా ఉన్నది. ఎక్కడయినా బయట పెట్టడంలేదు అంటే అధిక లాభాలకోసం బయట పెట్టడంలేదు తప్ప ధాన్యంలేదని కాదు. అన్నిచోట్ల ఉన్నదని మాకు రిపోర్ట్సు వస్తున్నవి. ఒకవేళ లేకపోయినా అటువంటి చోటికి ధాన్యం పంపించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేయడానికి ఏమాత్రం వెనుదీయదని మనవి జేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ఇంక ఓటుకు పెడతాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :— నాకు సమాధానం యివ్వడానికి అవకాశం లేకుండానే ఓటుకు పెడుతున్నారు. నన్ను వారు withdraw చెయ్యమని జ్ఞప్తి చేశారు.

మిస్టర్ స్పీకర్ :— మీరు ఎక్కడ ఉన్నారు యింతవరకు? withdraw చేసుకుంటున్నదీ, లేనిదీ చెప్పండి, ఓటుకు పెడతాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :— నన్ను ఉపసంహరించుకోవలసిందిగా మంత్రిగారు కోరారు. ఈ ఆహార సమస్యపై ప్రభుత్వ వైఖరినిగూర్చి మంత్రిగారు సంతృప్తికరంగా సమాధానం ఇవ్వలేదని చెబుతున్నాను, మంత్రుల సమావేశాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రుల సమావేశాలు జరుగుతున్నాయి. ధరలు నిర్ణయించడానికి కమీషన్ను వెయ్యబోతున్నామన్నారు. దీనిపై ప్రభుత్వం ఒక క్లియరింగ్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి —

మిస్టర్ స్పీకర్ :— ఉపసంహరించుకుంటున్నారో లేదో.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :— ఈ కారణాలన్నింటినిబట్టి దీని నేవిధంగా నేను ఉపసంహరించుకోవాలో అర్థం కావడంలేదు. శీతారామయ్యగారు ప్రవేశపెట్టిన

అమెండ్‌మెంట్‌లో 'రాగులు, జొన్నలు' అనికూడా యివ్వబడింది. కాని అది ట్రాన్స్‌లేషన్‌లో వదలిపెట్టబడింది. కనీసం ఆ రెంటిని అయినా అంగీకరించకపోవడం వల్ల నేను యీ తీర్మానాన్ని ఉపసంహరించుకోజాలక పోతున్నాను.

Mr. Speaker :— Now, I am putting the amendment of Sri D Seetharamayya to the vote of the House.

The question is :

For the words vegetables, milk etc. substitute Ragi etc. and other necessaries of life like cloth etc.

The amendment was negatived.

Mr. Speaker :— The question is :

"This Assembly recommends to the Government to take steps to ensure the supply of articles of daily usage such as rice, jawar, sugar, jaggery, vegetables, milk etc. to the public at fair prices by taking over the trade in these commodities."

The resolution was negatived.

STATISTICS REGARDING THE BUSINESS TRANSACTED DURING THE MEETINGS HELD FROM 26th JUNE 64 TO 16th JULY 1964

Mr. Speaker :— Before we disperse, I would like to give the following information for the benefit of the Members of this House.

Number of days for which the Assembly sat : 18

Number of hours the Assembly worked : 95 hrs. 25 minutes.

Starred Questions : 520
answered :

Statistics regardidg the Business transacted during the meetings held from 26th June, 64 to 16th July, 1964.

Supplementaries answered: 1613

Unstarred questions: 131

Number of speeches made: Ministers: 39
Members: 229

Short notice questions: 6

Call attention notices under Rule 74: 30

Half-an hour discussion under Rule 62/2 1

Number of Bills passed: 10

Composition of the House:

Congress: 178

Communist Party (Leader P. Venkateswarlu): 30

Communist Party (Leader P. Sundarayya): 22

U. D. F: 29

Swantantra Party: 16

National Democrats: 9

Independents unattached (including Sarvasri D. Seetharamayya, N. Prasad Rao, N. Yethiraja Rao and Sri S. R. Datla: 13

Nominated: 1

Vacant: 3

The House adjourned for want of quorm. once.

1-30 p. m. The House adjourned *sine die.*